Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 165 Issue No : 165 | ఆదివారం Sunday | ఫిబ్రవరి 15, 2026 15 FEBRUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు..

### అంతకుమించి బడ్జెట్‌లో ఏముంది?


- కూటమి బడ్జెట్‌లో నాయకుల పేర్లు తప్ప కేటాయింపులు లేవు
- మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేసి మోసం చేశారని విమర్శ
- ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణ
- రాష్ట్ర అప్పుల లెక్కలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని వ్యాఖ్య
- ఈ బడ్జెట్ ప్రజల ధైర్యాన్ని, స్థైర్యాన్ని దెబ్బతీసిందని తీవ్ర విమర్శ
- మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

2 లో..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై శాసనమండలి మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేత, వైసీపీ సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆత్మస్తుతి... పరనింద అన్నట్టు బడ్జెట్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఇది అంకెల గారడీతో కూడిన పసలేని బడ్జెట్ అని, ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ పేర్లను పదిసార్లు ప్రస్తావించడం తప్ప ప్రజలకు మేలు చేసే అంశాలు ఏవీ లేవని ఆయన దుయ్యబట్టారు.

## అభివృద్ధి - సంక్షేమాల సమతుల్యం

## ఆశలు, సవాళ్ల కలయిక!



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో ప్రవేశపెట్టిన ?3,32,205 కోట్ల వార్షిక బడ్జెట్, రాష్ట్ర భవిష్యత్తుపై ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేసే ప్రయత్నంగా కనిపిస్తోంది. "స్వర్ణాంధ్ర ఏ2047" లక్ష్యంతో రూపొందించిన ఈ బడ్జెట్, కేంద్ర ప్రభుత్వం మరియు నీతి ఆయోగ్ విజన్‌తో సంపూర్ణంగా అనుసంధానించబడింది. కేవలం సంక్షేమ పథకాలకు పరిమితం కాకుండా, రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎకనామిక్ రీజియన్స్' మరియు 'క్యాపిటల్ జోన్' అభివృద్ధిపై ప్రభుత్వం గట్టిగా దృష్టి సారించింది.

ఈ బడ్జెట్‌లో ప్రధాన ఆకర్షణ రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్. వేల కోట్ల విలువైన ఈ భారీ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చేం దుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఉద్యాన విస్తీర్ణాన్ని 8.4 లక్షల హెక్టార్ల నుండి 14.4 లక్షల హెక్టార్లకు పెంచాలనే లక్ష్యం, కేవలం వ్యవసాయ వృద్ధిని మాత్రమే కాకుండా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారీగా ఉపాధిని కూడా సృష్టిస్తుంది.

2 లో


## వారిది విధ్వంసం.. మాది సంక్షేమం..

### ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్ ప్రవేశపెట్టాం

- వైసీపీ విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుంది.
- ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి
- ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నాం
- అసెంబ్లీ లాబీలో మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు చిట్ చాట్

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్ ప్రవేశపెట్టామని వైసీపీ విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని ఇంకా చాలా సమస్యలు ఉన్నాయని ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.





## రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

- అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం
- ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటు

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరిగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది.

2 - పేజీలో..



## రైతు సంఘాల నేతలతో రాహుల్ భేటీ

వివరాలు 2లో..

## బీసీలకే సింహాభాగం

- బడ్జెట్ కేటాయింపుల్లో మంత్రి సవిత
- సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : బీసీల అభ్యున్నతి పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువైందని, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వెనుకబడిన వర్గాల సంక్షేమానికి చరిత్రలో కనీవినీ ఎరుగని కేటాయింపులు చేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆనందం వ్యక్తంచేశారు. మూడు కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రవేశ పెట్టిన మూడు బడ్జెట్లోనూ నిధుల కేటాయింపులు పెంచుకుంటూ వెళు తున్నామన్నారు.

నూతన బడ్జెట్ లో ఆదరణ 3.0 పథకానికి మరో రూ.1000 కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తంచేశారు. 2026-27 బడ్జెట్ లో రూ.51,021 కోట్లు బీసీ సంక్షేమానికి కేటాయించినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి పయ్యావులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడారు. 2026-27 బడ్జెట్ అన్ని వర్గాల వారికి అనుకూలమైనదన్నారు.

2 లో



## అప్పు ఎంత ఉందో చెప్పలేదు

- బడ్జెట్ పై బుగ్గన విమర్శలు
- బడ్జెట్ స్పీచ్ లో అన్నీ అబద్ధాలే చెప్పారన్న బుగ్గన
- గత బడ్జెట్ బుక్ ను మళ్లీ చదివినట్టు ఉందని వ్యాఖ్య
- వైసీపీ హయాంలో 9 శాతం వృద్ధి సాధించామని వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీ శాసనసభలో ఈరోజు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై వైసీపీ నేత, రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ స్పీచ్ లో అన్నీ అబద్ధాలే చెప్పారని విమర్శించారు. అసెంబ్లీలో అబద్ధాలు చెప్పడం పెద్ద నేరమని అన్నారు.

- మిగతా 2లో..

## సకుటుంబ సమేతంగా కనుల-విందు

- గుంటూరు, విజయవాడ పార్లమెంటు సెగ్మెంట్ల ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు,
- వారి కుటుంబసభ్యులతో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ సమావేశం.





ప్రజాభూమి ప్రతినిధి, మంగళగిరి : ప్రజాప్రతినిధులంతా సకుటుంబంగా తరలిరావడంతో మధ్యాహ్నం వేళ ఆత్మీయ కలయిక కనుల-విందు-గా జరిగింది. ఉండవల్లి నివాసంలో శనివారం మధ్యాహ్నం గుంటూరు, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గాల పరిధి ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, వారి కుటుంబసభ్యులతో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ

2 పేజీలో..

## మోడీ మణిపూర్ వెళ్లేందుకు టిక్కెట్లు బుక్ చేసిన కాంగ్రెస్



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీకి మణిపూర్ వెళ్లడానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ విమాన టిక్కెట్లు బుక్ చేసింది. అస్సాం నుంచి మోడీ మణిపూర్ వెళ్లేందుకు విమాన టిక్కెట్లు బుక్ చేసినట్లు కాంగ్రెస్ నేత పవన్ ఖేరా తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా టికెట్‌ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ప్రధాని మోడీ శనివారం అస్సాం పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అయితే, అస్సాంకు సమీపంలోనే ఉన్న మణిపూర్‌కు ఎందుకు వెళ్లడం లేదని కాంగ్రెస్ ప్రశ్నిం చింది. కాగా, కొం తకాలంగా మణిపూర్ ఆందోళనలతో అట్టుడుకుతున్న సంగతి తెలిసిందే. అలాంటి చోటుకు ప్రధాని వెళ్లి, శాంతి భద్రతల్ని పరిరక్షించాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

2 లో

# ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు..

మొదటి పేజీ తరువాయి

ఈ బడ్జెట్ ప్రజల్లో ఉన్న కొద్దిపాటి ధైర్యాన్ని, స్థైర్యాన్ని కూడా దెబ్బతీసిందని, ఇది మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. బడ్జెట్‌పై జరిగిన చర్చలో బొత్స మాట్లాడుతూ, ప్రతి రంగంలోనూ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని ఆరోపించారు.

మహిళా సాధికారతపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని బొత్స తీవ్రంగా తప్పుపట్టారు. ప్రతి ఇంట్లో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.

"గతంలో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసి, వారిలో పారిశ్రామిక స్ఫూర్తిని నింపడానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీ పథకాన్ని తెచ్చారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సున్నా వడ్డీని అమలు చేశాయి. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే సున్నా వడ్డీ డబ్బులు జమ అయ్యేవి. కానీ ఈ ప్రభుత్వం వచ్చి 19 నెలలైనా ఆ సున్నా వడ్డీ పథకం ఏమైందో తెలియదు. బడ్జెట్‌లో దానికి కేటాయింపులు లేవు. ఎలాంటి ఆర్థిక చేయూత లేకుండా



మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎలా మారుస్తారో చంద్రబాబు చెప్పాలి. ఇది మహిళలను మోసం చేయడం కాదా?" అని బొత్స ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పథకం (NREGS) నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం కోత పెట్టిందని బొత్స ఆరోపించారు. "గతంలో ఉపాధి హామీ పథకం కింద 100 శాతం నిధులను కేంద్రమే భరించేది. ఇప్పుడు కేంద్రం నిబంధనలు మార్చి మెటీరియల్, లేబర్ కాంపోనెంట్లలో 40 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పింది. గత ప్రభుత్వాల హయాంలో ఏటా సగటున రూ. 5,000 కోట్లు ఈ పథకం కింద ఖర్చు చేసేవారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రం కనీసం రూ. 2,000 కోట్లు కేటాయించాలి. కానీ బడ్జెట్‌లో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే చూపించారు. మిగిలిన బ్యాలెన్స్ సంగతేంటి? అంటే ఈ పథకాన్ని కూడా నీరుగార్చబోతున్నారా?" అని ఆయన నిలదీశారు. రాష్ట్ర అప్పుల విషయంలోనూ ప్రభుత్వం వాస్తవాలను వక్రీకరిస్తోందని బొత్స ఆరోపించారు. రాష్ట్ర విభజన నుంచి వారసత్వంగా రూ. 9.46 లక్షల కోట్ల అప్పులు వచ్చాయని చెప్పడం సత్యదూరమని అన్నారు. "మా ఐదేళ్ల పాలనలో కార్పొరేషన్లతో కలిపి మేం చేసిన అప్పు కేవలం రూ. 3 లక్షల కోట్లు మాత్రమే. అంతకుముందున్న టీడీపీ ప్రభుత్వం రూ. 2.30 లక్షల కోట్ల అప్పు చేసింది. వాస్తవాలు ఇలా ఉంటే, అప్పుల భారాన్ని మాపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు" అని బొత్స వివరించారు. ఈ బడ్జెట్‌లో కేవలం ప్రగల్భాలు తప్ప, నిర్దిష్ట కేటాయింపులు, ప్రజలకు భరోసా ఇచ్చే అంశాలు ఏవీ లేవని విమర్శించారు.

## సంపాదకీయం

### తొలిదశ నపార్లమెంట్ పమావేశాలు ముగింపు


పార్లమెంట్ బడ్జెట్ తొలిదశ సమావేశాలు ముగిసాయి. యధావిధిగా రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటివన్నీ యథాలాపంగా ముగించేశారు. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా..ఈ సమావేశాలను కూడా మొక్కుబడిగానే ముగించేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దగా మెరుపేలమీ లేవు. ప్రభుత్వం చెబుతన్నదే చర్వితచరణంగా చెబుతున్నారు. ఇకపోతే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ సమావేశాల్లో ప్రధాన అంశంగా మారింది. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన ప్రతిపక్షం ఆరోపణగా ఉంది. స్పీకర్, ప్రభుత్వానికి సంబంధించినంత వరకు ఇదో మరక లాంటిదే. చరిత్రలో ఫలానా స్పీకర్ తీరుపై అవిశ్వాసం పెట్టారని గుర్తుండిపోతుంది.నిజానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలోనే అనేక విషయాలు ప్రస్తావనకు వస్తాయి. పాలకపక్షాన్ని విపక్షాలు నిలదీస్తాయి. విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. అలాగే అవకాశం వచ్చేలా విపక్షం కూడా వ్యవహరించడం లేదు. చర్చ జరిగితే ప్రజల సమస్యలు దేశానికి తెలిసేవి. కానీ మొక్కుబడి సమావేశాలు సాగుతున్న తీరు దురదృష్టకరం. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలోనే ప్రధాని సమాదానం చెప్పి సరిపుచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక విపక్షాల సమస్యలను ఆకళింపు చేసుకోవడమో లేదా, వారినుంచి చర్చను ఆహ్వానించడమో జరగడం లేదు. అర్థవంతమైన చర్చలను చూసి పార్లమెంట్ ఎన్నో ఏళ్లు గడిచి పోతున్నాయి. పార్లమెంటుకు ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రసంగానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే విపక్షనేతను పార్లమెంట్‌కు అనర్హుడిని చేయాలని బిజెపి సభ్యుడు కూడా ప్రతిపాదించడం కేవలం కక్షసాధింపు చర్యగానే చూడాలి. తమ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి పాలకపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఎంతోకాలం సాగవని గుర్తించాలి. అమెరికాతో ఒప్పందం కావచ్చు, యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కావచ్చు..పార్లమెంటు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ సాగాలి. కానీ అలా సాగడం లేదు. అధికార పార్టీ నేతలు అడుగడుగునా రాహుల్ గాంధీ నిలదీసి ప్రశ్నిస్తున్నారు. దానిబదులు అతను ఏం చెబుతాడో తెలుసుకుంటే బాగుండేది. రాహుల్ గాంధీ ఇస్తున్న వాయిదా తీర్మానాలు ఎలాగూ చర్చకు రావడం లేదు. కనీసం మరో విధంగా చర్చకు తీసుకునే అవకాశం గురించి రాహుల్ ఆలోచించడం లేదు. ఒకవేళ సమస్యలపై సిరయస్‌గానే చర్చ జరగాల్సి ఉంటే అందుకు అనేక రకాల మార్గాలు ఉన్నాయి. రూల్స్ పొజిషన్ ఉంది. అలా చర్చను కోరే అవకాశం సులువు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేర నడుస్తున్న ప్రహసనంలో ఏం జరిగిందో దేశ ప్రజలకు తెలియాలి. అమెరికా మధ్యంతర ఒప్పందం కారణంగా దాని ప్రభావం మనదేశ రైతాంగంపై పడుతుందన్న భావన ఉంది. అలాంటిదేమీ లేదని పాలకవర్గం చెబుతోంది. అవే విషయం పార్లమెంట్ వేదికగా చెప్పివుంటే బాగుండేది. దేశ ఉత్పత్తులపై సుంకాన్ని జీరో శాతానికి తేవడం అంటే.. ఇక్కడి చిన్న, సన్నకారు వ్యవసాయదారుల్ని, వ్యాపారుల్ని రోడ్డున పడేయడమేనని అంటున్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు పార్లమెంట్ చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సి ఉంది. అమెరికాతో వాణిజ్య ఒప్పంద నిర్ణయం చిన్నవిషయం కాదు. ఇది కేవలం మోడీకి సంబంధించినది అస్సలే కాదు. పార్లమెంటును విశ్వాసం తీసుకోవాల్సింది. కీలకమైన విషయాల్లో ఈ దేశ పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం అవసరం. కానీ అలా జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కోసం రష్యాతో చమురు కొనుగోళ్లు తగ్గించినా అమెరికా మనల్ని పాకిస్తాన్‌తో సమానంగా చూడడం దురదృష్టకరం. ఇప్పుడు ప్రధానిగా ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉంది. అనేక సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించాలి. ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి. దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు సవివరమైన సమాధానం రావాల్సి ఉంది. అప్పడే పార్లమెంట్‌కు విలువ ఉంటుంది. ఇందుకు తాము అనుగుణంగా ఉన్నామా లేమా అన్నది ఇరుపక్షాలు బేరీజు వేసుకోవాల్సి సమయం కూడా.

# వారిది విధ్వంసం... మాది సంక్షేమం..

శనివారం అసెంబ్లీ మీడియా వద్ద ఆయన మాట్లాడుతూ"ఆదాయం తక్కువ-ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం.

వ్యవసాయం నుంచి ఎక్కువ ఆదాయం రావాలి... సేవా రంగంలోనూ ఆదాయం పెరగాలి.ఒంగోలు పాలకు... అనంతపురం పండుకు బహిరంగ మార్కెట్టులో ఎంతో డిమాండ్ ఉంది. దేశంలోనే ఉత్తమమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి. అక్కడ పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉంది.రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే. రాయలసీమ హార్టీకల్చర్ హబ్ కు రూ. 30 వేల కోట్లు కేటాయించడంతో ఎమ్మెల్యేలు అంతా సంతోషంగా ఉన్నారు. ఒక్కప్పుడు రాయలసీమలో పశువులకు నీరు కూడా దొరికేది కాదు. రైలులో పశుగ్రాసం, నీళ్లు రాయలసీమకు తరలించిన సందర్భాలు ఉన్నాయి.అందుకే హంద్రీనీవాను ప్రాజెక్టు ద్వారా నీరందించాలని సీరియస్సుగా పని చేశాం. ఆ ఫలితాలు ఇప్పుడు చూస్తున్నాం.రెండు మూడేళ్ళలో అమరావతికి ఒక రూపు వస్తుంది. అమరావతి దారుల్ని జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నాం. అమరావతికి రాకపోకలు పెరిగి ఆదాయమూ వస్తుంది.పశ్చిమ బైపాస్ వల్ల యాక్సిస్ పెరిగింది... ఇన్నర్ రింగ్, ఔటర్ రింగ్ వల్ల ఇంకా యాక్సిస్ పెరుగుతుంది.

హైదరాబాద్ లో ఒకప్పుడు జూబ్లీహిల్స్ దాటితే మొత్తం అడవిలా ఉండేది. 82లో జూబ్లీహిల్స్ లో ఇప్పుడు బాలకృష్ణ ఉంటున్న ఇంటి స్థలంలో నాకు ఇల్లు కట్టిస్తానని ఎన్టీఆర్ చెప్పారు. అప్పుడు నేను మంత్రిగా ఉండి స్థలం చూస్తానికి వెళ్తే మొత్తం అడవిలా ఉంది. ఇక్కడికి ఆటోలు కూడా రావని... పెద్దాయనతో సున్నితంగా వద్దని చెప్పా. ఆ తర్వాత అక్కడ బాలకృష్ణకు ఇల్లు కట్టించి ఇచ్చారు. నాలుగేళ్లలోనే అక్కడి పరిస్థితులు చాలా మారిపోయాయి. సినీ హీరోగా బిజీగా ఉంటూ బాలకృష్ణ చెన్నైలో ఉంటే నేను 4ఏళ్లు అదే ఇంటిలో ఉన్నా. జూబ్లీహిల్స్ లో అక్కడికి సమీపంలో నా ఇల్లు పూర్తయ్యాక అప్పుడు అక్కడికి మారాను. అమరావతి అభివృద్ధిలోనూ ఇలాంటి గణనీయ మార్పులే ఉంటాయి.ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్లో ఇచ్చే నివేదిక ద్వారా వారిని వారికి అద్దంలో చూపిస్తున్నా... ఉమ్మడి రాష్ట్రంలో తొలిసారి సీఎంగా ఉన్న మాదిరిగానే నిక్కచ్చిగా ఉంటా.లోకేష్ పని లోకేష్ చేస్తున్నాడు, నా పని నేను చేస్తున్నా. నేతలతో మానవీయ సంబంధం ఉండాలి, మోటివేషన్ ఉండాలి. అలాగే భయమూ ఉండాలి భక్తీ ఉండాలి. మంగళగిరి చేనేత వస్త్రాలకు లోకేష్ బాగా బ్రాండింగ్ కల్పిస్తున్నారు.తొలిసారి హైటెక్ సిటీ, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం వచ్చారు. ఇప్పుడు సంజీవిని పథకం కోసం బిల్ గేట్స్ ఏపీకి వస్తున్నారు. దీనికి సంబంధించి ఆర్టీజీ కేంద్రంలో ఓ కార్యక్రమం రూపొందించా"మని సీఎం



చంద్రబాబు స్పష్టం చేశారు.

# సకుటుంబ సమేతంగా కనుల-విందు

సమావేశం నిర్వహించారు. కుటుంబసభ్యులను స్వాగతించిన లోకేష్, వారితో ఆత్మీయంగా మాట్లాడారు. చిన్నపిల్లలతో కబుర్లు చెబుతూ సరదాగా గడిపారు.

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు, రాజకీయాలకు దూరంగా కుటుంబ విషయాలు, బాగోగులు, విద్య, క్రీడల గురించిన అర్థవంతమైన చర్చలు సాగాయి. చదువు, కెరీర్ ఒక్కటే జీవితం అని అందరూ భావిస్తున్నారని, స్పోర్ట్స్ కూడా కెరీర్ గా పిల్లలు ఎంచుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని లోకేష్ సూచించారు. అంతా కలిసి ఒకచోట భోజనం చేస్తూ, మాట్లాడుకున్నారు. మొత్తం నాయకులంతా తమ కుటుంబాలతో తరలి రాగా ఆహ్లాదకరమైన వాతావరణంలో వనభోజనాల్లా కనుల-విందు-గా సాగింది. లీడర్లు తనకు ఇచ్చిన వినతుల లేటెస్ట్ స్టేటస్ రిపోర్టులను లోకేష్ స్వయంగా వారికి అందజేశారు. తన నియోజకవర్గమైన మంగళగిరి చేనేతను ప్రమోట్ చేయడంలో ఏ ఒక్క అవకాశాన్నీ వదలని మంత్రి నారా లోకేష్.. ప్రజాప్రతినిధుల కుటుంబసభ్యులకు మంగళగిరి చేనేత చీరలు కానుకగా అందించారు.

ఈ ఆత్మీయ కలయికకు గుంటూరు ఎంపీ -కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ (తెనాలి-జనసేన), ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్ (తాడికొండ), ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు), బూర్ల రామాంజనేయులు (ప్రత్తిపాడు), గల్లా మాధవి (గుంటూరు వెస్ట్), నసీర్ అహ్మద్ (గుంటూరు ఈస్ట్), ఆలపాటి రాజేంద్రప్రసాద్ (ఎమ్మెల్సీ), విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య (నందిగామ), శ్రీరాం రాజగోపాల్ (జగ్గయ్యపేట), వసంత వెంకట కృష్ణప్రసాద్ (మైలవరం), కొలికపూడి శ్రీనివాసరావు (తిరువూరు), బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్) , గద్దె రామమోహన రావు (విజయవాడ ఈస్ట్), పంచుమర్తి అనురాధ (ఎమ్మెల్సీ) కుటుంబసభ్యులతో హాజరయ్యారు.

## అభివృద్ధి - సంక్షేమాల సమతుల్యం..

# ఆశలు, సవాళ్ల కలయిక!

దీనికి తోడు పశ్చిమ గోదావరిని 'కోకో హబ్'గా మార్చి, అక్కడ 'కోకో సిటీ'ని ఏర్పాటు చేయడం వంటి ప్రతిపాదనలు నిర్దిష్ట ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి గొప్ప ఊతమిస్తాయి.రాష్ట్ర ఆర్థిక చక్రానికి కీలకమైన క్యాపిటల్ జోన్ (అమరావతి) పునర్నిర్మాణానికి బడ్జెట్‌లో ?6,000 కోట్లు కేటాయించడం శుభపరిణామం. రాజధాని నగరం కేవలం పరిపాలనా కేంద్రం మాత్రమే కాకుండా, రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా మారాలనే సంకల్పం ఇందులో కనిపిస్తోంది. పోలవరం ప్రాజెక్టు మరియు సాగునీటి రంగానికి కేటాయించిన ?14,276 కోట్లు రాష్ట్ర జల భద్రతకు భరోసానిస్తున్నాయి. అలాగే, 'నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్' కింద 8,357 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం నీతి ఆయోగ్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉంది.

మరోవైపు, సామాజిక రంగాలైన విద్య (?32,308 కోట్లు) మరియు వైద్యం (?19,306 కోట్లు) కు భారీగా నిధులు కేటాయించడం ద్వారా మానవ వనరుల అభివృద్ధికి పెద్దపీట వేశారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద పీఎం కిసాన్ నిధులతో కలిపి రైతులకు అందించే ?20,000 పెట్టుబడి సాయం రైతు భరోసాకు నిదర్శనం. అయితే, ?75,868 కోట్ల ద్రవ్య లోటు రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఉన్న ఒత్తిడిని గుర్తు చేస్తోంది.

ఈ బడ్జెట్ అటు పేద వర్గాల ఆశలను, ఇటు రాష్ట్ర అభివృద్ధి అవసరాలను సమతుల్యం చేసేందుకు కత్తిమీద సాములా కృషిచేసినట్లు కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో.. రాష్ట్ర వాటాలతో అమలయ్యే ఆర్థిక ప్రణాళికలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు జరిగినప్పుడే 'స్వర్ణాంధ్ర' లక్ష్యం సాకారమవుతుంది. సంక్షేమంతో పాటు ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాలపై పెట్టిన ఈ పెట్టుబడి రాష్ట్ర దీర్ఘకాలిక భవిష్యత్తుకు బలమైన పునాది కానుంది. చంద్రబాబు పాలనా అనుభవంతో లక్ష్యాల దిశగా రాష్ట్రం పురోగమిస్తోంది అని ఆశిద్దాం.

# అప్పు ఎంత ఉందో చెప్పలేదు

ఈ బడ్జెట్ లో కొత్తదనం ఏమీ లేదని... గత బడ్జెట్ బుక్ ను మళ్లీ చదివినట్టే ఉందని చెప్పారు. రాష్ట్ర అప్పు ఎంత ఉందో చెప్పలేదని విమర్శించారు.





తమ ప్రభుత్వ హయాంలో 9 శాతం వృద్ధి సాధించామని బుగ్గన చెప్పారు. లక్ష 35 వేల మంది యువతకు ఉపాధి కల్పించామని తెలిపారు. మొత్తం 10,032 విలేజ్ క్లినిక్ లను ఏర్పాటు చేశామని చెప్పారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రూ. 3,700 కోట్లు ఖర్చు పెట్టామని తెలిపారు. 10,775 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు.

# రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.





రోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బెల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా-బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి-త్రిమ్బక్ - పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

# రైతు సంఘాల నేతలతో రాహుల్ భేటీ

న్యూఢిల్లీ : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నేడు పలు రైతు సంఘాల నేతలను కలిశారు. ఆయన పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో రైతు నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భారత్ -- అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై రైతు సంఘాల నేతలతో రాహుల్ చర్చించారు. ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుఖ్‌పాల్ ఎస్ ఖైరా, హర్యానాకు చెందిన భారతీయ కిసాన్ మజ్దోర్ యూనియన్ నేత అశోక్ బల్హారా, బీకేయూ క్రాంతికారి నేత బల్దేవ్ ఎస్ జిరా, ప్రోగ్రెసివ్ ఫార్మర్స్ ఫ్రంట్‌కు చెందిన ఆర్ నందకుమార్ తదితరులు రాహుల్ గాంధీని కలిసిన వారిలో ఉన్నారు.



కాగా, ఈ సమావేశంలో ఈ ఒప్పందం వల్ల సోయాబీన్, పండ్లు, గింజలు, పత్తి, మొక్కజొన్న రైతుల ప్రయోజనాలు, జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాల్ని కాపాడడంలో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం విఫలమైందని రాహుల్ ఆరోపించారు. మోడీ అమెరికాకు లొంగిపోయారని, దేశ రైతులను ఆయన మోసం చేశారని సోషల్ మీడియా పోస్టులో తీవ్రంగా విమర్శించారు. మరోవైపు రైతు సంఘాల నేతలతో రాహుల్ గాంధీ సమావేశంపై బీజేపీ స్పందించింది. ఇది కల్పిత, కృతిమ భేటీ అని విమర్శించింది. రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారమని, భారత రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నమని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ఆరోపించారు.

## బీసీలకే సింహాభాగం

ముఖ్యంగా బీసీల ఉన్నతికి బడ్జెట్ లో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 2024-25 బడ్జెట్ లో రూ.39,007 కోట్లు, 2025-26 బడ్జెట్ 47,456 కోట్లు, 2026-27 బడ్జెట్లో 51,021 కోట్లు కేటాయించారన్నారు. అందులో ఈడబ్ల్యూఎస్ సంక్షేమానికి రూ.10,669 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. 2025-26లో రూ.10,614 కోట్లు, 2024-25లో రూ.10,273.80కోట్లు కేటాయించామన్నారు. నూతన బడ్జెట్‌లోనూ ఆదరణ 3.0 పథకానికి మరో రూ.1000 కోట్లు, చేనేతలకు, సెల్లూన్లకు ఉచిత విద్యుత్ కోసం రూ.150 కోట్లు, రూ.50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. ఇలా ఏటా బీసీ సంక్షేమానికి నిధులు కూటమి ప్రభుత్వం కేటాయింపులు పెంచుతూ వస్తోందన్నారు. చరిత్రలో ఎరుగని విధంగా, సింహాభాగం నిధులు బీసీల సంక్షేమానికి కేటాయించామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇటువంటి కేటాయింపులు చేయలేదన్నారు. రాయలసీమ ను గ్లోబల్ హార్టీ కల్చర్ గా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం రూ.30 వేల కోట్లు కేటాయిస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరేలా బడ్జెట్ ను రూపకల్పన చేశామన్నారు. వ్యవసాయానికి, పారిశ్రామిక రంగానికి కూడా ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ లో నిధులు కేటాయించామన్నారు, బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సీఎం చంద్రబాబుకు, ఆర్థిక మంత్రి పయ్యావులకు మంత్రి సవితకు ఆ ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు.

## మోడీ మణిపూర్ వెళ్లేందుకు టిక్కెట్లు బుక్ చేసిన కాంగ్రెస్

ఈ ఏడాది ఎన్నికలు జరగనున్నాయి కాబట్టి.. అస్సాం రాష్ట్రానికి ప్రాధాన్యమిచ్చారని, మణిపూర్‌ను పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ విమర్శించింది. ఈ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత పవన్ ఖేరా ప్రధానిపై విమర్శలు గుప్పించారు. "అస్సాంలోని గౌహతి నుంచి మణిపూర్ రాజధాని ఇంఫాల్‌కు విమానంలో గంటలో వెళ్లొచ్చు. మీరు (మోడీ) ఎన్నికలు జరిగే రాష్ట్రాలకే ప్రాధాన్యం ఇస్తారు. మణిపూర్‌ను అలా వదిలేయకూడదు. 2023 నుంచి ఈ రాష్ట్రం మండుతూనే ఉంది. మీరు ఇవాళ అస్సాంలో ఉన్నారు. అస్సాం నుంచి మణిపూర్ గంటలో వెళ్లొచ్చు. దయచేసి అక్కడికి వెళ్లండి. ప్రధాని భరోసా కల్పిస్తే అక్కడి ప్రజలు ధైర్యంగా ఉంటారు. మీరు అక్కడికి వెళ్లేందుకు మేం విమాన టిక్కెట్లు కూడా బుక్ చేశాం. మీ నెంబర్ లేదు కాబట్టి, ఇక్కడ మీ విమాన టిక్కెట్ పోస్ట్ చేస్తున్నా. ఈ టికెట్ వాడుకోండి. ప్రధాని జాగ్రత్తగా చూసుకుంటాడని నిరూపించండి" అని పవన్ ఖేరా తన ట్వీట్‌లో తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం

**అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మీడియా పాయింట్ లో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడిపర్యాటక, సాంస్కృతిక రంగాలకు రూ. 439 కోట్ల కేటాయింపులపై హర్షంపర్యాటక శాఖకు బ్రాండింగ్, ప్రమోషన్, మార్కెటింగ్, ఈవెంట్స్ కోసం ఈ నిధులను ఖర్చు చేస్తామని పేర్కొన్న మంత్రి దుర్గేష్గడిచిన ఏడాదిన్నరలో రూ. 20,088 కోట్ల పెట్టుబడుల ఆకర్షణ..తద్వారా 1,22,637 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం7 యాంకర్ హబ్‌లు, 25 థీమాటిక్ సర్క్యూట్‌ల ఏర్పాటుకు శ్రీకారంగోదావరి పుష్కరాల ముందస్తు పనులకు రూ. 60 కోట్లు కేటాయింపులు.. మరిన్నినిధుల కోసం కేంద్ర సహకారం కోరుతామని స్పష్టం**




అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక బడ్జెట్ రాష్ట్ర పురోగతికి బాటలు వేసేలా ఉందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. శనివారం మీడియా పాయింట్‌లో మాట్లాడిన ఆయన, పర్యాటక, సాంస్కృతిక రంగాలకు బడ్జెట్‌లో రూ. 439 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు, వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నాయుడుకు,టెక్నాలజీలో అద్భుతాలు సృష్టించిన మంత్రి నారాలోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఇది సమగ్రమైన బడ్జెట్ అని రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చి పురోగమన దిశలో వెళ్తున్న బడ్జెట్ గా మంత్రి కందుల దుర్గేష్ అభివర్ణించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024-29 నూతన పర్యాటక పాలసీ రావడం, సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రత్యేక శ్రద్ధ వహించి పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం ఒక విప్లవాత్మక నిర్ణయమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. పర్యాటక రంగ ప్రగతికి తాము గడిచిన ఏడాదిన్నర కాలంలో వివిధ రాష్ట్రాల్లో రోడ్ షోలు, రీజినల్ ఇన్వెస్టర్ సమ్మిట్ లు నిర్వహించి 117 ఎంవోయూల ద్వారా రూ. 20,088 కోట్ల పెట్టుబడులను ఆకర్షించామన్నారు.తద్వారా సుమారు 1,22,637 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం అయ్యిందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రూ. 6,681 కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ బడ్జెట్ గడిచిన ఏడాదిన్న కాలంలో వస్తోన్న విప్లవాత్మక సంస్కరణలకు ఒక రూపం ఇచ్చే బడ్జెట్ గా అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ల సహకారం అద్భుతంగా ఉందని.. ఇప్పటికే 8 ప్రాజెక్టులకు రూ. 428 కోట్ల కేంద్ర గ్రాంట్ లభించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో మరిన్ని కేంద్ర ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పర్యాటకాభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రంలో పర్యాటకులు ఎక్కువ రోజులు బస చేసేలా విశాఖపట్నం, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో 7 యాంకర్ హబ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. భక్తులు కేవలం దర్శనం చేసుకొని వెళ్ళిపోకుండా చుట్టుపక్కల ప్రాంతాలను సందర్శించేలా 25కు పైగా థీమాటిక్ సర్క్యూట్‌లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఏపీని ఒక బ్రాండ్ గా మార్చేందుకు, ఇన్ బౌండ్ టూరిస్ట్ ల సంఖ్య పెంచాలన్న ఉద్దేశంతో విశాఖ ఉత్సవ్, అనకాపల్లి ఉత్సవ్, అరకు ఉత్సవ్, గండికోట ఉత్సవ్, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్ వంటి 60కి పైగా ఉత్సవాలను ఏడాది పొడవునా ఘనంగా నిర్వహిస్తున్నామని మంత్రి దుర్గేష్ చెప్పారు. రాబోయే 2027 గోదావరి పుష్కరాల ముందస్తు పనుల కోసం ఈ బడ్జెట్‌లో రూ. 60 కోట్లు కేటాయించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.తొలుత కార్యక్రమాలు మొదలుపెట్టాక కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా గోదావరి పుష్కరాలకు కోరుతామని స్పష్టం చేశారు. హోటల్స్, రిసార్ట్స్ మాత్రమే కాదు వెల్ నెస్ సెంటర్లు, అడ్వెంచర్ స్పోర్ట్స్, ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటక శాఖను కేవలం వినోద సాధనంగా కాకుండా, రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలకమైన 'గ్రోత్ ఇంజిన్'గా మార్చడమే తమ లక్ష్యమన్నారు. విశాఖ, తిరుపతిలను ప్రపంచస్థాయి పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దెబ్బతిన్న రహదారులను బాగు చేసేందుకు బడ్జెట్‌లో వేలాది కోట్లు కేటాయించి, 6,036 కి.మీల రహ దారులను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పినట్లుగా ఉచిత బస్సుల్లో జనవరి 26 నాటికి 40 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని వివరించారు. కేంద్ర ప్రభుత్వ 'పూర్వోదయ' పథకం కింద విశాఖ, అరకు ప్రాంతాల్లో ఈ-బస్సులను ప్రవేశపెట్టనున్నామన్నారు. అంతేకాదు ఈ పథకం క్రింద ఈస్ట్ కోస్ట్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ముఖ్యోద్దేశం కాగా ఏపీలో విశాఖతో పాటు అరకు వ్యాలీ అభివృద్ధి చెందుతుందన్నారు.. అంతేకాదు ఫ్లెమింగో ఏరియాలో పక్షుల సందర్శన ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. రాబోయే మూడేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 50,000 గదుల లభ్యత ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. "హెల్తీ, వెల్తీ, హ్యాపీ" అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు.

## జింబాబ్వే గెలిస్తే కప్పు టీమిండియాదేనా.. ?

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి



కొన్ని సెంటిమెంట్లు వినడానికి వింతగా ఉన్నా, అవి నిజమైనప్పుడు మాత్రం ఆశ్చర్యం వేయక మానదు. ప్రస్తుతం టీ20 వరల్డ్ కప్ 2026లో ఆస్ట్రేలియాపై జింబాబ్వే సాధించిన విజయం అలాంటి ఒక క్రేజీ సెంటిమెంట్‌ను మళ్ళీ తెరపైకి తెచ్చింది.వరల్డ్ కప్ టోర్నీలలో ఆస్ట్రేలియా వంటి దిగ్గజ జట్టును జింబాబ్వే ఓడించిన ప్రతిసారీ, ఆ కప్పును భారత జట్టే ముద్దాడింది. ఇప్పుడు 2026లో కూడా అదే సీన్ రిపీట్ అవ్వడంతో భారత అభిమానుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.చరిత్రలోకి వెళ్తే.. 1983 వన్డే వరల్డ్ కప్‌లో పసికూనగా ఉన్న జింబాబ్వే 13 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాకు షాక్ ఇచ్చింది. అప్పట్లో అది పెద్ద సంచలనం. విశేషం ఏంటంటే, అదే టోర్నీలో కపిల్ దేవ్ సారథ్యంలోని టీమిండియా మొదటిసారి ప్రపంచ కప్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. కేవలం యాదృచ్ఛికం అనుకున్న ఈ సంఘటన, మళ్ళీ 24 ఏళ్ల తర్వాత మరోసారి పునరావృతమై అందరినీ ఆశ్చర్యపరిచింది.2007లో జరిగిన మొట్టమొదటి టీ20 వరల్డ్ కప్‌లో కూడా జింబాబ్వే మళ్ళీ ఆస్ట్రేలియాను ఓడించింది.

ఆ టోర్నీలో ధోనీ నేతృత్వంలోని యువ భారత్ అద్భుతాలు చేస్తూ ఫైనల్లో పాకిస్థాన్‌ను ఓడించి విశ్వవిజేతగా నిలిచింది. అంటే జింబాబ్వే ఆసీస్‌ను ఓడించడం అనేది టీమిండియా విజయానికి ఒక శుభసూచికగా మారిపోయింది. ఇప్పుడు 2026 వరల్డ్ కప్‌లో సికందర్ రజా సేన కంగారూలను మట్టికరిపించడంతో, ఈ హిస్టారికల్ సెంటిమెంట్ మరోసారి నిజమవుతుందా అనే చర్చ మొదలైంది.కేవలం సెంటిమెంట్లను మాత్రమే నమ్ముకుంటే సరిపోదు, ప్రస్తుత టీమిండియా ఫామ్ కూడా అలాగే ఉంది. వరుసగా 10 విజయాలతో దూసుకుపోతున్న భారత్, గ్రూప్ దశలో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. బౌలింగ్‌లో బుమ్రా, వరుణ్ చక్రవర్తి మెరుస్తుంటే, బ్యాటింగ్‌లో ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా వంటి వారు జట్టును నడిపిస్తున్నారు. కొందరు బ్యాటర్లు ఇంకా ట్రాక్ లోకి రావాల్సి ఉంది. ఏదేమైనా సెంటిమెంట్‌కు తోడు ఆటగాళ్ల ప్రతిభ కూడా తోడైతే ఈసారి కప్పు మనదేనని ఫ్యాన్స్ భావిస్తున్నారు. జింబాబ్వే గెలుపు భారత క్రికెట్ ప్రేమికులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. 1983, 2007 లక్ మళ్ళీ 2026లో కూడా వర్తిస్తుందో లేదో చూడాలి.

## రూ.3.32 లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్..

### ఏ రంగానికి ఎంత కేటాయించారంటే..?




అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ రాష్ట్ర బడ్జెట్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు.వరుసగా మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు పయ్యావుల కేశవ్. ఇందులో రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు, మూలధన వ్యయం రూ. 53,915 కోట్లుగా అంచనా వేశారు. రెవెన్యూ లోటు రూ. 22,002 కోట్లు, ద్రవ్య లోటు రూ. 75,868 కోట్లుగా అంచనా వేశారు. బడ్జెట్ ప్రకారం.. వివిధ పథకాలు, శాఖలను కేటాయించిన బడ్జెట్ వివరాలు ఇలా ఉన్నాయి.పాఠశాల విద్య- రూ. 32,308 కోట్లు..బీసీ సంఘాల కోసం- రూ. 23,650 కోట్లు.

పంచాయతీ రాజ్ – రూ. 22,941 కోట్లు..వైద్య ఆరోగ్య శాఖ – రూ.19,306 కోట్లు..జలవనరుల శాఖ- రూ.18,223 కోట్లు..మున్సిపల్ శాఖ- రూ.14,538 కోట్లు..ఇంధన శాఖ – రూ. 13,934 కోట్లు.వ్యవసాయ శాఖ – రూ. 11,118 కోట్లు..సాంఘిక సంక్షేమ శాఖ- రూ.11,118 కోట్లు..EWS సంక్షేమం – రూ.10,699 కోట్లు…తల్లికి వందనం – రూ. 9668 కోట్లుమహిళా శిశు సంక్షేమం – రూ. 4581 కోట్లుస్కాలర్‌షిప్స్ – రూ. 3836 కోట్లుసమగ్ర శిక్షణ – రూ. 2946 కోట్లుఉన్నత విద్యాశాఖ – రూ. 2566 కోట్లుడొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం- రూ. 2161కోట్లుమనబడి మన భవిష్యత్తు – రూ. 1500కోట్లుస్కిల్ డెవలప్మెంట్- రూ.1232 కోట్లుపీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా – రూ. 707 కోట్లు.సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర – రూ. 654 కోట్లు.యూత్ అండ్ స్పోర్ట్స్ – రూ. 438కోట్లుఅమరావతి. కోసం- రూ. 6000 కోట్లు కేటాయింపుసాగునీటి ప్రాజెక్టులకు – రూ. 9906కోట్లుఅన్నదాత సుఖీభవ- రూ. 6600పోలవరం- రూ. 6105రాష్ట్రీయ కృషి వికాస్ యోజన – రూ. 1927మత్స్యకార సేవ – రూ. 260కోట్లుధరల స్థిరీకరణ నిధి – రూ. 500 కోట్లుక్రాప్ ఇన్సూరెన్స్ – రూ. 250కోట్లు పీఎం కృషి సించాయి యోజన – రూ. 190 కోట్లు..పర్యావరణం, అటవీ, విజ్ఞాన శాస్త్రం- రూ.714 కోట్లుపట్టణభివృద్ధి శాఖకు- రూ.14539 కోట్లు.

## ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలి

- తక్కువ పెట్టుబడితో సుస్థిర ఆదాయం పొందాలి
- ఔత్సాహిక మహిళా శక్తికి రైజ్ చేయూత
- ప్రతివారం ప్రత్యేక అవగాహన, నైపుణ్య వర్క్‌షాపులు
- పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు సాంకేతిక –ఆర్థిక మార్గదర్శకత్వం
- మంచి ఆలోచనలతో ఆదాయం పొందే మార్గాలకు దిశానిర్దేశం

- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే స్వయం ఉపాధి, సూక్ష్మ, చిన్న పారిశ్రామిక రంగాల్లో ముందుకు తీసుకువెళ్లే లక్ష్యంతో జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ కూలెక్స్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో నిర్వహించిన ప్రత్యేక అవగాహన, నైపుణ్య వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలని అన్నారు. మహిళామణులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు జిల్లా పరిశ్రమలు, డీఆర్‌డీఏ తదితర శాఖలతో పాటు కూలెక్స్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో శనివారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలోని రూరల్ ఇంక్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ సెంటర్ (రైజ్)లో ప్రత్యేక జాగృతి వర్క్‌షాప్ జరిగింది. ఈ సందర్భంగా శీతలీకరణ, కిచెన్ అండ్ ఫుడ్ ఎక్విప్‌మెంట్ తయారీలో సుదీర్ఘ అనుభవం కలిగిన కూలెక్స్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమానులు సూక్ష్మ, చిన్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తులు, చిన్నస్థాయి వ్యాపార అభివృద్ధికి ప్రయోజనం కల్పించేలా శిక్షణ అందించారు. ఫ్రయర్స్, పిజ్జా ఓవెన్స్, శాండ్‌విచ్‌గ్రిల్స్, వాఫెల్ మెషీన్స్, ఎలక్ట్రికల్ గ్రైడర్స్ తదితరాలపై లైవ్ డెమో ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆహార ఉత్పత్తుల వ్యాపారం చాలా లాభదాయకమని.. అయితే ఉత్పత్తులను అత్యంత పరిశుభ్రతతో నాణ్యతతో అందించి నప్పుడే వినియోగదారుల ఆదరణ ఉంటుందన్నారు. అందుకే ఇలాంటి అధునాతన, వినూత్న మెషీన్లు ఉపయోగించడం ద్వారా దీర్ఘకాలం పాటు వ్యాపారాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లొచ్చన్నారు. ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త కలను సాకారం చేసేందుకు ప్రతివారం రైజ్ కేంద్రంలో ప్రత్యేక వర్క్‌షాపులు నిర్వహిస్తున్నామని.. మహిళలు వీటిని సద్వినియోగం చేసుకొని స్వయంగా ఉపాధి అవకాశాలు సృష్టించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

రైజ్.. హెల్పింగ్ హ్యాండ్:

మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధిస్తే కుటుంబం, గ్రామం, జిల్లా, రాష్ట్రం, దేశం సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళలు తమ ప్రతిభ, ఆలోచనలను కార్యరూపం దాల్చేందుకు రైజ్ వంటి వేదికలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ రైజ్ కేంద్రంలో వరుసగా ఇది నాలుగో వర్క్‌షాప్ అని.. ఇలాంటి మరిన్ని వర్క్‌షాప్‌లు నిరంతరం జరుగుతూనే ఉంటాయన్నారు. పాఠాలు నేర్చుకోవాలంటే బడికి వెళ్లాలి.. దేవుని దర్శనం కోసం ఆలయానికి వెళ్లాలి.. పారిశ్రామికవేత్తగా ఎదగాలంటే రైజ్ కేంద్రానికి వెళ్లాలంటూ మహిళామణుల్లో స్ఫూర్తి నింపారు. మంచి ఆలోచనలు ఆదాయ మార్గాలుగా మారేలా రైజ్ చేయిపట్టి నడిపిస్తుందని, ఆర్థిక సాధికారతను సొంతం చేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి:

మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అందిస్తున్న పీఎంఈజీపీ వంటి పథకాలతో పాటు వివిధ రుణ సదుపాయాలు, సబ్సిడీలు, శిక్షణా కార్యక్రమాలు, మార్కెటింగ్ మద్దతు పథకాలపై జిల్లా పారిశ్రామిక అధికారి వివరించారు. బ్యాంకు రుణాల ప్రక్రియ, డాక్యుమెంటేషన్, స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక మద్దతు పొందే విధానం వంటి అంశాలపై స్పష్టత ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు యూనిట్ స్థాపనలో ఎదురయ్యే సమస్యలు, వినూత్న పరికరాల వినియోగం, నిర్వహణ, ముడి సరుకు అందుబాటు, మార్కెటింగ్ సవాళ్లు వంటి అంశాలపై నిపుణులతో చర్చించారు. ప్రత్యక్షంగా తమ సందేహాలకు సమాధానాలు పొందడంతో మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది. కొంతమంది మహిళలు త్వరలోనే ఆహార ఉత్పత్తుల తయారీ యూనిట్లు ప్రారంభించేందుకు ఆసక్తి వ్యక్తం చేయడం, రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ఈ వర్క్‌షాప్ విజయానికి నిదర్శనంగా నిలిచింది.కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, కూలెక్స్ ఇండస్ట్రీస్ యాజమానులు పాలకుర్తి రాధాకృష్ణ, భ్రమరాంబ, సందేశ్, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, ఇబ్రహీంపట్నం బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మహిళా సమాఖ్యల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్వయం సహాయక సంఘాల, ఔత్సాహిక మహిళలు హాజరయ్యారు.

## బెజవాడ దుర్గమ్మ కి పట్టు వస్త్రాల సమర్పణ



ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ మరియు మల్లేశ్వర స్వామి వార్లకు శనివారం ఉదయం పద్మశాలీ ప్రతినిధులు అత్యంత భక్తిశ్రద్ధలతో పట్టు వస్త్రాలను సమర్పించారు. రానున్న మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని, మంగళగిరి బహుత్తమ పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ విశేష కార్యక్రమం నిర్వహించబడింది.శనివారం ఉదయం 11:25 గంటలకు ఆలయానికి చేరుకున్న సంఘ సభ్యులు, చేనేత కళాకారులు నైపుణ్యంతో రూపొందించిన మంగళగిరి పట్టు వస్త్రాలను మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ అధికారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి పద్మశాలీ సేవా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), సభ్యులు: అవ్వారు శ్రీనివాసరావు, మరియు గూడ పాటి వెంకట సరోజినీ దేవి జీవీ నాగేశ్వరరావు, జింకా లక్ష్మీదేవి, మన్నె కళావతి, మోరు శ్రావణి, పద్మావతి ఠాకూర్, పనబాక భూలక్ష్మి, పెనుమత్స రాఘవ రాజు, సుబ్రహ్మణ్య కుమార్ ఏలేశ్వరపు, సుకాసి సరిత, తంబళ్లపల్లి రమాదేవి, తోటకూర వెంకట రమణారావు, తరిగొప్పుల పార్వతి, ప్రత్యేక ఆహ్వాని తులు మార్తి రామబ్రహ్మం, వెలగపూడి శంకర్ బాబు హాజరై, స్వామివార్ల కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమములో పాల్గొనటం తమకు భాగ్యం కలగడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## దుర్గమ్మ అన్నప్రసాద పథకానికి రూ. 1.15 లక్షల విరాళం

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం అన్న ప్రసాదవితరణ నిమిత్తం శనివారం సాయంత్రం ప్రముఖ చర్మ వైద్యురాలు డాక్టర్ బి. శాంతి కిరణ్ తన తల్లిదండ్రులు బొర్రా సుబ్బారావు, సువర్చలా దేవి జ్ఞాపకార్థం దేవస్థాన అన్నప్రసాద పథకానికి రూ. 1,15,000/- (అక్షరాలా లక్షా పదిహేను వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ ను మర్యాదపూర్వకంగా భర్త ప్రముఖ చెవి, ముక్కు, గొంతు చెవ్వు నిపుణులు డాక్టర్ విజయకుమార్ తో కలిసి డాక్టర్ శాంతి కిరణ్ విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ దాతలకు విరాళం రసీదును అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితులు ఆశీర్వచనాలు పలకగా, అధికారులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేశారు.

## దామోదరం సంజీవయ్యగారి సేవలు చిరస్మరణీయం

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య గారు రాష్ట్రానికి చేసిన సేవలు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌వో ఎం. లక్ష్మీనరసింహం, అధికారులతో కలిసి దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దామోదరం సంజీవయ్య గారి నిరాడంబరత, నిజాయితీ, కార్య దక్షత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రమాదేవి, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి **4**

ఆదివారం 15, ఫిబ్రవరి 2026

## మానవతా నాగేశ్వరరావు అనుమానాస్పద మృతి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



నగరంలో తన ఇంటి పేరుని తాను నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థ పేరుగా మార్చుకున్న ఆలపాటి నాగేశ్వరరావు అలియాస్ మానవతా నాగేశ్వరరావు అనుమానాస్పద మృతి చెందారు. ఈ నెల 9వ తేదీన ఉదయం వసంత మహల్ సెంటర్లో ఆయన నిర్వహిస్తున్న గాయత్రి ఫైనాన్స్ నుండి బయటికి వెళ్తున్న అని బయలుదేరిన ఆయన ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లారు. దీంతో కంగారు పడ్డ ఆయన భార్య టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ ఆయన ఆచూకీ కోసం రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలలో ఆయన నూజివీడు వైపు వెళ్తున్నట్లు గుర్తించారు. ఆయన ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో ఆయన ఆచూకీ కనిపెట్టడం మరింత కష్టమైంది అయితే శనివారం నాడు ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ గన్నవరం పోలీస్ స్టేషన్ లిమిట్స్ మధ్య ఉన్న చెరువులో ఓ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు ప్రస్తుతం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించే పనిలో నిమగ్నంగా ఉన్నారు మీ మృతదేహం దొరికిన సమీపంలోనే ఆయన ప్రయాణించిన వాహనం లభించడంతో ఇది ఆయనేనని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కోనసీమ తిరుమల వాడపల్లికి పోటెత్తిన భక్తజనం

-గోవింద నామస్మరణతో మారుమోగిన మాడవీధులు.




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆధ్యాత్మిక దివ్య క్షేత్రం, కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి రెండోవ శనివారం కావడంతో రాష్ట్ర నలుమూలల నుండి కాలినడకన వచ్చే భక్తులు శుక్రవారం రాత్రికే చేరుకొన్నారు. తెల్లవారు జామున మొదలయ్యే సుప్రభాతసేవ మొదలుకుని రాత్రి వరకు స్వామివారిని భక్తులు క్యూ లైన్లలో వేచి ఉండి దర్శించుకున్నారు. తిరుమాడ వీధుల్లో వేల సంఖ్యలో భక్తులు ఏడు ప్రదక్షణలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లలో భక్తులకు మంచినీరు, చంటి పిల్లలకు పాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు పర్యవేక్షించారు. స్వామిని దర్శించుకున్న భక్తులు తులభారాలు, కానుకలు సమర్పించి అన్నప్రసాదం స్వీకరించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాద కేంద్రం వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావులు చర్యలు తీసుకున్నారు. కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేకుటుంబసభ్యులు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారని ఆలయ ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

## పల్లె నిద్రతో ప్రజలకు భద్రతా భరోసా

జిల్లావ్యాప్తంగా 'విజిబుల్ పోలీసింగ్'కు శ్రీకారం

ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాలు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు 'విజిబుల్ పోలీసింగ్'-పల్లె నిద్ర కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతోంది. కొత్తపేట డీఎస్పీ పర్యవేక్షణలో రావులపాలెం పట్టణ సిఐ శేఖర్ బాబు ఈతకోట గ్రామంలో బస చేసి గ్రామస్థులతో మమేకమయ్యారు. నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై తనిఖీలు నిర్వహిస్తూ మత్తు పదార్థాల అక్రమ రవాణాపై నిఘా పెంచారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ఓటీపీలు, బ్యాంకు వివరాలు పంచుకోవద్దని సూచించారు.రోడ్డు భద్రతపై కఠిన చర్యలు చేపడుతూ హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరి అని హెచ్చరించారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే 9440796567 లేదా 112కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే గారు మా రైతు గోడు పట్టించుకోండి!

హైవే పనుల టిప్పర్ ఆపి నిరసన కార్యక్రమం చేస్తున్న రైతులు"

హైవే నిర్మాణంతో స్థానిక రైతులకు తీవ్ర ఇబ్బంది!



ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండల కేంద్రం నుండి, పోలవరం వరకు నిర్మాణంలో ఉన్న నేషనల్ హైవేకి ఇరువైపు లో ఉన్న రైతులు దుమ్ముతో పంటలకు నష్టం వాటిల్లుతుందని, టిప్పర్లను ఆపి నిరసన కార్యక్రమం చేపట్టారు.రైతు సంఘం జీలుగుమిల్లి మండల నాయకులు సుంకవెల్లి శేషగిరిరావు, సుంకవల్లి సాయి దాసరి రామారావు ఆధ్వర్యంలో జీలుగుమిల్లి నుండి పోలవరం వరకు నిర్మాణంలో ఉన్న నేషనల్ హైవే ప్రక్కల ఉన్న పంట చేలలో దుమ్ము దూళి వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని పంటలు నష్టపోతున్నారని హైవే పై ప్రతిరోజు వాటరింగ్ చేస్తే దుమ్ముదుడి లేకుండా ఉండి పంటలకు ఉపశమనం కలుగుతుందని అదేవిధంగా ఈ హైవేపై ప్రయాణించాలంటే ఈ దుమ్మును దూలుతో ప్రయాణికులకు మోటార్ సైకిల్ వాహనదారులకు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేవిధంగా ఉంటే ప్రయాణికుల కళ్ళు కు ఇబ్బందులు తప్పవని ప్రతిరోజు వాటరింగ్ చేయాలని రైతు సంఘం నాయకులు కోరారు.దీనిపై మండల కేంద్రంలోని ఎమ్మెల్యే పూర్తిస్థాయి దృష్టి సారించాలని రైతు సంఘం మండల కార్యదర్శి సిరి బత్తుల సీతారామయ్య కోరుతున్నారు.

### మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకి

## ఘనంగా నివాళులర్పించిన డి.ఆర్.ఓ. కె మాధవి

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

భారత ప్రజాస్వామ్య చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అని డి. అర్. ఒ.కే మాధవి పేర్కొన్నారు శనివారం స్థానిక రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య 105వ జన్మదిన వేడుకలను అధికారికంగా నిర్వహిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక అణిచివేతకు గురైన తరగతుల నుండి వచ్చిన వ్యక్తులు అనేక కష్టాలను అధిగమించి ఉన్నత వ్యక్తిత్వంతో సమాజమే గౌరవించే స్థితికి ఎదిగిన వారిలో దామోదరం సంజీవయ్య ముందు వరుసలో ఉన్నారన్నారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ఏఐసీసీ జాతీయ ఉపాధ్యక్షులుగా, సేవా స్తంభ్ వ్యవస్థాపకులుగా అనేక రకాల సేవలను సమాజానికి అందించారన్నారు. అయితే ప్రస్తుత సమాజంలో వారి జయంతులు నిర్వహించడం అంటే దండవేయడం, దండం పెట్టడం, సూక్తులు వల్లించడంతో సరిపోదని, ఏ నీతివంతమైన, అసమానతలు లేని, సమస్యలు లేని సమాజాన్ని వారు కోరుకున్నారో ఆ వైపుగా కృషి సల్పారన్నారు. సంజీవయ్య స్ఫూర్తితో సమర్థ వంతంగా పని చేసేలా. అడుగులు వేయాలన్నారు. దేశవ్యాప్తంగా కీర్తించబడుతున్న సంజీవయ్య పుట్టిన గ్రామం నేటికీ సమస్యలకు నిలయంగానే ఉందన్నారు.సంజీవయ్య విద్యార్థిగా ఉన్న రోజుల్లో రాజకీయాలపై, స్వాత్రం త్ర్యోద్యమంపై ఏ మాత్రం ఆసక్తి చూపలేదన్నారు. కానీ లా అప్రెంటీస్ చేస్తున్న సమయంలో వివిధ రాజకీయ నాయకుల పరిచయం, సాంగత్యం వలన రాజకీయాల్లో ప్రవేశించాలనే ఆసక్తి ఆయనకు కలిగిందన్నారు. సంజీవయ్య మంచి వక్త.



తెలుగులో ఇంగ్లీషులో ధారాళంగా, మనోరంజకంగా మాట్లాడేవారన్నారు. సంజీవయ్య సామాన్య కుటుంబంలో జన్మించి, అచంచల సంకల్పంతో ఉన్నత శిఖరాలను అధిరోహించిన ఆదర్శ నాయకుడన్నారు. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా సేవలందిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం, పేదల సంక్షే మం వంటి విలువలను పరిరక్షించారన్నారు ముఖ్యంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.ఆయన జీవితం మనకు ఒక స్ఫూర్తి. కృషి, నిబద్ధత, నైతికత ఉంటే ఎవరైనా ఉన్నత స్థానాలకు చేరు కోవచ్చని ఆయన నిరూపించారన్నారు.ప్రజాసేవ ను పరమావధిగా భావిం చిన ఆయన సిద్ధాంతాలు నేటి యువతకు స్ఫూర్తిదా యకం మార్గదర్శకాలుగా నిలుస్తాయన్నారు. మనందరం ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వం మరియు సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాల న్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ అభివృద్ధి, సంక్షేమం, పారదర్శకతతో కూడిన పరిపాలన అందించడానికి మనమందరం సంకల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటలక్ష్మి, క్యాంపు క్లర్కు దుర్గాప్రసాద్ టెక్నికల్ సూపర్వైజర్ రమేష్ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## వై ఎస్ షర్మిలా రెడ్డి త్వరలో రాష్ట్రవ్యాప్త పరిరక్షణ యాత్ర చేయనున్నారు

### కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెడి శీలం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం పై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పరిరక్షణ యాత్ర చేయనున్నారని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెడి శీలం అన్నారు. ఏలూరు నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. జిల్లాలో జరిగే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్వహించే పరిరక్షణ యాత్ర విధివిధానాలను సమీక్షించేందుకు ముఖ్య అతిథిగా జిల్లా పరిశీలకులు జెడి శీలం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శీలం మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాల పట్ల స్పందిస్తున్నదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ఉండేలా కార్యకర్తలు అభిమానులు కృషి




చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల్లో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తొలగించడం పట్ల దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసన వ్యక్తం చేస్తుంది అన్నారు. కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ప్రజా సమస్యల పోరాటం పట్ల ఆసక్తి చూపడం వల్లనే బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై అపోహలు సృష్టిస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి పరిరక్షణ యాత్రను ఏ విధంగా విజయవంతం చేయాలని జిల్లాలోని కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలిజా, దెందులూరు నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ఆలపాటి నరసింహమూర్తి, పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల కమిటీల ఎన్నిక

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

శనివారం రేఖపల్లి లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చినమ్మట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించి, మండల కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వి.ఆర్ పురం మండల కొత్తగా ఎన్నుకోబడిన వైస్ మండల ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ బీసీ యూత్ రైతు సంఘాల మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా మండలి అధ్యక్షులు ను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం నియోజకవర్గం కోఆర్డినేటర్ ఎక్స్ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సూచనల మేరకు, వైస్సార్సీపీ కేంద్రకార్యాలయం తాడేపల్లి నుంచి రాష్ట్ర పార్టీ పంపించిన సభ్యుల పేర్లను విఆర్ పురం మండల పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు ప్రకటించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, ఆర్టీఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి




వదిలి వైఎస్సార్సీపీ నాయ కులను అరెస్ట్ లు చేయటమే, ప్రజా గొంతు నొక్కటమే పనిగా పెట్టుకున్నారని, రానున్న రోజులలో కూటమి ప్రభుత్వం అవాలంబిస్తున్న విధానాలను ఎండ కట్టాలని, ప్రజా సమస్యలను పరిష్కరించుటకై అవసరమైతే ప్రజల పక్షాన పోరాడటానికి సిద్ధంగా ఉండాలని, ఇప్పుడు ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు అంతా కూడా ప్రతిక్షణం కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ కోసం పనిచేయాలని, రాను న్న కాలంలో వచ్చే పంచాయతీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థు లు అధిక సంఖ్యలో గెలిపించుకొని ఎంపీపీ జడ్పిటిసి నీ గెలిపించుకోవాలని కార్యకర్తలకు దశ దిశ నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు ముత్యాల మురళి, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలు, కోటం జయరాజు, బందం రాజు, వడ్డాణపు చిన రాజారావు, రేవు బాలరాజు, గూటలా ముత్యాలరావు, రేఖపల్లి ఎస్సీ కాలనీ యూత్ సభ్యులు రిషి, రాజేంద్ర, రవీంద్ర, ముత్యాల జైరాజు, సున్నం రాజు, పండా బుచ్చిరాజు, గుంపినపల్లి వీరయ్య, గుజ్జా రాజేశ్వరి, గుపనపల్లి చైతన్య, ముత్యాల సుమన్, అసు లక్ష్మణ్, సోడి రాజుబాబు, సోడి చిరంజీవి, గణిత్రి రామకృష్ణ, కదుపు సాయి తదితరులు పాల్గొన్నారు.

### మేత ధర తగ్గించే వరకు ఆందోళన తగ్గేదేలే శాసనసభ్యులకు, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు అంద చేయడానికి తరలిరావాలి

ఆక్వా రైతు సంఘం అధ్యక్షుడు గాంధీ భగవాన్ రాజు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఎన్నో ఆటుపోట్లు మధ్య, కష్ట నష్టాలతో సాగు చేస్తున్న ఆక్వా రైతులకు మేత ధరలు కిలో కు నాలుగు రూపాయలు పెంచి ముల్లే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ఆక్వా రైతులను మరింత ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నారని జై భారత్ సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆయన విలేకరుల సమావేశంలో శనివారం మాట్లాడారు. మేత ధరలు పెంచుతారని ముందుగానే తెలిసి హెచ్చరించిన ఆపకుండా రైతుల పట్ల దుర్మార్గంగా నిర్లక్ష్య వైఖరి అవలంబించటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ఆదివారం నాడు జిల్లాలోని శాసనసభ్యులందరికీ ఆయా పరిధిలోని ఆక్వా రైతులందరూ వినతి పత్రాలు అందజేసి తద్వారా శాసనసభ సమావేశం దృష్టికి, సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. అదేవిధంగా సోమవారం నాడు జిల్లాలోని ఆక్వా రైతులందరూ కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుని మేతల ధరలు పెంపు విషయమై జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేయడం కార్యాచరణ రూపొందించినట్లు గాంధీ భగవాన్ రాజు వెల్లడించారు. ఈ కార్యక్రమాల్ని విజయవంతం చేయడానికి జిల్లాలోని ఆక్వా రైతులందరూ ఐక్యతతో తరలివచ్చి విజయవంతం చేయాలని గాంధీభవన్రాజు కోరారు. ఈ సమావేశంలో ఆక్వా రైతు సంఘం ప్రతినిధులు అంగర వరప్రసాద్, బోనం చినబాబు, మేడిది జాన్ రాజు, రుద్రరాజు సత్యనారాయణ రాజు, చంటి రాజు, చిలుకూరి బాలాజీ, బోనం రంగయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఏపీ బడ్జెట్ రూపకల్పన

- **మూలధన వ్యయానికి భారీ పెంపు - పోలవరం నుంచి హార్టికల్చర్ క్లస్టర్ల వరకు కీలక కేటాయింపులు.**
- **డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల బాబ్జి.**

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు అందించడంతో పాటు మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను రూపకల్పన చేసింది. మూలధన వ్యయానికి ఈసారి పెద్దపీట వేస్తూ గత రివైజ్డ్ అంచనాల్లో రూ.39,497.56 కోట్లుగా ఉన్న కేటాయింపులను రూ.14,417.82 కోట్లు అదనంగా పెంచి మొత్తం రూ.53,915.38 కోట్లకు చేర్చిందని, గత ప్రభుత్వ కాలంలో మూలధన వ్యయం నిర్లక్ష్యం పాలైందని విమర్శలు వచ్చిన నేపథ్యంలో, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని బడ్జెట్‌ను రూపొందించినట్లు అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల బాబ్జి వెల్లడించారు. అందులో భాగంగా ఆయన



మాట్లాడుతూ,పోలవరం సహా కీలక ప్రాజెక్టులకు నిధులు రాష్ట్ర జీవనాడిగా భావించే పోలవరం ప్రాజెక్టుకు రూ.6,105 కోట్లు కేటాయించగా, ధరల స్థిరీకరణ నిధికి రూ.500 కోట్లు కేటాయించారన్నారు.

**విద్య, వైద్యానికి ప్రాధాన్యం**

పాఠశాల విద్యకు రూ.32,308 కోట్లు, వైద్య ఆరోగ్య శాఖకు రూ.19,306 కోట్లు కేటాయించారని, బీసీ సంక్షేమానికి రూ.23,650 కోట్లు, జల వనరుల శాఖకు రూ.18,223 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు రూ.22,941 కోట్లు, మున్సిపల్ శాఖకు రూ.14,538 కోట్లు కేటాయింపులు చేశారని తెలిపారు.

**హార్టికల్చర్ క్లస్టర్లు - ఆర్థిక జోన్లు**

రాష్ట్రవ్యాప్తంగా రూ.30 వేల కోట్లతో హార్టికల్చర్ క్లస్టర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అమరావతి ఆర్థిక ప్రాంతాన్ని 9 జిల్లాలతో, విశాఖ ఆర్థిక ప్రాంతాన్ని 10 జిల్లాలతో అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. విశాఖ ఆర్థిక ప్రాంతానికి రూ.28 వేల కోట్లు, రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30 వేల కోట్లు కేటాయించారన్నారు.

**సంక్షేమ పథకాలకు నిధులు**

ఎన్టీఆర్ వైద్యసేవకు రూ.4 వేల కోట్లు, ఎన్టీఆర్ భరోసా (పెన్షన్లు)కు రూ.27,719 కోట్లు కేటాయించారు. హౌసింగ్‌కు రూ.5,451 కోట్లు, జల్ జీవన్ మిషన్‌కు రూ.4 వేల కోట్లు, స్త్రీ శక్తి పథకానికి రూ.1,420 కోట్లు, దీపం పథకానికి రూ.260 కోట్లు కేటాయించారు.

**మౌలిక సదుపాయాలు - పరిశ్రమలకు ఊతం**

రోడ్లు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల అభివృద్ధికి రూ.13,546 కోట్లు, ఎంఎస్ఎంఈలకు రూ.3,161 కోట్లు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖకు రూ.1,283 కోట్లు కేటాయించారు. ఐటీ శాఖకు రూ.536 కోట్లు, హోం శాఖకు రూ.9,165 కోట్లు కేటాయించడంతో పాటు పోలీస్ శాఖకు 3 వేల కొత్త వాహనాలు సమకూర్చి, 94 ఎకరాల్లో కొత్త ఏపీ పోలీస్ అకాడమీ ఏర్పాటు చేయాల ని నిర్ణయించారన్నారు. పర్యావరణం, అటవీ, విజ్ఞాన శాస్త్రానికి రూ.714 కోట్లు కేటాయించారు.

**అప్పుల భారం పై వ్యాఖ్యలు**

గత ప్రభుత్వం రాష్ట్రానికి రూ.9.74 లక్షల కోట్ల అప్పు మిగిల్చిందని ప్రస్తావిస్తూ, ఆర్థిక క్రమశిక్షణతో పాటు అభివృద్ధి, సంక్షేమం సమతౌల్యంగా కొనసాగించడమే లక్ష్యమని ప్రభుత్వం పేర్కొందన్నారు. మొత్తం మీద ఈ బడ్జెట్ మౌలిక సదుపాయాల విస్తరణ, పరిశ్రమల ప్రోత్సాహం, వ్యవసాయ-హార్టికల్చర్ రంగాల బలోపేతం, సంక్షేమ పథకాల కొనసాగింపుతో సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర బడ్జెట్ లో బీసీ సంక్షేమానికి భారీ కేటాయింపులు

## కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

రాష్ట్ర బడ్జెట్ 2026-27లో బీసీ సంక్షేమానికి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నిధులు కేటాయించామని కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం బీసీ సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తోందన్నారు.

**బడ్జెట్ కేటాయింపుల వివరాలు**

2024-25 ఆర్థిక సంవత్సరంలో బీసీ సంక్షేమానికి రూ.39,007 కోట్లు కేటాయించగా 2025-26 బడ్జెట్‌లో రూ.51,021 కోట్లు కేటాయింపు జరిగిందని పేర్కొన్నారు. 2026-27 బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి రూ.47 వేల కోట్లకు పైగా కేటాయించినట్లు తెలిపారు ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు కేటాయించి పునరుద్ధరణ చేసారని తెలిపారు.

**రిజర్వేషన్ల పునరుద్ధరణ**

గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 34% నుంచి 24%కి తగ్గించడంతో దాదాపు 16,800 మంది అధికారానికి దూరమయ్యారని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రిజర్వేషన్ల పునరుద్ధరణకు చర్యలు చేపట్టింద న్నారు.

**మౌలిక సదుపాయాలు.. అభివృద్ధి చర్యలు**

26 జిల్లాల్లో బీసీ భవనాల నిర్మాణం ప్రారంభం. పెండింగ్‌లో ఉన్న బీసీ హాస్టల్ మెస్, కాస్మెటిక్ బిల్లుల మంజూరు. రాష్ట్రంలోని అన్ని మండలాలు, పట్టణాల్లో డిమాండ్ ఉన్న చోట జనరిక్ షాపుల కోసం యువతకు ఆర్థిక సాయం. బీసీల స్వయం ఉపాధి పథకాల అమలుకు సన్నాహాలు. మద్యం షాపుల్లో బీసీలకు 10% కేటాయింపు. మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసే జీవో 217 రద్దు. బీసీ రక్షణ చట్టం ప్రవేశపెట్టడం గత ఐదేళ్ల పాలనలో బీసీ కార్పొరేషన్లకు సరైన నిధులు విడుదల చేయలేదని, రూ.3432 కోట్లను జీవో నెం.6 ద్వారా దారి మళ్లించారని ఆరోపించారు. బీసీలపై హత్యలు, దాడులు, తప్పుడు కేసులు నమోదైన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పలవారి పాలెంలో ఉప్పల అమర్నాథ్ హత్య, రాజాం నియోజకవర్గంలో కృష్ణ మాష్టారు హత్య, పల్నాడులో తోట చంద్రయ్య హత్య వంటి ఘటనలు బీసీల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తాయని తెలిపారు.

**ఎన్టీఆర్ స్ఫూర్తితో బీసీ ఫెడరేషన్ల ఏర్పాటు**

ఘనత దివంగత సీఎం నందమూరి తారక రామారావుదేనని మంత్రి గుర్తుచేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే సీఎం చంద్రబాబు నాయుడు బీసీల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నారని చెప్పారు. మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో పాఠశాలలు, హాస్టళ్లు ఏర్పాటు చేసి బీసీ వర్గాలకు విద్యాఅవకాశాలు విస్తరిస్తున్నామని తెలిపారు.

**సమానత్వమే లక్ష్యం**

జగన్ రెడ్డి హయాంలో ఒకే వర్గానికి ప్రాధాన్యం ఇచ్చారని నేడు తమ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యం ఇస్తోందని బీసీలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే మా లక్ష్యం అని మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు.

# రాష్ట్ర, ఏలూరు నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

## ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు




ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు

ఏలూరు నియోజకవర్గ ప్రజలకు, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, సోదర సోదరీ మణులకు, కార్మిక, కర్షక శ్రామిక వర్గాలకు, పెన్షనర్లకు, రైతు సోదరులకు, వ్యాపార వాణిజ్య ప్రతినిధులకు, అందరికీ మహాశివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు తెలిపారు. "ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి. మంచి పరిపాలనను అందిస్తున్న కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, మా ప్రియతమ నాయకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్ కి, జనసేన, తెలుగుదేశం బిజెపి కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు, జన సైనికులకు, మహా శివరాత్రి శుభాకాంక్షలు. ఈ పర్వదినం సందర్భంగా ఆ పరమేశ్వరుడు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో, ఆనందంగా జీవించాలని ప్రార్థిస్తున్నామన్నారు. అలాగే ఏలూరులో మంచి పరిపాలనను అందిస్తున్న ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కి, ఏలూరు ఎమ్మెల్యేబడేటి రాధాకృష్ణయ్య (చంటి)కి, నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు కి,జిల్లా కలెక్టర్ కి, పోలీసు అధికారులకు, రెవెన్యూ అధికారులకు, ఏపీఎస్ పీఎస్ ఆర్టీసీ ఉన్నతాధికారులు అందరికీ పేరుపేరునా మహా శివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ఏలూరు నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు. ఆ పరమేశ్వరుడు ఆశీస్సులతో మీరు తలపెట్టే ప్రతి కార్యం విజయవంతం అవ్వాలని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని పరమేశ్వరుడిని కోరుకుంటున్నామని అన్నారు.

# అనారోగ్య బాధితునికి వాకర్స్ క్లబ్ ఆర్థిక సాయం




ప్రజాభూమిప్రతినిధి - పాలకొల్లు

దిగమర్రు ఉమాసోమేశ్వర స్వామి దేవస్థానం అర్చకుడు చేబ్రోలు కృష్ణ మోహన్ ఇటీవల తీవ్ర అనారోగ్యం పాలై రాజమండ్రి ఆసుపత్రి లో చికిత్స పొంది కోలుకున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా అతనికి వాకర్స్ క్లబ్ పాలకొల్లు తరపున సభ్యులు సమకూర్చిన 20 వేల రూపాయల మొత్తాన్ని క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు సభ్యులతో కలిసి అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, ధనాని శ్రీరామమూర్తి, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, తమ్మినీడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ స్థలములో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించవద్దు

## విద్యార్థి, యువజన ప్రజాసంఘాల డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయగూడెం

గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహం స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం తగదని విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు వాపోతున్నాయి. బుట్టాయగూడెం పి. ఆర్ భవనంలో శనివారం విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం ఎస్ టి బాయ్స్ కాలేజీ హాస్టల్ స్థలములో షాపింగ్ కాంప్లెక్స్ భవనాల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరియం రామ్మోహన్ మాట్లాడుతూ హాస్టల్ స్థలములో వ్యాపార భవనాలు నిర్మించడం ఐ టి డి ఏ అధికారులకు సరైన పద్ధతి కాదని విమర్శించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కే. లెనిన్ మాట్లాడుతూ అధికారులు విద్యార్థుల ఆవేదనను పట్టించుకోవడంలేదని అన్నారు. పి వై ఎల్ నాయకుడు తగరం బాబురావు మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్ భవనాల నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశార. ఈ కార్యక్రమంలో పివైఎల్ నాయకుడు ఈ.భూషణం, కె.వి.పి.ఎస్ జిల్లాఅధ్యక్షుడు అందుగుల ఫ్రాన్సిస్ ఈ హాస్టల్ స్థలములోనే కొత్త హాస్టల్ నిర్మాణం కోసం ఉద్యమిస్తామని ఐటిడిఏ అధికారులను, ప్రజాప్రతినిధులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు బి. అమూల్య, డి.నాగేంద్ర, ఎం. యువరాజ్, వి. నరేంద్ర, కె.నాని, కె.సతీష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# మహా సుదర్శన యాగం ప్రతి ఒక్కరు దర్శించుకోవాలి

## జిల్లా జనసేన అధికార ప్రతినిధి- రవికుమార్



ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

కొచ్చర్లకోట నరసింహం గురూజీ నిర్వహించే మా మహా సుదర్శన యాగం ప్రతి ఒక్కరు దర్శించుకోవాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి గడ్డమడుగుల రవికుమార్ అన్నారు. ఐఏఎస్ జగన్నాథ పురములో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్వామీజీ ఆధ్వర్యంలో ఎంతోమంది భక్తులు ప్రముఖులు రాష్ట్రాలలో గురూజీ భక్తులు ఇతర రాష్ట్రాల నుంచి కూడా రేపు శివరాత్రి సందర్భంగా రేపు సాయంత్రం ఏడు గంటలకి యాగశాల ప్రవేశం మహా సుదర్శన హోమం రంగ రంగ వైభవంగ నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ఎమ్మెల్యేలు ప్రముఖ రాజకీయ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని శివరాత్రి సందర్భంగా అందరూ దర్శించుకుని శివుని యొక్క అనుగ్రహం పొందాలని నరసింహం గురూజీ భక్తులను కోరడమైనది. కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జి రవికుమార్ త్రాత యుగంలో జరిగే హోమానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఈ కార్యక్రమాలు అందరూ పాల్గొని ఆ శివుని అనుగ్రహం పొందాలని ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆయన కోరుకున్నారు.

# బలివే భక్తుల కోసం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ఆధ్వర్యంలో భారీగా జరుగుతున్న ఏర్పాట్లు




ప్రజాభూమి ప్రతినిధి - పెదవేగి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే బలివే క్షేత్రానికి మెరుగైన రహదారుల నిర్మాణంతోపాటు, 2019లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో ఎమ్మెల్యే అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వ జీవోను విడుదల అయ్యేలా కృషి చేసి బలివే బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టగా, నేడు తిరిగి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో బలివే బ్రిడ్జిని సైతం పూర్తి చేసి నూతన ఘాట్లను సైతం నిర్మించి బలివే ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బలివే క్షేత్రానికి విచ్చేసిన భక్తులకు అల్పాహారం, చంటి పిల్లలకు పాలు అందించేలా ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.అలాగే మరోవైపు దాదాపు 25వేల మంది భక్తులకు చెరకు రసం అందించేందుకు దెందులూరుఎమ్మెల్యే ఆధ్వర్యంలో మరో ప్రత్యేక ఏర్పాట్లు - ఇప్పటికే 12 టన్నుల చెరకు తరలింపు - నిమ్మ రసంతో కూడిన చెరకు రసాన్ని తీసి వాటిని భారీ టిన్నుల్లో ఐస్ డ్రమ్ముల మధ్య సిద్ధం చేస్తునారు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం తెల్లవారుజాము నుంచే బలివేక్షేత్రం వద్దకు చేరుకొని స్వామివారిని దర్శించుకుని స్వయంగా అక్కడే ఉండి ఏర్పాట్లను, భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించనున్న దెందులూరు ఎమ్మెల్యే బలివే మహాశివరాత్రి ఏర్పాటులల్లో ముమ్మరంగా భాగస్వామ్యం అవుతున్న కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ నాగరాణి



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పంచారామ క్షేత్రం అయిన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారిని జిల్లా కలెక్టర్ సిహెచ్ నాగరాణి శనివారం దర్శించుకున్నారు. ఆమెకు దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మీసాల రామచంద్రరావు, ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం జిల్లా కలెక్టర్కు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. అంతకు ముందు శివదేవుని చిక్కాల శివాలయం, పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ దాసిరాజు, డి. ఎస్. పి శ్రీవేద, సిఐ కే రజిని కుమార్ పాల్గొన్నారు.

# మోసపూరిత బడ్జెట్ : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్



ప్రజాభూమి - ఏలూరు

ప్రజలను మభ్యపెట్టేదిగా, మోసపూరితంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. రెవిన్యూ లోటు, ద్రవ్య లోటును ఆస్తులు విక్రయించడం ద్వారా,లేదా అప్పుల ద్వారా పూడుస్తారా? లేక ప్రజలపై భారాలు వేస్తారా? అనేది బడ్జెట్‌లో స్పష్టత ఇవ్వలేదన్నారు. విద్యా,వైద్య రంగాలలో కేటాయింపులు నామ మాత్రంగా ఉన్నాయన్నారు.వ్యవసాయ రంగానికి కేటాయింపులు అరకొరగా ఉన్నాయన్నారు. తెలుగు ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్ట్, ముఖ్యమంత్రి చంద్రబాబు మానస పుత్రిక అమరావతి ఈ కేటాయింపులు పూర్తిస్థాయిలో లేవన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.6 వేల కోట్లు కేటాయించామని చెప్తున్నారు కానీ, దీనిలో నిర్వాసితులకు ఎంత పరిహారం చెల్లిస్తారో, ప్రాజెక్టు నిర్మాణానికి ఎంత వెచ్చిస్తారో స్పష్టత లేదన్నారు. 2027 పుష్కరాల నాటికి ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నారని రూ.6 వేలకోట్లతో ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.9 వేల కోట్లు కేటాయించారని వీటిని ప్రాధాన్యత క్రమంలో ఏ ప్రాజెక్టుకు ఎంత అనేది స్పష్టత లేదన్నారు. అమరావతి రాజధానికి రూ. లక్ష కోట్లు కావాలని చంద్రబాబు పదేపదే చెబుతారని, బడ్జెట్లో 6 వేల కోట్ల కేటాయింపుతో అమరావతి నిర్మాణం ఏ విధంగా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం బడ్జెట్లో టోకరా వేసిందని,నిరుద్యోగ భృతికి పైసా కూడా కేటాయించలేదన్నారు.ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామని బడ్జెట్లో నిధులు కేటాయించకుండా కూటమి తర్వాత మోసం చేసిందని విమర్శించారు. వ్యవసాయ రంగంలో అరకొర కేటాయింపులతో అన్నదాతను మోసం చేస్తున్నారన్నారు.ధరల స్థిరీకరణకు నామమాత్రపులు కేటాయింపులు జరిగాయన్నారు. బడ్జెట్ ఆద్యంతం ఆత్మస్తుతి పరనిందాగా నడిచిందని తెలిపారు. పేదలకు మేలు చేకూర్చలేని బడ్జెట్ ఇది అని వ్యాఖ్యానించారు.

# తాడువాయి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు : ఏఎస్పీ సుస్మిత



ప్రజా భూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

స్థానిక శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 15 నుండి ప్రారంభం కానున్న మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను ఏలూరు జిల్లా ఏఎస్పీ సుస్మిత శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల దృష్ట్యా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం సీఐ సుభాష్, స్థానిక ఎస్సైలు మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ భజన గురువు వెంకట నారాయణ దాసు 126 వ జయంతి ఉత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

ప్రముఖ భజన గురువు, కవి, పండితులు, తాళ్ళపూడి గ్రామ ద్వితీయ సర్పంచ్ స్వర్గీయ పులపర్తి వెంకట నారాయణ దాస్ 126 వ జయంతి ఉత్సవాలను శ్రీ ఉమామహేశ్వర బాల భక్త భజన సమాజం వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తాళ్ళపూడి పుష్కర ఘాట్ వద్ద ఉన్న వెంకట నారాయణ దాస్ మందిర ప్రాగాణము లో శనివారం ఉదయం 8 గంటలకు దాసు వారసులైన పులపర్తి శేఖర్ కుటుంబ సభ్యులు మరియు భజన బృందాలు దాసు విగ్రహానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి జయంతి ఉత్సవాలు ప్రారంభించారు. టిటిడి ఉపన్యాసకులు బ్రహ్మశ్రీ పరస రాధాకృష్ణ మాట్లాడుతూ తాళ్ళపూడిలో సాధారణ టైలర్ గా తన వృత్తిని నమ్ముకుని నిరాడంబరంగా, నిస్వార్థంగా జీవించే వెంకట నారాయణ దాసుకు ఆరోజుల్లో గ్రామ పెద్ద హోదా ఇచ్చారన్నారు. సర్పంచ్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకొని ఆయన పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారన్నారు. మొదట్లో ఆయన పేరు వెంకట నారాయణగా ఉండేదని కాలక్రమంలో దాసు అనే గౌరవ పదం చేరింది. దాసు గారుగా ఆయన ఎంతో ఖ్యాతిగాంచారన్నారు. ఆయన స్వతహాగా కవి. అనేక భజన పాటలు, కీర్తనలు రచించారని. అవి దాసుగారి కీర్తనలు గా ప్రాచుర్యం పొందాయని. ఎంతో మందికి భజనలు నేర్పి తొలి భజన గురువు పేరు పొందారన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుండి రాత్రి వరకు వివిధ భజన బృందాలవారిచే హరినామ సంకీర్తన నిర్వహించారు.

# సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి కూడా రాష్ట్ర బడ్జెట్‌లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం శుభ పరిణామం

## సౌత్ సెంట్రల్ రైల్వే యూజర్స్ కమిటీ సభ్యులు జక్కంపూడి కుమార్



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి రాష్ట్ర బడ్జెట్ లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం మంచి పరిణామం అని సౌత్ సెంట్రల్ రైల్వే యూజర్స్ కమిటీ సభ్యులు జక్కంపూడి కుమార్ అన్నారు. బడ్జెట్ పై ఆయన మాట్లాడారు. ముఖ్యంగా రైతులు నిమిత్తం అన్నదాత సుఖీభవకి 6,600 కోట్లు, అలాగే మహిళా శిశు సంక్షేమానికి 4,581 కోట్లు, పాఠశాల విద్యకు 32,308 కోట్లు, ఉన్నత విద్యకు 2,566 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు 9,906 కోట్లు, మన పోలవారానికి 6,105 కోట్లు, నిధులు కేటాయించడం జరిగినది. ఈ కేటాయించిన నిధులు సక్రమంగా ఖర్చు పెట్టగలిగితే 2027-28 నాటికి రాష్ట్రం మంచి ప్రగతి పదములో నిలుస్తుంది. జక్కంపూడి కుమార్ తెలిపారు.

# కుష్టు వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి : మంత్రి సుభాష్ తండ్రి సత్యం



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

స్పర్శ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం సువార్త పేట లెప్రసీ కాలనీ నందు డీపీఎంఒ మాధవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, జిల్లా కుష్టు నివారణ అధికారిణి డాక్టర్ భరత లక్ష్మి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగావీరు మాట్లాడుతూ కుష్టువ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవలసిన చర్యలు నిర్మూలించడంలో సిబ్బంది చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో దాతలు వాసంశెట్టి సత్యం, డాక్టర్ భరతలక్ష్మి,సాపిరెడ్డి దొరబాబు, బక్కి రవీంద్ర, బత్తుల కోటేశ్వర రావు, భీమేశ్వర డెంటల్ హాస్పిటల్ అధినేత డాక్టర్. క్రాంతి కుమార్ తదితరుల సౌజన్యం దుప్పట్లు, చీరలు, పంచెలు టవల్స్ పండ్లు రొట్టెలు మొదలగునవి పంపిణీ చేసారు. అలాగే పాదరక్షలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, గొల్లపల్లి కృష్ణ, పళ్ళ రామకృష్ణ, జాస్తి విజయ లక్ష్మి, బ్రైట్ ఫ్యూచర్ ఇండియా ఆర్గనైజర్ రంగ నాయకులు, డి.కృష్ణారావు ఆరోగ్య సిబ్బంది, సూర్యారావు, రుద్రరాజు పాల్గొన్నారు.

# వేగవరంలో ఘోర ప్రమాదం: నిర్మాణంలో ఉన్న స్కూల్ బిల్డింగ్ స్లాబ్ కుప్పకూలింది!



ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

అతిపెద్ద స్కూల్ కాంప్లెక్స్‌కు స్లాబుల్ వేస్తూఉండగా ఒక్క సారిగా కుప్పకూలిపోయింది. పలువురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను హుటాహుటిన స్థానిక వైద్య శాలకు తరలించారు. వేగవరం (జంగారెడ్డి గూడెం మండలం, ఏలూరు జిల్లా) జంగారెడ్డి గూడెం మండలం వేగవరంలో నిర్మాణంలో ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీస్) భవనానికి సంబంధించి స్లాబ్ వేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో సుమారు 15 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. స్లాబ్ కింద చిక్కుకున్న కూలీలను స్థానికులు, తోటి కార్మికులు అతికష్టమ్మీద బయటకు తీశారు. గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు చెప్పారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

ఆదివారం 15 ఫిబ్రవరి 2025


## సేవాఘడ్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలలో పటిష్ట చర్యలు చేపట్టండి

**-ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశాలు**

**సేవాఘడ్ ప్రాంతాన్ని పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులు, సిబ్బందికి ఏమి చేయాలో ఏమి చేయకూడదో దిశానిర్దేశం**

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



గుత్తి మండలం సేవాఘడ్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలలో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. ఈనెల 15 వ తేదీన జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆయన శనివారం సేవాఘడ్ ను సందర్శించి అక్కడి ఏర్పాట్లు, బందోబస్తును సమీక్షించారు. ఈ వేడుకలకు వివిధ రాష్ట్రాల నుండీ భారీగా ప్రజలు ప్రముఖులు



విచ్చేస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వేడుకలలో పోలీసు అధికారులు, సిబ్బంది ఏమి చేయాలో ఏమి చేయకూడదో దిశానిర్దేశం చేశారు. సిసి కెమెరాలు, డ్రోన్ల పర్యవేక్షణ పక్కాగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ కు అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, పలువురు సి.ఐ లు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ఆలూరు సాంబ శివారెడ్డి పుట్టినరోజు వేడుకలు


ప్రజాభూమి, పుట్లూరు.



వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పుట్టినరోజు పురస్కరించుకొని అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రి దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గార్లదిన్నె మండల వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రికి వచ్చిన రోగులు, వారి బంధువులు మరియు అవసరమైన వారికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ, ప్రజాసేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆలూరు సాంబశివారెడ్డి రాజకీయాల్లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు భాస్కర్ రెడ్డి, నరసింహ రెడ్డి, రంగారెడ్డి, నాగలింగా రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నితిన్ రెడ్డి, సుధీర్ రెడ్డి ,రాము, వినోద్, అభిమానులు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ మాఫియాని అరి కట్టండి - సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య.

ప్రజాభూమి, పుట్లూరు.



రాష్ట్ర సిపిఐ పార్టీ పిలుపు మేరకు పుట్లూరు మండల కేంద్రం లోని ఎంపీడీవో ఆఫీస్ వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి డి పెద్దయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న మెడికల్ మాఫియా ప్రజలు జీవించే హక్కు పై పరోక్ష దాడి కొనసాగిస్తుంది, నాణ్యత లేని బోగస్ మందులు విచ్చలవిడిగా మార్కెట్లో ప్రవేశించి వేలాదిమంది ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతున్నాయి. ఇది కేవలం వైద్యరంగ సమస్య మాత్రమే కాదు. ఇది ప్రజల ప్రాణాలపై జరుగుతున్న వ్యవస్థీకృత దోపిడి, ఫార్మా స్యూటికల్ కంపెనీల అధిక లాభాల ఆశ, కార్పొరేట్ ఆసుపత్రుల వ్యాపార ధోరణి, పరీక్షల పేరుతో ల్యాబ్ సెంటర్లో భారీగా దందా కలిసి ప్రజలను ఆర్థికంగా శారీరకంగా దోచుకుంటున్నాయి. ఔషధాలు అన్ని కలిసి సాధారణ కుటుంబాలపై తీవ్ర ప్రభావం గా మారాయి. ఈ ప్రభుత్వం ఈ పరిస్థితిని అరికట్టడంలో ఘోర వైఫల్యం చెందుతుంది. డ్రగ్స్ కంట్రోలర్ వ్యవస్థ బలహీనత, పరివేక్షణలోపాలు బాధ్యులపై కఠిన చర్యలు లోపం, ఇవి మెడికల్ మాఫియా ప్రోత్సహం కల్పిస్తున్నాయి. ఇది ప్రభుత్వం అరికట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

ప్రధాన డిమాండ్లు:-

1), బోగస్ మరియు నాణ్యత లేని మందులపై రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక దాడులు నిర్వహించాలి,
2) డ్రగ్స్ కంట్రోల్ వ్యవస్థను బలోపేతం చేసి బాధ్యులపై కఠిన శిక్షలు విధించాలి,
3) కార్పొరేట్ ఆసుపత్రి దందాపై స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి,
3) ల్యాబ్ సెంటర్లో టెస్టులు ధరల నియంత్రణ మరియు పారి దర్శి తను తప్పనిసరిగా చేయాల నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి, బాలు, ఓబుళపతి, పెద్దన్న, నారాయణ, సూరి, నగేష్, రంగనాయకులు, నాగరాజు, అంజి, పుట్లూరు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వీధిలైట్లు ఏర్పాటు

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని గాంధీనగర్ నుంచి కొత్తపేట వెళ్లే రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వీధిలైట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం 36వ జనసేన పార్టీ వార్డు ఇన్చార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి కొత్తగా 12 వీధిలైట్లను, పోతుకుంట రైల్వే అండర్ బ్రిడ్జి 4 వీధిలైట్లను ఏర్పాటు చేశారు. వీధిలైట్లు లేక రాత్రి వేళలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతానికి చేరుకొని నూతన వీధిలైట్లను ఏర్పాటు చేశారు. అనంతరం వార్డు ప్రజలందరూ చిలకం మధుసూదన్ రెడ్డి, కోటిరెడ్డి రాజారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు భైరవ, పి. రవి, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ స్థితిగతులు మార్చేలా రాష్ట్ర బడ్జెట్ ఉంది

- వ్యవసాయానికి, గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట వేశారు
- బడ్జెట్ పై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన
- ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రిని కలిసిన సునీత
- బడ్జెట్ కేటాయింపులపై కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సునీత





ప్రజా భూమి, ధర్మవరం

రాయలసీమ స్థితిగతులు మార్చే విధంగా ఏపీ బడ్జెట్ ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆమె హర్షం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్రంలోని మహిళా ఎమ్మెల్యేలతో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను కలిశారు.బడ్జెట్‌లో పలు రంగాలకు కేటాయింపులపై ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయింపుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీని వలన అనంతపురం జిల్లాకు అత్యధికంగా మేలు చేకూరే అవకాశం ఉందన్నారు. జిల్లాలో హార్టికల్చర్ పంటలుఎక్కువగా సాగవుతున్నాయని.. ఇలాంటి పరిస్థితుల్లో ఈ కేటాయింపుల ద్వారా రైతులకు పెద్ద ఎత్తున మేలుజరిగే అవకాశం ఉందన్నారు. ఇక్కడి నుంచి ఎగుమతులు, పండ్ల ఆధారిత పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉందన్నారు. మరోవైపు వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం కూడా మంచి పరిణామం అన్నారు. దీని ద్వారా వ్యవసాయాభివృద్ధికి దోహదంకానుందన్నారు.పంచాయతీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు కేటాయింపుల వలన గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట వేసినట్టైందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందన్నారు.జల వనరుల శాఖకు రూ.18,224 కోట్లు కేటాయించడం వలన ప్రధాన ప్రాజెక్టులు దాదాపు పూర్తి చేసే పరిస్థితి ఉందన్నారు. గృహ నిర్మాణ శాఖకు రూ.6357 కోట్లు కేటాయింపుతో ఈ ఏడాది ఇళ్ల నిర్మాణాలు వేగవంతగా సాగుతాయన్నారు. జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు కేటాయింపుల వలన రాప్తాడు నియోజకవర్గం వంటి ప్రాంతాల్లో జరుగుతున్న పనులు పూర్తవుతాయన్నారు. మరోవైపు సంక్షేమ పథకాలకు ఎక్కడా తగ్గకుండా అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయింపులు జరిగాయని.. మొత్తంగా ఇది ప్రజారంజక బడ్జెట్ అని ఎమ్మెల్యే సునీత అన్నారు...

# దామోదరం సంజీవయ్య ఆదర్శనీయులు

- ఘనంగా ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి మహోత్సవం
- కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, డిఆర్ఓ ఏ.మలోల, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, కార్పొరేషన్ డైరెక్టర్లు

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి మహోత్సవం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, డిఆర్ఓ ఏ.మలోల, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, పద్మశాల వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ పి.లక్ష్మీ నరసింహులు, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పవన్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామ్మోహన్ రెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఎ.బాలకొండయ్య, ఆయా శాఖల



జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా దామోదరం సంజీవయ్య చిత్రపటానికి జెసి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు, డిఆర్ఓ, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి మహోత్సవం కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. దామోదరం సంజీవయ్య రాష్టానికి రెండవ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రి అని అన్నారు. 1920లో కుల వివక్ష ఎక్కువగా ఉండేదని, వారు ఆనాడు పడిన కష్టాలను మాటల్లో చెప్పుకోలేమని, మన హక్కులు మనం కాపాడుకోవాలని, పేద కుటుంబంలో ఆయన జన్మించి ఎన్నో పదవులు చేపట్టారని, దామోదరం సంజీవయ్య గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు. దామోదరం సంజీవయ్య ఆదర్శనీయులు అని అన్నారు. విద్యార్థులకు చదువు ఎంతో అవసరం.. కష్టపడి చదవాలి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి మహోత్సవం నిర్వహించడం జరుగుతోందని, ఇది సంతోషించదగ్గ విషయమన్నారు. ఒక పేద కుటుంబ నుండి వచ్చిన గొప్ప వ్యక్తి దామోదరం సంజీవయ్య అని, ఆయన ఎన్నో కష్టాలు, అవమానాలు పడ్డారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారన్నారు. ఎన్నో గొప్ప పదవులు అలంకరించారన్నారు. దామోదరం సంజీవయ్య ఆదర్శనీయులు అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి ఉన్నత పదవులు అలంకరించాలని, ప్రభుత్వం ఎన్నో ప్రజాహిత, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య అడుగు జాడల్లో మనమందరం నడవాలన్నారు. ఈరోజు సమాజంలో అనేక అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ నిజాయితీ, కృషి, పట్టుదలతో గొప్పవారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు దాస్, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ బలోపేతంపై చర్చ

ప్రజాభూమి, పుట్లూరు.



శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నీ ఏ విధంగా బలోపేతం చేయాలని చర్చించడం జరిగినది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు తీసుకొచ్చి గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారు. వాటిలో కొన్ని విశ్వకర్మ యోజన ఈ పథకం ద్వారా 18 రకాల చేతి వృత్తుల వారికి శిక్షణ మరియు చేయూతనిచ్చి వారి అభివృద్ధికి ఈ పథకం ఉపయోగపడుతుంది. ముద్ర లోన్ ఈ పథకం ద్వారా వ్యాపారాన్ని బట్టి బ్యాంకు లోన్ ఇవ్వడం జరుగుతుంది. ఇలా ఏవారైనా వ్యాపారం బట్టి బ్యాంకులో ముద్ర లోన్ తీసుకోవచ్చు. జల్జీవన్ మిషన్ ఈ పథకం కింద ప్రతి ఇంటికి మంచి కుళాయి నీరు ఇవ్వాలని ప్రధాన మంత్రి గారి ఉద్దేశ్యం మరియు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ప్రతి పెద వారికి ఇల్లు ఇవ్వాలని ఉద్దేశం మరియు కిసాన్ సామాన్ నిధి ఈ పథకం కింద ప్రతి రైతుకు 6000 ఆర్థిక సాయం చేయాలనేదే ముఖ్య ఉద్దేశం వి బి జి ఆర్ ఏ ఎం జి ఈ పథకం కింద ప్రతి ప్రతి కూలికి పని దినాలు 120 రోజులు పెరగడం మరియు కూలీ రోజుకు 300 రూపాయలు వచ్చే అవకాశం ఉన్నది. ఈ పథకము వలన రైతు కూలీలకు చాలా ఉపయోగం ఉన్నది. గ్రామీణ సడక్ యోజన ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం గ్రామీణ రోడ్లు నిర్మించడం జరుగుతున్నది. డిజిటల్ ఇండియా,స్కిల్ ఇండియా వంటి అంశాలతో దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారు.జన్ ధన్ యోజన ఈ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి అకౌంట్ ఓపెన్ చేయడం కాశ్మీర్ భూభాగంలో 360 ఆర్టికల్ రద్దు చేసి కాశ్మీర్ భూభాగాన్ని ఇండియాలో చేర్చడం ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే ప్రధానమంత్రి ఉండేలా చేయడం,అయోధ్యలో రామాలయ నిర్మాణం ఇలా ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. ఈ పథకాలన్నింటినీ మన పార్టీ నాయకులు అధికారంలో లేని రాష్ట్రాలలో చాలా మంది ప్రజలకు అవగాహన లేదు. అవగాహన కల్పించాలి అంటే ప్రతి మండల కేంద్రంలో, కేంద్ర ప్రభుత్వ హెల్ప్ కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని,ఈ సెంటర్ లో కేంద్ర ప్రభుత్వ పథకాలు అన్ని అప్లై చేయాలని, తెలియని వారికి మన పార్టీ నాయకులు తెలియజేసి పార్టీని బలోపేతం చేయాలని నా యొక్క ఆలోచన.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజశేఖర్, చంద్ర రామ్మోహన్, మధుసూదన్ రెడ్డి, రామ్ రెడ్డి నరసింహారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


## రేపటి ఛలో విజయవాడను విజయవంతం చేయండి

**-హామీలు అమలు చేసే వరకు ఆందోళనలు**

**-యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సార్వత్రిక ఎన్నికల సమయంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి డిమాండ్ చేశారు.




శనివారం హిందూపురం జోన్ నాయకుల యూటిఎఫ్ సమావేశం ప్రాంతీయ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 12వ పిఆర్సీ 2023 జూలై నుండి అమలు కావాల్సి ఉండగా ఇప్పటివరకు కనీసం పిఆర్సీ కమిషన్ ను కూడా నియమించకపోవడం శోచనీయమన్నారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని దుయ్యబట్టారు. పిఆర్సీ కమిషన్ వెంటనే నియమించాలని, 29% ఐఆర్ ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పెండింగ్ డిఏలను చెల్లించాలని, మెమో 57ను అమలు చేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల, కార్మికుల ఆర్థిక ప్రయోజనాలకోసం 17న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న చలో విజయవాడ రణభేరి 2.0 కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, రామకృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు జిహెచ్ బాబు, జిల్లా కార్యదర్శి చెన్నకేశవులు, రాష్ట్ర కౌన్సిలర్ మహంతేశ్వర సీనియర్ నాయకులు నారాయణస్వామి, హిందూపురం జోన్ నాయకులు రంగనాథ్, ముత్యాలప్ప, అనిల్, చిత్రా సురేష్ , క్షీర లింగేశ్వర, శ్రీనివాసులు , సురేష్ కుమార్, కెఆర్ విజయ్ శేఖర్, సురేష్ కుమార్, కేశవ ప్రసాద్, అశ్వత్తప్ప, సోమశేఖర్,జనార్ధన్,రమేష్ పాల్గొన్నారు.

## మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

**-ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మద్యం అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా ఉంచి అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు ఎక్సైజ్, ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ పి. నాగమద్దయ్య, ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ హనుమంతురావు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులను, మద్యం అక్రమ రవాణా కేసులలో పట్టుబడిన వాహనాలు త్వరగా క్లియర్ చేయాలని సీఐ లక్ష్మీ దుర్గయ్యను ఆదేశించారు. కల్లు దుకాణాల నుండి కల్లు శాంపిల్స్ సేకరించి చిత్తూరు కెమికల్ ల్యాబ్‌కు పంపించాలని, కల్తీ కల్లు అరికట్టేలా కల్లు అమ్మకదారులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. కల్తీ కల్లు విక్రయ దారులపై పిడి యాక్ట్ నమోదు చేయాలని, కర్ణాటక రాష్ట్ర మద్యం అక్రమ రవాణా దారులపై కేసులు నమోదు చేసి, పాత ముద్దాయిలు, అనుమానితులను బైండోవర్ చేయాలని పేర్కొన్నారు. రెండు అంతకుమించి ఒక వ్యక్తి మీద కేసులు నమోదైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు. ఎక్కువ కేసులు కలిగిన వ్యక్తుల జిల్లా బహిష్కరణకు చర్యలు చేపట్టాలని సూచించారు. పరారైన ముద్దాయిలను త్వరితగతిన అరెస్టు చేయాలని, ఇతర రాష్ట్ర మద్యంపై గట్టి నిఘా ఉంచి కేసులు నమోదు చేయాలన్నారు. మద్యం దుకాణము నందు మద్యం ఎం.ఆర్.పి ధరలకు అమ్మాలని, బెల్టు దుకాణాలు మీద కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. మహా శివరాత్రి పండుగ సందర్భంగా అదనపు బలగాలతో గస్తీ నిర్వహించాలని పేర్కొన్నారు. కాగా హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఎక్సైజ్ సూపరింటెండెంట్ గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో వాహనాలు వేలం నిర్వహించారు. ఇందులో 39 వాహనాలకు వేలంపాటలు నిర్వహించగా 36 వాహనాలను వేలంపాటలో దక్కించుకున్నారు. తద్వారా ప్రభుత్వానికి రూ.2.40 లక్షల ఆదాయం చేకూరింది. అనంతరం వివిధ కేసులలో పట్టుబడిన ఇతర రాష్ట్రాల 104 మద్యం కేసులు, 569 లీటర్ల కర్ణాటక మద్యాన్ని ఉన్నతాధికారుల సమక్షంలో ధ్వంసం చేసినట్లు సీఐ లక్ష్మీ దుర్గయ్య వివరించారు.

# పుల్వామా దాడి ప్రతి భారతీయుడి గుండెల్లో ఒక చెరగని గాయంలా నిలిచిపోయింది

## పుల్వామా దాడికి అమరులైన జవాన్లకు నివాళులర్పిద్దాం

## దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్



ప్రజాభూమి,పులివెందుల
దేశాన్ని కాపాడే జవాన్లు మనకు అసలైన రక్షకులు అని, వారు సరిహద్దుల్లో నిలబడి పోరాడుతుంటేనే మనం ఇళ్లలో ప్రశాంతంగా జీవించగలుగుతున్నాం అని, అలాంటి వీరజవాన్లను లక్ష్యంగా చేసుకుని జరిగిన పుల్వామా ఉగ్రదాడి దేశాన్ని తీవ్రంగా కుదిపేసింది అని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ పుల్వామా దాడిలో 40 మంది జవాన్లు అమరులయ్యారు.వారి త్యాగం దేశభక్తికి శాశ్వత ప్రతీకగా నిలిచింది అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో సైనిక బలగాలే లక్ష్యంగా ఉగ్రవా దులు తరచూ దాడులకు పాల్పడుతూ ఉండడం దారుణం అన్నారు. అయితే, దేశాన్ని ఒక్కసారిగా కుదిపేసిన ఘోర ఘటనగా 2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా ఉగ్రదాడి చరిత్రలో నిలిచిపో యింది అన్నారు. ఈ దాడిలో 40 మంది సీఆర్‌పీ ఎఫ్ జవాన్లు వీరమరణం పొందడం జరిగిందన్నా రు.పుల్వామా జిల్లాలోని ఓ మలుపు వద్ద సైనిక కాన్వాయ్ వెళ్తున్న సమయంలో, పేలుడు పదార్థా లతో నింపిన వాహనాన్ని వేగంగా తీసుకొచ్చిన ఓ ఉగ్రవాది కాన్వాయ్‌లోకి దూసుకెళ్లి తనను తానే పేల్చుకున్నాడు అన్నారు. ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించి సైనిక వాహనం దగ్ధమైంది అన్నారు.ఈ ఉగ్రఘాతుకానికి పాక్‌కు చెందిన ఉగ్రవాద సంస్థలే కారణమని అధికారులు వెల్లడిం చడం జరిగిందన్నారు.ఈ దాడి తర్వాత దేశవ్యా ప్తంగా ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది అన్నారు. వీరజవాన్ల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ యావత్ భారతదేశం శోకసంద్రంలో మునిగిపోయింది అన్నారు.పుల్వామా దాడి నేటికీ ప్రతి భారతీయుడి గుండెల్లో ఓ చెరిగిపోని గాయంలా నిలిచిపోయింది అన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన ఆ వీరసైనికుల త్యాగం ఎప్పటికీ మరువలేనిది అన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీ



ప్రజాభూమి పోరుమామిళ్ల :
ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాల్లో భాగంగా పోరుమామిళ్ల పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల నందు, హైస్కూల్ విద్యార్థులకు ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రపై శివాజీ స్ఫూర్తి సమితి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ నిర్వహించారు. పోరుమామిళ్ల పట్టణంలోని వివిధ స్కూల్స్ నుండి 130 మంది విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. పరీక్ష అనంతరం విద్యార్థులు పుల్వామా దాడి లో అమరులైన జవాలను గుర్తు చేసుకుంటూ వారికి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.19వ తేదీ గురువారం జరగబోయే ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి ఉత్సవాల, కార్యక్రమంలో ఈ వ్యాస రచన పోటీలో ఉత్తమ విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ఇవ్వబడతాయని నిర్వాహకులు, గాయకవాడ సుబ్బు జి , బెల్లంకొండ ఫణి రావు ఉండేల శ్రీనివాసులు రెడ్డి, నాగేంద్ర, శ్రీనివాసులు రెడ్డి, గాయక వాడ వంశి, సెట్టెం సాయి, తెలియజేశారు.

# ఊడవగండ్లలో శశికాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు సందడి



ప్రజా భూమి తొండూరు:
జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డి.వి. శశికాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన స్వగ్రామమైన ఊడవగండ్ల గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.వి. శశికాంత్‌రెడ్డి స్వయంగా పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల శుభాకాంక్షలను స్వీకరించారు. వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించారు. పార్టీ పట్ల విశ్వాసంతో పాటు, నాయకుడిపై అభిమానంతో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు యువకులు, మహిళలు పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహంగా మార్చారు.

# సీమలో హార్టికల్చర్ అభివృద్ధికి 30 వేల కోట్లు

ప్రజాభూమి, ఒంటిమిట్ట:
మూడు లక్షల 32వేల కోట్ల రూపాయలను వార్షిక బడ్జెట్ గా కేటాయించడం ద్వారా తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యయంగా చిర స్థాయిగా నిలిచిపోతుందని రాష్ట్ర కల్లుగీత మాజీ డైరెక్టర్ మండల టిడిపి సీనియర్ నాయకుడు కొమరా వెంకట నరసయ్య అన్నారు. శనివారం ఒంటిమిట్టలో విలేకరులతో మాట్లాడుతూ, రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేసి తద్వారా సీమ జిల్లాల్లో హార్టికల్చర్ పంటలకు ఇతోదిక తోడ్పాటు అందించడం ద్వారా లక్షలాదిమంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. టిడిపి మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు 30 వేల కోట్ల నిధులను ఈ బడ్జెట్లో కేటాయించడం చంద్రబాబు నాయుడు దార్శనికతకు ఒక నిదర్శనం అన్నారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఇంత పెద్ద మొత్తాన్ని ఎప్పుడు కేటాయించలేదని, భారత దేశ చరిత్రలో హార్టికల్చర్ కోసం ఇంత పెద్ద ఎత్తున బడ్జెట్లో నిధులు కేటాయించడం చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానికే ఒక సువర్ణ అధ్యాయంగా నిలుస్తుందన్నారు. అలాగే హంద్రీనీవా పథకాన్ని పూర్తిచేసి పూర్తి చేసి కుప్పం వరకు నీరందించి సీమ జిల్లాల్లో హార్టికల్చర్ అభివృద్ధికి కృత నిశ్చయంతో ఒక దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించడం ఈ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించడం టిడిపి ప్రభుత్వ విజయంగా ఆయన అభివర్ణించారు. రాబోయే కొద్ది కాలంలో హంద్రీనీవా పథకాన్ని పూర్తి చేసి సీమ జిల్లాల్లో కరువు అనేది కనిపించకుండా చేయాలనే ఒక దృడ నిశ్చయంతో ఈ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన కొనియాడారు. సీమ జిల్లాలకు తామేదో వరగబెట్టినామంటూ వైసీపీ నాయకులు చేస్తున్న బూటక ప్రచారాన్ని ప్రజలు ఎప్పుడో నమ్మడం మానేశారని వెంకట నరసయ్య విమర్శించారు.



# మెడికల్ మాఫియాను అరికట్టాలి - ప్రజల ఆరోగ్యంతో ఆటలాడితే సహించం

## సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య
రాయచోటి ప్రజల ఆరోగ్యాన్ని లాభాల కోసం బలిచేస్తున్న మెడికల్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ఔషధ కంపెనీలు కుమ్మక్కై అనవసర పరీక్షలు, అధిక బిల్లులు, అవసరం లేని శస్త్రచికిత్సలతో ప్రజలను దోచుకుంటున్నాయి. ఇది ఘోరమైన నేరం. ప్రభుత్వ ఆస్పత్రులను నిర్లక్ష్యం చేసి, ప్రైవేట్ వైద్య రంగానికి అనుకూల విధానాలు అమలు చేయడమే ఈ మాఫియా పెరుగుదలకు కారణం. ఆరోగ్యం ప్రజల మౌలిక హక్కు; దాన్ని వ్యాపారంగా మార్చడాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తోంది.కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ప్రైవేట్ ఆస్పత్రులు-- ల్యాబ్‌లపై కఠిన నియంత్రణలు అమలు చేయాలి. వైద్య సేవలు, మందుల ధరలకు స్పష్టమైన ధర నియంత్రణ తీసుకురావాలి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతులు, వైద్య సిబ్బంది సంఖ్య పెంచాలి. మెడికల్ మాఫియాలో భాగస్వాములైన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే మాఫియాను అరికట్టే వరకు సిపిఐ పోరాటం ఆగదు. ప్రజలంతా ఐక్యంగా ఈ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జగన్ బాబు, పట్టణ నాయకులు ఆంజనేయులు, పవన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచంలోనే సంక్షేమం అభివృద్ధికి ఏపీకి ప్రత్యేక స్థానం



ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య
సంక్షేమం అభివృద్ధి విషయంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు జోడెడ్ల సవారిగా ముందుకు తీసుకెళుతున్నారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. శనివారం నాడు పెనుగొండ హజరత్ బాబా ఫక్రుద్దీన్ దర్గా యందు గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్యులు నారా లోకేష్ బాబు మంత్రివర్యులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలనలో ప్రజలు హాయిగా సంతోషంగా ఉన్నందుకు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు గాజుల ఖాదర్బాషా ఆధ్వర్యంలో జరిపినారు.ఈ సందర్భంగా గాజుల ఖాదర భాష మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా 2024 జూన్ 12న ప్రమాణ స్వీకారం చేసినప్పటినుండి నేటి వరకు కూడా చంద్రన్న చల్లని పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారని అన్నారు నూరుకు పైగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు రాష్ట్రంలో కరెంటు కోతలు లేవు ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కరే అని తెలిపారు ప్రతినెలా ఒకటవ తేదీ ఇళ్ల వద్దకు వెళ్లి వృద్ధులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు పదివేల రూపాయలుమంచంపై పడ్డవారికి 15000 రూపాయలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం 64 లక్షల మందికి పైగా పెన్షన్ అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కరే నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయులను భర్తీ చేసిన ఘనత మరియు పేదవారి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 250కు పైగా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదల పెన్నిధి అయ్యారు. రాయచోటి నియోజకవర్గంలో అన్న క్యాంటీన్లనందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా భోజనం అందిస్తున్న ఘనత కూడా మంత్రి రాంప్రసాద్ రెడ్డికి దక్కుతుంది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ అసిఫులా ఖాన్ టిడిపి సీనియర్ నాయకుడు ఆరిఫులా గుర్రాలయాకూబ్ షేక్ అతావుల్లా తదితరులు పాల్గొన్నారు.

# గోమాత మృతి

## భూమిలో భద్రంగా నిక్షిప్తం చేసిన నిర్వాహకులు



ప్రజాభూమి, సిద్దవటం:
మండల పరిధిలోని మోహద్దీన్ సాహెబ్ పల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ గోశాల ట్రస్ట్‌లో ఒక ఆవు మృతి చెందింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గోమాత, చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచింది. గోమాత మృతితో గోశాల నిర్వాహకులు మరియు భక్తులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం సదరు గోమాతకు భక్తిశ్రద్ధలతో నివాళులర్పించి, అనంతరం ఆవుల మారెమ్మ గుట్ట పైన శాస్త్రోక్తంగా దహన సంస్కారాలను పూర్తి చేశారు. గోవుల సంరక్షణలో నిరంతరం శ్రమిస్తున్న ఈ గోశాలలో గోమాత మృతి చెందడం స్థానికులను కలచివేసింది. ఈ కార్యక్రమంలో దుంపల వెంకట రమణారెడ్డి వారి కుటుంబ సభ్యులు, కాంట్రాక్టర్ కొత్తపల్లి రమణ, మామిళ్ళ శ్రీహరి, చల్లా రోశయ్య, వెంకట నరసింహ స్వామి, రేవూరి హరిప్రసాద్, గో సంరక్షకులు రేవూరి పార్వతీ,కొండమాచుపల్లి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు మహాశివరాత్రి వేడుకలు



ప్రజాభూమి, చక్రాయపేట
ఉప్పలవాండ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ముందస్తు మహాశివరాత్రి వేడుకలను చిత్రలేఖనం ద్వారా అవగాహన కల్పించారు. విధ్యార్థుల్లో ఆధ్యాత్మిక విలువలను వివిధ రకాల రూపంలో గీయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగేంద్ర కుమార్, డ్రాయింగ్ మాస్టర్ వెంకట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ - ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గారు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ రాష్ట్ర ప్రగతికి ఒక 'బ్లూప్రింట్' అని ఎమ్మెల్యే మాధవి రెడ్డి కొనియాడారు. ఈ బడ్జెట్ కేవలం గణాంకాల పుస్తకం కాదని, కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే మార్పు అని ఆమె అభివర్ణించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం దాదాపు రూ. 3,32,205 కోట్లతో భారీ బడ్జెట్‌ను రూపొందించడం హర్షించదగ్గ విషయం. ముఖ్యంగా మూలధన వ్యయం కోసం రూ. 53,915 కోట్లు కేటాయించడం రాష్ట్ర మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతోంది. కరువు పీడిత రాయలసీమ అభివృద్ధికి రూ. 30,000 కోట్లు కేటాయించడం చారిత్రాత్మకం. "రాయలసీమ ఇంటిగ్రేటెడ్ అభివృద్ధి" పేరుతో ఈ ప్రాంతాన్ని గ్లోబల్ హార్టికల్చర్ హబ్గా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. హార్టికల్చర్ సాగు విస్తీర్ణాన్ని 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు (దాదాపు 100% పెరుగుదల) పెంచడం ద్వారా సీమ రైతుల ఆదాయం రెట్టింపు కానుంది.పోలీసుల ప్రాణాలకు రక్షణగా ఇన్సూరెన్స్ సౌకర్యాలను పెంచడం జరిగింది. మన రాష్ట్రం గంజాయి లేని, డ్రగ్స్ లేని రాష్ట్రంగా మారాలి. యువత, మహిళలు ప్రశాంతంగా ఉండాలి. ఆ లక్ష్యం కోసమే పోలీస్ శాఖను బలోపేతం చేస్తున్నాం. మహిళల సంక్షేమం, శాంతిభద్రతల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలను ప్రతి ఒక్కరు స్వాగతిస్తున్నారు. ఇలాంటి బడ్జెట్‌ను విమర్శించడం వైకాపా నాయకుల అవివేకమన్నారు.

# మాధవరం-1లో వైభవంగా అమర లింగేశ్వర స్వామి వార్షికోత్సవం



ప్రజాభూమి, సిద్దవటం:
మండలంలోని మాధవరం-1 గ్రామంలో వెలసిన శ్రీ మంగళ గౌరి సమేత శ్రీ అమర లింగేశ్వర స్వామి వారి 6వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం, పాశుపత రుద్ర హోమం, గణపతి హోమం మరియు నవగ్రహ శాంతి హోమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, అమ్మవారికి పంచామృత అభిషేకాలు చేశారు. ఈ పూజా కార్యక్రమాలు మూల మూర్తుల విగ్రహాలు ఇచ్చిన దాతలు బండి శ్రీ క్రిష్ణయ్య, హరి మరియు శ్రీరాందాసు భావనారాయణ వారి కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వారి చేతుల మీదుగా పూజారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బోగా కుమార్ మాట్లాడుతూ ఆదివారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం వుంటుందని రాత్రికి అఖండ భజనలు వుంటాయన్నారు. అర్ధరాత్రి 12గంటలకు లింగోద్భవ కాల సమయంలో జల, మంత్ర, పుష్పాభిషేకం, భస్మాభిషేకం నిర్వహించనున్నాట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించు కొన్నారు.

# వివాహ వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలి

## మాజీ ముఖ్యమంత్రికి వివాహ పత్రికను అందజేసిన శ్రీరామసుబ్బయ్య, శేషసాయిలు



ప్రజాభూమి,పులివెందుల
మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో షిరిడి సాయి బాబా ఆలయ చైర్మన్ కుప్పాల శ్రీరామ సుబ్బయ్యకలసి నా కుమార్తె సాయి శరణ్య, మధు వంశీకృష్ణ వివాహ వేడుకలు ఈనెల 20వ తేదీన జరగనున్న నేపథ్యంలో వివాహ వేడుకలకు తప్ప కుండా హాజరుకావాలని శుభలేఖ అందజేసి ఆహ్వా నించారు. ఇందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వివాహ వేడుకలకు తప్పకుండా హాజరవుతానని వారికి తెలిపారు.ఈ కార్యక్రమం లో కుప్పాల శేషసాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి



ప్రజాభూమి, సిద్దవటం
భాకరాపేట సమీపంలోని 11వ పోలీస్ బెటాలియన్ నందు కమాండెంట్ కె ఆనంద రెడ్డి ఆదేశాల మేరకు 11వ పోలీస్ బెటాలియన్ లో శనివారం మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ కమాండెంట్ పి.ఎన్.డి. ప్రసాద్ సంజీవయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి శ్రద్ధాంజలి తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసిన మహనీయ నాయకుడని సామాజిక న్యాయం, సమానత్వం మరియు ప్రజాహిత పరిపాలనకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడారు. ఆయన ఆదర్శప్రాయమైన జీవితం, ఉన్నత విలువలు మరియు సేవా స్ఫూర్తి అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ పి.ఎన్.డి. ప్రసాద్, ఆర్.ఐ లు, ఆర్.యద్.ఐ లు, ఎ.ఆర్.యస్.ఐ లు మరియు యస్.సి.టి.పి.సి లు పాల్గొన్నారు.


# నిత్య పూజయ్య స్వామిని దర్శించుకున్న పలువురు నేతలు



ప్రజాభూమి, సిద్దవటం:
మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని నిత్య పూజకోనలో వెలసిన శివయ్యను శనివారం పలువురు వైసీపీ నాయకులు దర్శించుకున్నారు. వీరిలో కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్ మరియు డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి వున్నారు. స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరికి ఆలయ పూజారులు సాంప్రదాయంగా శాస్త్రోత్తంగా స్వాగతం పలికి స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం అపూర్వ ఫ్లవర్ డెకరేషన్స్ మరియు కంటా బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో అన్నప్రసాదం స్వీకరించారు ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిత్యపూజ కోనలో మహా శివరాత్రి సందర్భంగా దాదాపుగా 25సంవత్సరాలు నుండి అపూర్వ ఫ్లవర్ డెకరేషన్స్ కంటా బ్రదర్స్ వారు అన్నదానం, త్రాగునీరు ,మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మూడు రోజులపాటు వేలాదిమందికి భోజనం ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయడం వారి సేవ కార్యక్రమంలో అంకిత భావాన్నీ తెలియజేస్తుందన్నారు. లంకమల్ల అడవిలో మూడు రోజులు వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సాధారణ విషయం కాదని అది దైవ అనుగ్రహంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు వాసు, బండి శివానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో వైకాపా నాయకులు

## వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీకి చెందిన మంజుల వెంకటేశు,లక్ష్మీదేవి ల కుమారుడు బాల వెంకటేశు, మధు మౌనిక ల వివాహ వేడుకలు పట్టణంలోని పాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. వివాహ వేడుకలకు మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న వారితో కాసేపు వారు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో వ్యవసాయ కూలీలకు, పేదలకు అన్యాయం

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం




రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రధానంగా గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 8365 కోట్లు కోట్లు కేటాయించినప్పటికీ ఈ డబ్బు సగటున కుటుంబానికి 40 రోజులు పని కల్పించడానికి కూడా సరిపోదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ విమర్శించారు. రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు అన్నం పెట్టే గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయింపులు చూస్తుంటే వ్యవసాయ కూలీలను ఉపాధి హామీ పథకం నుండి బయటకు గెంటేసే ప్రయత్నం జరుగుతున్నదని ఆందోళన వెలిబుచ్చారు. ఈ పథకానికి 125 రోజులు పని దినాలు పెంచామని మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు ఘనంగా చెబుతున్నప్పటికీ పెరుగుతున్న నిత్యవసర ధరలు పరిగణలోకి తీసుకొని వేతనాలు పెంచకపోవడం దారుణం అన్నారు. అలాగే ఉపాధి నిధులతో గోకులం షెడ్లు, పశుగ్రాసం పెంపకం , గోశాలలను నిర్మిస్తామని చెప్పడం కోటి కుటుంబాలు పొట్ట కొట్టి కాంట్రాక్టర్లకు కట్టబెట్టడమే అవుతుందని జనార్ధన్ విమర్శించారు. వ్యవసాయ కార్మికులను వ్యవసాయ రంగం నుండి బయటకు నెట్టేయడానికి నూరు శాతం సబ్సిడీతో యాంత్రికరణ ప్రవేశ పెట్టడానికి భూస్వాములకు 139 కోట్లు కేటాయించారన్నారు. రానున్న ఏడాది కాలంలో ఆరు లక్షల పక్కా గృహాలు నిర్మిస్తామని చెప్పి కేటాయింపులు మాత్రం 5451 కోట్లు మాత్రమే కేటాయించారు .ఈ డబ్బుతో మూడు లక్షల ఇళ్ళు కూడా పూర్తికావని జనార్ధన్ తెలిపారు. పేద పిల్లలు చదువుకునే గురుకులాలకు, హాస్టళ్లకు కేటాయించింది కేవలం 300 కోట్లు మాత్రమే రానున్న కాలంలో పేద పిల్లలను హాస్టల్లో నుంచి బయటకు పంపే ప్రమాదం కనిపిస్తుందని తెలిపారు. వైద్య రంగాన్ని పూర్తిగా విస్మరించి మొత్తం పి పిపి విధానానికి మళ్ళించడానికి స్పష్టంగా కనిపిస్తుంది ఈ రంగానికి కేటాయించింది కేవలం 4000 కోట్లు బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రంలో రైతుల భూములను ఆదాని అంబానీ ప్రైవేటు కంపెనీలకు కట్టబట్టడానికి మాత్రం తెగ ఉత్సాహం చూపారన్నారు రైతాంగానికి కూడా తగిన కేటాయింపు లేవని ఆందోళన వెలిబుచ్చారు భవిష్యత్తులో అప్పుల మీద ఆధారపడి రాష్ట్ర ప్రభుత్వం నడిచే పరిస్థితి ఏర్పడుతుందని విమర్శించారు. సూపర్ సిక్స్ లో భాగంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానంలో మహిళలకు ఏడాదికి 18, 000రూపాయలు, నిరుద్యోగులకు నెలకు 3000 నిరుద్యోగ భృతి ,బీసీలకు 50 సంవత్సరాలకే పించను ఇస్తామన్న వాగ్దానాలను బడ్జెట్లో చూపకపోవడం దారుణం అన్నారు ఇప్పటికే సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అని స్టేట్మెంట్ లిస్టు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం చెప్పేదొకటి చేసేది ఒకటి అని దీనిని బట్టి అర్థం చేసుకుని ప్రజలు రాబోయే రోజుల్లో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

# బాల్య వివాహాల నిర్మూలించండి

## - దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి:శ్రీకాళహస్తి టౌన్





మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో బాల్య నిర్మూలించాలంటూ శ్రీకాళహస్తిలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ భారీ ర్యాలీని చేపట్టారు. సుమారు 200 మంది స్కౌట్స్, గైడ్స్ రోవర్లు, రేంజర్లు ప్ల కార్డులు చేతపట్టుకుని పట్టణ వీధులలో వద్దు.. వద్దు.. బాల్య వివాహాలు వద్దు... బాల్యం వయస్సులో పుస్తెల భారం వద్దంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీని రాజగోపురం వద్ద నుండి శ్రీకాళహస్తీశ్వరలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే వయస్సులో వివాహాలను చేయడం చట్ట రీత్యా నేరమని, అట్లు ప్రోత్సాహించిన వారిపై కూడా కేసులు నమోదు అవుతాయనన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలలో కూడా భక్తులకు సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమీషనర్లు ఎం ఎం రెడ్డి, టి. రమేష్ బాబు, యూత్ చైర్మన్ అజారుద్దీన్, గైడ్ కెప్టెన్లు, పద్మావతి, నిర్మల, సరిత, స్కౌట్స్ మాస్టర్లు మురళి, సుబ్రహ్మణ్యం, మహేంద్ర, సుబ్రహ్మణ్యం, ధనుష్, మణికంఠ, రోవర్ లీడర్ ఆంజనేయులు, జ్యోతి, మణికంఠ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ బడ్జెట్ ప్రత్యక్ష వీక్షణలో...

## ది స్కూల్ విద్యార్థులు



ప్రజా భూమి ప్రతినిధి:శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణంలోని ద స్కూల్ విద్యార్థులు శనివారం వార్షిక బడ్జెట్ ప్రత్యక్ష వీక్షణలో పాల్గొన్నట్లు కరెస్పాండెంట్ జనార్ధన్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు అసెంబ్లీ సమావేశంలో ఈ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్యక్రమాన్ని అసెంబ్లీ గ్యాలరీ నుంచి వీక్షించడం జరిగిందన్నారు. చట్ట సభల గురించి పాఠ్య పుస్తకాల్లో చదివిన విద్యార్థులు, ప్రత్యక్షంగా నేడు చూడడం జరిగిందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇలా శాసనసభ కార్యక్రమాలు ప్రత్యక్షం గా చూసే అవకాశం కల్పించడం మంచి పరిణామం అని అన్నారు. అసెంబ్లీ గ్యాలరీ నుండి బడ్జెట్ కార్యక్రమం వీక్షించడం మంచి అనుభూతి కలిగిందని విద్యార్థులు తెలిపారు. మాకు అసెంబ్లీ గ్యాలరీ వీక్షణ కల్పించిన పాఠశాల యాజమాన్యంకు ధన్యవాదాలు తెలియజేశారు

# ఘనంగా తుడా చైర్మన్ డాలర్స్ కుమార్తె గెహిని రెడ్డి జన్మదిన వేడుకలు

## 2000 మందికి అన్నదానం వితరణ

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి



తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి కుమార్తె కుమారి గెహిని రెడ్డి జన్మదిన వేడుకలు తిరుపతిలో అత్యంత వైభవంగా, సేవా దృక్పథంతో నిర్వహించబడ్డాయి. గెహిని రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుపతి శ్రీగోవిందరాజుల స్వామి ఆలయం ఎదురుగా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద స్థానిక ప్రజలకు మరియు నిరుపేదలకు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఆడంబరాలకు పోకుండా, సమాజ సేవలో భాగంగా తన కుమార్తె పుట్టినరోజును జరుపుకోవడం అభినందనీయమని స్థానికులు ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో దాదాపు 2000 మందికి పైగా భక్తులు, స్థానికులు మరియు పేద ప్రజలు పాల్గొని భోజనం చేశారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్వయంగా డాలర్స్ దివాకర్ రెడ్డి,తన కుటుంబ సభ్యులతో కలిసి వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుమార్తె గెహిని రెడ్డి ప్రతి ఏడాది ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా పుట్టినరోజు జరుపుకోవడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆమెపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,పలువురు కూటమి నాయకులు,మరియు డాలర్స్ అభిమానులు పాల్గొని, గెహిని రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# భక్తుల సేవలో పుత్తూరు డిపో

## - మహాశివరాత్రికి ప్రత్యేక బస్సుల ఏర్పాటు

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పుత్తూరు డిపో మేనేజర్ హెచ్. మహేంద్ర శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నెల 14-02-2026 శనివారం నుంచి 16-02-2026 సోమవారం వరకు పుత్తూరు డిపో నుంచి ప్రముఖ శైవక్షేత్రాలైన సదాశివకోనకు 50 బస్సులు, కైలాసకోనకు 05 బస్సులు, మూలకొనకు 05 బస్సులను భక్తుల సౌకర్యార్థం నడుపుతున్నట్లు తెలిపారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న శ్రీ శక్తి పథకం (మహిళలకు ఉచిత ప్రయాణం)ను ఈ ప్రత్యేక బస్సుల్లోనూ అమలు చేస్తున్నామని చెప్పారు. భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా దర్శనాలకు వెళ్లేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ఈ ప్రత్యేక బస్సుల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# గుడిమల్లం పరశురామేశ్వర స్వామికి ఘనంగా పట్టువస్త్రాల సమర్పణ

## భక్తిశ్రద్ధలతో సమర్పించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఎస్పి సుబ్బా రాయుడు



ప్రజా భూమి ప్రతినిధి, రేణిగుంట



చారిత్రాత్మక పుణ్యక్షేత్రమైన తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామంలోని శ్రీపరశురామేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి.శనివారం పర్వదినాన్ని పురస్కరించుకుని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తరవున స్వామివారికి పట్టువస్త్రాలు అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించారు.రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాంప్రదాయబద్ధంగా తల పైన సారే గంపలను ధరించి, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్న ప్రముఖులకు ఆలయ అర్చకులు,దేవదాయ శాఖ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన శివలింగం కలిగిన గుడిమల్లం క్షేత్రంలో శివరాత్రి పర్వదినం జరుపుకోవడం అదృష్టమని మంత్రి కొనియాడారు. ప్రపంచంలోనే మొట్ట మొదటి శివాలయంగా ప్రఖ్యాతిగాంచిన శివాలయనకి శ్రీకాళహస్తి దేవాలయం తరహాలో అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో దేవదాయ శాఖల సమన్వయంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా దేవాలయం వద్ద అన్ని మౌలిక వసతులు కల్పించామని, దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు.

# మహాశివరాత్రి మహోత్సవం -శ్రీ ప్రతాప్ స్వామీజీ పర్యవేక్షణలో ఏర్పాటు పూర్తి

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



పార్వతీపరమేశ్వరుల అనుగ్రహ కటాక్షంతో, జగత్తును కాపాడే నీలకంఠుని కృపాప్రసాదంతో జరుపుకోబోయే ఈ మహాశివరాత్రి మహోత్సవానికి సంబంధించిన శ్రీ పవిత్ర స్వర్ణముఖి నది తీరాన తిరుచానూరు పరిధిలోని కోట్రమంగళం రోడ్డు, శ్రీ వైష్ణవి విద్యాలయం ప్రక్కన మహోత్తర కార్యక్రమానికి ప్రతి ఏర్పాటూ పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ, వ్యవస్థాపకులు -- ఏకవీర సేవా ఫౌండేషన్, వారి దివ్య పర్యవేక్షణలో భక్తి--శ్రద్ధలతో సమగ్రంగా పూర్తిచేయబడినది.గురువర్యులు స్వయంగా ప్రతి కార్యక్రమాన్ని దర్శించి, ప్రతి పూజా విధానాన్ని పరిశీలించి, శాస్త్రోక్తంగా, ఆగమోక్తంగా నిర్వహించబడేలా ఆదేశాలు అందించారు. యజ్ఞవేదికలు సిద్ధమై, రుద్రహోమానికి పవిత్ర ద్రవ్యాలు అమర్చబడి, అభిషేకార్థం 135 రకాల పుణ్యద్రవ్యాలు భక్తి పరిమళాలతో అలంకరించబడ్డాయి. 108 కిలోల విభూతి మహాభిషేకానికి సిద్ధంగా వెలుగొందుతోంది. ఈ మహారాత్రి రోజున భక్తులందరికీ అన్నప్రసాద సేవలో క్షణక్షణమూ విరామం లేకుండా సదుపాయాలు కల్పించబడినవి. ఉదయం నుండి అర్ధరాత్రి వరకు, "అన్నదానం పరమధర్మం" అనే వాక్యాన్ని సాక్షాత్కారంగా నిలబెట్టే విధంగా వంటశాలలు నిరంతరంగా సేవలో ఉండనున్నాయి. భక్తులకు త్రాగునీరు, విశ్రాంతి స్థలాలు, కూర్చునే ఏర్పాట్లు అన్నీ సంపూర్ణంగా సిద్ధమయ్యాయి. సేవాదళం శివనామస్మరణతో సేవకు అంకితమై సిద్ధంగా ఉంది.ఈ క్షణమాత్రంలోనే, పవిత్రమైన మృత్తిక శివలింగం క్షేత్రానికి ఆగమించింది. వేదఘోషాల మధ్య, మంత్రోచ్చారణల నడుమ, ఆ దివ్య లింగాన్ని ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. భూమాత గర్భం నుండి అవతరించిన ఈ మృత్తిక లింగ దర్శనం భక్తులందరికీ అపూర్వ పుణ్యఫలాన్ని అందించనుంది.క్షేత్ర ప్రాంగణం భక్తి తరంగాలతో మ్రోగుతోంది. దీపాల వెలుగులు, ధూపధూపాల పరిమళాలు, రుద్రనామ ఘోషలు -- అన్నీ కలసి ఈ శివరాత్రిని దివ్యానుభూతిగా మలుస్తున్నాయి. సమస్త ఏర్పాట్లు సిద్ధమై, శివభక్తుల రాక కోసం పవిత్ర వేదిక వేచి ఉంది.పార్వతీపతియైన మహాదేవుని అనుగ్రహం అందరికీ చేకూరాలని, ప్రజలు--ప్రకృతి--ప్రాణికోటికి శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తూ భక్తులందరినీ కుటుంబ సమేతంగా విచ్చేసి శివసాన్నిధ్యాన్ని అనుభవించవలసిందిగా భక్తిపూర్వక ఆహ్వానం.

# సూర్యప్రభవాహనంపై శ్రీ సూర్య నారాయణస్వామి గాశ్రీ కళ్యాణ వెంకన్న..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన శనివారం ఉదయం 8 గంటలకు ఆదిత్య మండలం సూర్యప్రభ వాహనంపై ఖడ్గం, గద, విల్లు ధరించి శ్రీ సూర్యరాయణస్వామి అలంకారంలో శ్రీ కళ్యాణ వెంకన్నభక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా,



మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**ఆయురారోగ్యప్రాప్తి** : సూర్యుడు సకల రోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నాడు. ఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభ. సూర్య మండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యుని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. ఇంతటి మహాతేజఃపూర్ణమైన సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్యనారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి. వాహన సేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుస్వామి స్నపన తిరుమంజనం..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలోనికల్యాణమండపంలో స్వామి, అమ్మవార్లకు శనివారం స్నపన తిరుమంజనం (పవిత్ర స్నానం) శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రధాన కంకణభట్టర్ బాలాజి రంగాచార్యులు



ఆధ్వర్యంలో ఈ విశేష ఉత్సవం నిర్వహించారు.ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, పెరుగు,తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు.ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభందములోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే పాశురాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒకో క్రతువులో ఒక మాల వంతున తామర పూలు, రోజా, తామర గింజలు, వివిధ రకాల సాంప్రదాయ పుష్పాలు, తులసీ తదితర ఏడు రకాల మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మంత్రి ఆనం రామా నారాయణరెడ్డికి స్వాగతం పలికిన టిడిపి నాయకులు

ప్రజా భూమి ,ప్రతినిధి, రేణుగుంట

విజయవాడ నుంచి ఇండిగో విమానంలో వచ్చిన , రాష్ట్ర దేవదాయుశాఖమంత్రికి రేణిగుంట,విమానాశ్రయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కూటమి నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.విమానాశ్రయశీలో మంత్రికి శాలువాలతో సత్కారిశీచి, పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం రోడ్డు మార్గాన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గుడిమల్లంలోని,ప్రసిద్ధ పరశురామేశ్వర స్వామి ఆలయ దర్శనానికి బయలుదేరారు.




# శ్రీ భ్రమరాంబిక సమేత శ్రీ మల్లికార్జున స్వామి మహాశివరాత్రి ఉత్సవాలు..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:



తిరుపతి ఎల్ ఎస్ నగర్ లో ఉన్న శ్రీ భ్రమరాంబిక సమేత శ్రీ మల్లికార్జున స్వామి మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భముగా శనివారం ఉదయంశ్రీ మహాగణపతి స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి ,అమ్మవారికి, సుబ్రహ్మణ్యం స్వామి వారికి ,అభిషేకాలు నిర్వహించి,గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, భ్రమరాంబిక అమ్మవారికి,హోమం,రుద్ర హోమం,నవగ్రహ హోమం నిర్వహించి,ధ్వజారోహణం, లఘు పూర్ణాహుతి,నైవేద్యం, హారతి,తీర్థ ప్రసాద వితరణ గావించిరి.సాయంత్రం ప్రదోష పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు మరియు ధర్మకర్త ఎ.చెంగారెడ్డిమాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా ఆదివారంఉదయం 3-30నుండి 5-00 గంటలువరకుశ్రీ మల్లికార్జున స్వామివారికివిశేషముగా పంచామృత,ఏక వార పంచామృతరు ద్రాభిషేకము నిర్వహించి, విశేష అలంకరణ గావించి,నైవేద్యం,హారతి ఇచ్చి భక్తులకు సర్వదర్శనం ఏర్పాట్లు నిర్వహిస్తారని తెలిపారు.అనంతరం రాత్రి 11:30 నుండి 1:00వరకుకలశ ఉద్వాసన,లింగోద్భవకాల రుద్రాభిషేకం నిర్వహించి,అనంతరం 1:30గంటలకుఏకాంత సేవ నిర్వహిస్తానని తెలిపారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సగటు మనిషి జీవన ప్రమాణాలను పెంచే బడ్జెట్

- నిరుద్యోగులు,సామాన్యుల అవసరాలను తీర్చేందుకు దోహద పడుతుంది
- మహిళ సాధికారతకు అధిక ప్రాధాన్యతనిచ్చింది
- ఏపీ వార్షిక బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్ధతను కొనియాడిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు



ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు బ్యూరో

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సగటు మనిషి జీవన ప్రమాణాలను పెంచేందుకు దోహదం చేసేవిధంగా ఉందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయ పడ్డారు. సంక్షేమం,అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ముఖ్యంగా మహిళా సాధికారత, నిరుద్యోగ భృతి,రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి కేటాయింపులతో సామాన్యుల అవసరాలను తీర్చేలా రూపొందించబడిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థతకు నిలువుటద్దంలా నిలిచిందని, సీఎం కృషిని కొనియాడారు.ఏపీ. సీఎం. చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో శనివారం ఏపీ అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను, కూటమి ప్రభుత్వం రూ.3,32,205 కోట్ల 3వ వార్షిక బడ్జెట్ను ప్రవేశపెట్టింది. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ సమావేశాల్లో స్వయంగా పాల్గొన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.ఈ భారీ వార్షిక బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రగతి ప్రస్థానానికి ఈ బడ్జెట్ మరో కీలక ఘట్టాన్ని ఆవిష్కృతం చేయనుందని చెప్పారు. సామాన్యుడి రవాణా సౌకర్యాలు, గృహ నిర్మాణం, విద్యుత్ రంగాలకు పెద్దపీట వేసిందని చెప్పారు. కాలుష్య నివారణ కోసం 11 నగరాల్లో 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టేందుకు ఈ ప్రాధాన్యతనివ్వడం అభినందనీయమన్నారు. గృహ నిర్మాణ రంగానికి రూ.6,357 కోట్లు కేటాయించి, పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఈ బడ్జెట్ దోహదపడుతుందని ఆయన అన్నారు. గత జూన్ నుంచి ఇప్పటివరకు 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా,వచ్చే ఏడాదిలో మరో 6 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు, పీవీటీజీ వర్గాలకు రూ. లక్ష అదనపు ఆర్థిక సాయం అందించేందుకు ఈ ఈ బడ్జెట్లో ప్రత్యేకంగా ప్రాధాన్యతనివ్వడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ఆర్థిక భద్రతకు విద్యుత్ రంగమే ప్రాణాధారమని పేర్కొంటూ.., ఇంధన శాఖకు రూ.13,934 కోట్లు కేటాయింపులు చేసి , ఈ వార్షిక ఆర్థిక బడ్జెట్ వ్యవసాయానికి పెద్దపీట వేసిందని చెప్పకనే చెప్పిందన్నారు. వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ కోసం ఏకంగా రూ. 11 వేల కోట్లు విడుదల చేసి 22.5 లక్షల మంది రైతులకు అండగా నిలిచిందనీ.అదే సమయంలో ఆక్వా సబ్సిడీ కింద రూ. 890 కోట్లు కేటాయించి రైతు పక్షపాత ప్రభుత్వంగా నిరూపించిందన్నారు. మొత్తంగా మౌలిక సదుపాయాల కల్పన , సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ఈ బడ్జెట్ను రూపొందించినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పష్టం చేశారు.

# శివపుత్రుడు.. గణేశుడు

- ప్రతిమల్లో ప్రతిభా ప్రతిఫలం పొందుతున్న యువకుడు
- అతనికి శివరాత్రి పండుగ కాదు ఆత్మానుభూతి, ఆరాధన



ప్రతి సంవత్సరం వచ్చే మహాశివరాత్రి పర్వదినం అతనికి కేవలం ఒక పండుగ కాదు అది ఆత్మానుభూతి, ఆరాధన, ఆత్మసాధనల సమ్మేళనం. శివరాత్రి వస్తుందంటే అతను భక్తి పారవశ్యంతో మునిగిపోతాడు. ఆ ఆరాధననే కళారూపంగా మలిచి శివ ప్రతిమలను సృష్టిస్తాడు. పదహారేళ్లుగా ప్రతి శివరాత్రికి వినూత్న శివప్రతిమలు, ప్రత్యేక లింగాకారాలను రూపొందిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నాడు నగరి మున్సిపాలిటీ కీళపట్టుకు చెందిన గణేశ్.

ప్రజాభూమిప్రతినిధి - నగరి

నగరి మున్సిపాలిటీ కీళపట్టుకు చెందిన సుబ్రమణ్యం కుమారుడు గణేశ్. తండ్రి వారపు సంతలో కూరగాయలు అమ్ముతూ స్థానికంగా ఉన్న త్రిపురసుందరీ సమేత చంద్రమౌళీశ్వర ఆలయంలో నిత్యపూజాది కార్యక్రమాలు నిర్వహిస్తుదేవారు. తండ్రితో పాటు తరచూ ఆలయానికి వెళ్లే గణేశ్కు శివారాధనపై మక్కువ పెరిగింది. దీంతో శివరాత్రి రోజు వినూత్న వస్తువులతో తనే శివాకారాన్ని సృష్టించి ఆరాధించాలనుకున్నాడు. అతని ఆలోచనకు తల్లిదండ్రులు సహకారం అందించారు. దీంతో 15 యేళ్ల క్రితం శివరాత్రిని పురస్కరించుకొని ఆలయం సమీపం పరమేశ్వరుని ప్రతిమలు చేయడం మొదలుపెట్టారు. మట్టి, రాళ్లు, ఆకులు, నార, గవ్వలు, రుద్రాక్షలు, టెంకాయలు ప్రకృతిలో లభించే పదార్థాలు ఇలా ఏ మాధ్యమం అయినా అతని చేతిలో ఆధ్యాత్మిక రూపాన్ని దాల్చింది. ప్రతి ప్రతిమలో భక్తి, నైపుణ్యం, సృజనాత్మకత కలగలిపి కనిపించింది. "శివరాత్రి నా కోసం ఒక ఆధ్యాత్మిక యాత్ర. ప్రతి ప్రతిమ నా భక్తికి ప్రతిబింబం," అని అతను వినమ్రంగా చెబుతాడు. అతను రూపొందించే లింగాకారాల్లో ప్రత్యేక ఆకృతులు, శైవ తత్వాన్ని ప్రతిబింబించే చిహ్నాలు ఉంటాయి. దీంతో భక్తులు, స్థానికులు ఆయన ప్రతిమలను ఆసక్తిగా వీక్షిస్తూ అభినందిస్తున్నారు. ప్రతి ఏడాది కొత్త ఆలోచనతో, కొత్త రూపంతో శివప్రతిమలను ఆవిష్కరించడం అతని ప్రత్యేకత. "ఇది కేవలం కళ కాదు శివారాధన," అని చెప్పే అతనికి శివరాత్రి అంటే ఆత్మసంతృప్తి. భక్తి, కళ, వినూత్నత కలిసినప్పుడు పుండేది ఇలాంటి ప్రతిభే అని స్థానికులు ప్రశంసిస్తున్నారు. స్థానిక యువకులు కూడా ఇతన్ని అనుసరిస్తూ ప్రతిమల తయారీలో సహకారం అందిస్తున్నారు. పలు ఆలయాలకు సంబంధిత కాంట్రాక్టు పనులు చేస్తూ శివరాత్రి పర్వదినానికి రెండు నెలలకు ముందు నుంచి శివప్రతిమలు చేసి అందరినీ అలరిస్తూ పదహారేళ్లుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక ప్రయాణం మరెన్నో సంవత్సరాలు కొనసాగాలని వారు ఆకాంక్షిస్తున్నారు. ఈ ఏడాది శివరాత్రిని పురస్కరించుకొని అతను సిద్ధం చేసిన స్మశానాధీశుడు, జ్యోతిర్లింగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.






# మహాశివరాత్రి ఉత్సవాలకు శైవ క్షేత్రాలు సిద్ధం

### పుష్పాలు, విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబైన శివాలయాలు

### - శివాలయాలను పరిశీలించిన డీఎస్పీ బి ప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

మహాశివరాత్రి ఉత్సవాలకు శివాలయాలను నిర్వాహకులు అన్ని హంగులతో ముస్తాబు చేసి సర్వం సిద్ధం చేశారు. రామచంద్రపురం మండలంలోని రాయల చెరువు కట్ట కింద ఉన్న శ్రీ జలకన్టేశ్వర స్వామి, శ్రీ కామాక్షి సమేత కోటి లింగేశ్వర స్వామి, అనుపల్లి సమీపంలో ఉన్న జన్మస్థల శివాలయం, బుగ్గ మల్లేశ్వర స్వామి, పార కాలవ సమీపంలోని నవ జ్యోతి పీఠం శివాలయాలను పచ్చని పందిళ్లు, మామిడి తోరణాలు, పుష్పాలు, విద్యుపాలంకరణలతో నిర్వాహకులు సర్వాంగ సుందరంగా ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆదివారం వేకువ జామున నాలుగు గంటలకు సుప్రభాత, రుద్రాభిషేకం కార్యక్రమాలు నిర్వహించి అనంతరం శ్రీ భవాని జలకంటేశ్వర స్వామి, శ్రీ కామాక్షి సమేత కోటిలింగేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక అలంకరణ చేసి సిద్ధ పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం భక్తులకు లింగోద్భవ దర్శనం కల్పించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 11 గంటలకు ఆలయ కళ్యాణ మండపంలో శ్రీ కామాక్షి సమేత కోటిలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం, సాయంత్రం 5గంటలకు శ్రీ భవాని జలకంటేశ్వర స్వామివార్లకు కళ్యాణోత్సవం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. రాత్రి 7 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో భరతనాట్యం, హరికథ కాలక్షేపాలు, 8 గంటలకు అన్నదాన కార్యక్రమాలు, రాత్రి 9 గంటలకు శ్రీ వెంకటేశ్వర నాటికల మండల వారిచే ద్రౌపదీ మాన సంరక్షణ అనే పౌరాణిక నాటకం ప్రదర్శించబడుతుందని గ్రామస్తులు తెలిపారు. శివాలయాల వద్ద ఏర్పాట్లను చంద్రగిరి డిఎస్పి బి ప్రసాద్, సిఐ సురేష్ కుమార్, ఎస్సై భక్తవత్సలం పరిశీలించి, ఆధ్యాత్మిక దైవచింతనతో శివరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు. శివాలయాల వద్ద పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామని డి.ఎస్.పి ప్రసాద్ తెలిపారు.

# శ్రీ సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర వాహన తనిఖీ చేపట్టిన ఎస్ ఐ సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధిశ్రీ సిటీ వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం,మండలం బత్తులవల్లం చెకపోస్ట్ పరిధిలో ఎస్ ఐ సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు మండల పరిధిలో 18 సంవత్సరాల లోపు యువత మోటార్ సైకెళ్ళను నడిపేవారు మరియు మధ్య తాగి నడిపేవాళ్ల ను వాహనాలను ప్రమాదకరంగా నడిపేవారిని త్రిబుల్ డ్రైవింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని శ్రీ సిటీ ఎస్ఐ సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భ ఎస్ఐ మాట్లాడుతూ రానున్న మహాశివరాత్రి సందర్భంగా సెలవు దినం కావున మైనర్ పిల్లలకు బైకు రైడింగులకు పాల్పడకుండా చూడాలని కోరారు చట్ట అతిక్రమణకు పాల్పడుతున్నా వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# అధ్వానంగా నాయుడుపేట వీధి రోడ్లు

### పట్టించుకోని మున్సిపల్ అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

జిల్లాలోనే అత్యధిక వార్షిక ఆదాయం గల నాయుడుపేట మున్సిపాలిటీలో వీధి రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయి.సుమారు 60 వేల మంది జనాభాతో 25 వార్డులతో విస్తరించి ఉన్న నాయుడుపేట మున్సిపాలిటీకి సుమారు ఏటా పది కోట్ల రూపాయల వార్షిక ఆదాయం వస్తున్నట్లు తెలుస్తోంది.కాగా మున్సిపాలిటీలో ప్రధాన వీధులతో పాటు కాలనీలోని వీధి రోడ్లు సైతం అధ్వానంగా ఉన్నాయి. పట్టణంలోని పలు కాలనీల్లో చిరుజల్లులకే వీధి రోడ్లు జలమయం అవుతున్నాయి. మున్సిపాలిటీ అభివృద్ధి పేరుతో రాజకీయ నాయకులు,బడా బాబులు ఉన్న ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు,డ్రైనేజీ కాలవలు నిర్మిస్తూ పట్టణ శివారు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలవలు నిర్మించకపోవడంతో ఆ ప్రాంత ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాయుడుపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం ఎదుట ఉన్న వీధి రోడ్లు అధ్వానంగా ఉన్నాయి.గత వైసిపి పాలనలో ఈ ప్రాంతంలో వీధి రోడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు అయినప్పటికీ నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడంతో నిధులు మళ్లించినట్లు తెలిసింది.ఈ ప్రాంతంలో సిమెంటు రోడ్డు, డ్రైనేజీ కాలవలు లేకపోవడంతో మురుగనీరు వీధి రోడ్లపై చేరి దుర్గంధం వెదజల్లుతుంది.దీనితో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా తమ ప్రాంతంలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలవ నిర్మాణాలు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# శివపూజకు వేళాయె.. నేడు మహాశివరాత్రి

### ముస్తాబవుతున్న ఆలయాలు



ప్రజాభూమిప్రతినిధి - నగరి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్, మండల పరిధిలోని ఈశ్వరాలయాలు ముస్తాబవుతున్నాయి. పట్టణ పరిధిలోని కరకంఠేశ్వర ఆలయయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా శతరుద్రీయ మహాయాగం, అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం తెలిపారు. దానికి సంబంధిత ఏర్పాట్లు జరుగుతున్నాయి. పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలోని గుండ్రాజుకుప్పం పంచాక్షర గిరులపై ఆహ్లాదకరమైన వాతావరణంలో వెలసిన హనుమతేశ్వరక్షేత్రంలో ఏర్పాట్లు శనివారం ఊపందుకున్నాయి. సరస్వతి, శివపార్వతులు, అభయాంజనేయ స్వామి ఆలయాలను ఇప్పటికే రంగులు వేసి ముస్తాబు చేశారు. భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముడిపల్లి అగస్తీశ్వర ఆలయం, నాగతీర్థం కొండపై నాగలింగేశ్వర స్వామి ఆలయంలోను శివరాత్రి ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ఇప్పటికే కొండ కింద నుంచి పైవరకు వేసిన విద్యుత్ధీపాలు అందరినీ ఆకర్షిస్తున్నాయి. పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలో బుగ్గఅగ్రహారం గ్రామంలో టీటీడీ ఆధీనంలో దక్షిణకాశిగా పిలవబడే అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వర ఆలయంలో శివరాత్రి ఏర్పాట్లు జరుగుతున్నాయి. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ ధీపాలతో ముస్తాబుచేశారు. రాత్రి హరికథ కాలక్షేపం కార్యక్రమం ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు. కీళపట్టు త్రిపురసందరీ సమేత చంద్రమౌళీశ్వర ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక ఏర్పాటు చేశారు. జ్యోతిర్లింగాలను ఏర్పాటుచేశారు. ఆ లింగాలకు భక్తులు స్వహస్తాలతో పాలాభిషేకం చేసే ఏర్పాటుచేశారు. మున్సిపల్ పరిధి కేవీపీఆర్ పేట అరుణాచలేశ్వర ఆలయంలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. మాంగాడు మార్కండేశ్వర ఆలయంలో స్వామికి ప్రత్యేక అభిషేకాలు, నందిపూజ నిర్వహించనున్నారు.



# ముక్కంటి అన్నదానానికి విరాళం



ప్రజా భూమి ప్రతినిధి :తొట్టంబేడు

శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తొట్టంబేడు మండలం కొత్తకండ్రిగ గ్రామానికి చెందిన బొబ్బా ధనశేఖర్ నాయుడు , సునీత దంపతులు రూ.15,116లు విరాళంగా అందించారు. ఆలయ ఈవో టి.బాపిరెడ్డి ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మోహన్ పాల్గొన్నారు.

# స్కిమ్స్ లో క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్




ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మండలంలోని కాపుగున్నేరి గ్రామ సమీపంలో గల శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ (స్కిమ్స్) కళాశాలలో 14-02-2026 (శనివారం) క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. రాచగున్నేరిలో ఉన్న ప్రముఖ పరిశ్రమ 'కాస్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్' సంస్థ ఆధ్వర్యంలో ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ జరిగింది. ఈ ఎంపిక ప్రక్రియలో కాస్ట్రో స్టీల్ సంస్థకు చెందిన హెచ్.ఆర్ బృందం విద్యార్థుల ప్రతిభను పరీక్షించి, అర్హులైన వారిని ఉద్యోగాలకు ఎంపిక చేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎ శ్రీ కుమార్ , ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ విద్యాసాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే ఇలాంటి బహుళజాతి సంస్థలలో అవకాశాలు లభిస్తాయని, స్థానిక పరిశ్రమలు కళాశాలకు వచ్చి విద్యార్థులను ఎంపిక చేసుకోవడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందనలు తెలియజేసినారు

# పెళ్లిబస్సు ఎక్కడంతో వ్యక్తి మృతి



ప్రజాభూమిప్రతినిధి - నగరి

పెళ్లిబస్సు మద్యం మత్తులో పడివున్న కె.విజయ్పత్ర (30)అనే వ్యక్తిపై ఎక్కేయడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. సీఐ మల్లికార్జున తెలిపిన వివరాల మేరకు ఒరిస్సా బరంపురంకు చెందిన విజయ్పత్ర చెన్నైలో భార్య పార్వతి, పిల్లలతో కలసి ఉంటున్నాడు. ఇరవై రోజుల క్రితం పళ్లిపట్టులో భవన నిర్మాణ పనులకు విచ్చేశాడు. శుక్రవారం రాత్రి పని వద్ద నుంచి చెన్నైకి వెళ్లి భార్యా పిల్లల వద్దకు వెళ్లాలని చెప్పి వచ్చాడు. నెత్తం కండ్రిగ వద్ద తప్పతాగి మద్యం మత్తులో ఆ ప్రాంతం సమీపం గల కళ్యాణ మండపం సమీపం నారాయణవనం నుంచి పెళ్లిజనాన్ని తీసుకువచ్చిన బస్సు వెనక పడిపోయాడు. రాత్రి బస్సు తిరుగు ప్రయాణం అయ్యే సమయంలో వెనక పడివున్న విజయ్మిత్రను డ్రైవర్ గమనించపోవడంతోఅతని తలపై చక్రాలు ఎక్కిదిగేశాయి. దీంతో విజయ్మిత్ర అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ను పోలీసులు అదుపులోకి తీసుకొని మృతుని భార్యకు సమాచారం అందించారు.

# శనివారం నో బ్యాగ్ డే - జాయ్ ఫుల్ డే



ప్రజా భూమి ప్రతినిధి:తొట్టంబేడు

మండలం లో శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో విద్యార్థులు ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం సహకారం తో చార్టులతో టోపీలు, కిరీటాలు మరియు శివరాత్రి పురస్కరించుకుని మట్టితో శివలింగాన్ని తయారు చేసారు.ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రతి శనివారం నో బ్యాగ్ డే వలన విద్యార్థులలో సృజనాత్మకత అభివృద్ధి చెందుతుందని, ప్రత్యక్షంగా బొమ్మలు తయారు చేయడం వలన వారిలో నైపుణ్యాలు మెరుగు పడతాయని అన్నారు.విద్యా ర్థులు రోజంతా ఆట, పాటలతో ఉత్సాహంగా గడిపారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సగటు మనిషి జీవన ప్రమాణాలను పెంచే బడ్జెట్

- నిరుద్యోగులు,సామాన్యుల అవసరాలను తీర్చేందుకు దోహద పడుతుంది
- మహిళ సాధికారతకు అధిక ప్రాధాన్యతనిచ్చింది
- ఏపీ వార్షిక బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్

ప్రజాభూమిప్రతినిధి – నగరి




ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్.రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సగటు మనిషి జీవన ప్రమాణాలను పెంచేందుకు దోహదం చేసేవిధంగా ఉందని నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ అభిప్రాయ పడ్డారు. సంక్షేమం,అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ,ముఖ్యంగా మహిళా సాధికారత, నిరుద్యోగ భృతి,రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి కేటాయింపులతో సామాన్యుల అవసరాలను తీర్చేలా రూపొందించబడిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థతకు నిలువుటద్దంలా నిలిచిందని, సీఎం కృషిని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో శనివారం ఏపీ అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను, కూటమి ప్రభుత్వం రూ.3,32,205 కోట్ల 3వ వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టింది.రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ సమావేశాల్లో స్వయంగా పాల్గొన్న గాలి భాను ప్రకాష్ ఈ భారీ వార్షిక బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రగతి ప్రస్థానానికి ఈ బడ్జెట్ మరో కీలక ఘట్టాన్ని ఆవిష్కృతం చేయనుందని చెప్పారు. సామాన్యుడి రవాణా సౌకర్యాలు, గృహ నిర్మాణం, విద్యుత్ రంగాలకు పెద్దపీట వేసిందని చెప్పారు. కాలుష్య నివారణ కోసం 11 నగరాల్లో 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టేందుకు ఈ ప్రాధాన్యతనివ్వడం అభినందనీయమన్నారు. గృహ నిర్మాణ రంగానికి రూ.6,357 కోట్లు కేటాయించి, పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఈ బడ్జెట్ దోహదపడుతుందని ఆయన అన్నారు. గత జూన్ నుంచి ఇప్పటివరకు 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా, వచ్చే ఏడాదిలో మరో 6 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు, పీవీటీజీ వర్గాలకు రూ. లక్ష అదనపు ఆర్థిక సాయం అందించేందుకు ఈ బడ్జెట్లో ప్రత్యేకంగా ప్రాధాన్యతనివ్వడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ఆర్థిక భద్రతకు విద్యుత్ రంగమే ప్రాణాధారమని పేర్కొంటూ. ఇంధన శాఖకు రూ. 13,934 కోట్లు కేటాయింపులు చేసి , ఈ వార్షిక ఆర్థిక బడ్జెట్ వ్యవసాయానికి పెద్దపీట వేసిందని చెప్పకనే చెప్పిందన్నారు. వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ కోసం ఏకంగా రూ. 11 వేల కోట్లు విడుదల చేసి 22.5 లక్షల మంది రైతులకు అండగా నిలిచిందనీ.అదే సమయంలో ఆక్వా సబ్సిడీ కింద రూ. 890 కోట్లు కేటాయించి రైతు పక్షపాత ప్రభుత్వంగా నిరూపించిందన్నారు. మొత్తంగా మౌలిక సదుపాయాల కల్పన , సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ స్పష్టం చేశారు.

## ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం



ప్రజాభూమిప్రతినిధి – నగరి

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రామచంద్రన్ అన్నారు. శనివారం స్థానిక పెన్షనర్స్ భవనంలో వాకర్స్ సభ్యులతో ఆయన సమావేశమై ఆరోగ్యపరంగా తీసుకోవలసిన సలహాలను సూచించారు. ఈ సమావేశానికి ప్రత్యేక అతిధిగా విచ్చేసిన ఫిజియోథెరపిస్ట్ గీత వయోవృద్ధులు, యువకులు వాకింగ్‌తో పాటు చేయవలసిన వ్యాయామాలను వివరించారు. కీళ్ల సంబంధిత నొప్పులపై వాకర్స్ సందేహాలకు ఆమె సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీపతి, ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, కార్యదర్శి మనోహర్ నాయుడు, సహకార్యదర్శులు రాజశేఖర్, రమేష్, ట్రెజరర్ కుప్పయ్య, హెల్త్ అడ్వైజర్ భక్తవత్సలం, లీగల్ అడ్వైజర్ సోమసుందరం తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న తెదేపా సీనియర్ నాయకులు,ప్రముఖ న్యాయవాది -గాలి మురళి నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్




ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరిగే బార్ కౌన్సిల్ ఎన్నికలలో శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ తరపున పట్టణం లోని కోర్టు ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది గాలి మురళి నాయుడు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో కిలారి లక్ష్మయ్య నాయుడు, సీనియర్ న్యాయవాది పట్టాభిరెడ్డి,సురేంద్ర ముదిరాజ్,కుమార్ ,కళ్యాణ్ కుమార్, వెంకటాద్రి,దుష్యంత్ యాదవ్,జబ్బార్ భాష,కొండల శివప్రసాద్,కాకి చిన్న అంకయ్య తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి సంజీవయ్య 105 వ జయంతి నివాళులు అర్పించిన డా పూరిమిట్ల కుమారి

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

తిరుపతి ఫిబ్రవరి 14 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి, దామోదరం సంజీవయ్య.గారి జయంతి . తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ అద్వారం లో జరిగింది. ఈ కార్య క్రమంలో. ఏపీ స్టేట్ యస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డా పూరిమిట్ల కుమారి పాల్గొన్నారు.



తిరుపతి లోని కలెక్టర్ ఆఫీస్ నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారి జయంతి సందర్భంగా డా పూరిమిట్ల కుమారి గారు ఘన నివాళి అర్పించారు. కుమారి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య రాష్ట్ర నికి చేసిన సేవలను కొనియాడారు. నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అందరికి ఆదర్శప్రాయులని డా,పురిమిట్ల కుమార్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జన్మదినోత్సవం సందర్భంగా సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమావేసం శనివారం కలెక్ట్ ఆఫీసు నందు జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి ఏపీ స్టేట్ యస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డా, పూరిమిట్ల కుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమారి మాట్లాడుతూ అత్యున్నత వ్యక్తిత్వం, ఉన్నత విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్యగారు అందరికీ ఆదర్శప్రాయులని ఆమె కొనియాడారు. రాష్ట్ర ప్రప్రథమ దళిత ముఖ్యమంత్రి సంజీవయ్య జాతికి చేసిన సేవలను కొనియాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని నిరోధక శాఖను ఏర్పాటు చేశారన్నారు. వారి జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం మన అందరికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ అధికారులు నాయకులు , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉంజల్ సేవలో కళ్యాణ వెంకన్న

ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం

మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం టిటిడి ఆలయమైన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ఘనంగా ఉంజల సేవ నిర్వహించారు. ఉదయం6 గంటలకు సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పి, నిత్య పూజా కార్యక్రమాల అనంతరం10 గంటలకు స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు నెయ్యి కొబ్బరి నీళ్లు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. తర్వాత వివిధ పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిరోహించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించి ఉంజల సేవ వేడుకగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలోఆలయ అధికారినాగరాజు,అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులుశ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు,ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు భక్తులు పాల్గొన్నారు.



## జన్మదినం వేళ 'సేవ'తో మనసు చాటుకున్న డాలర్స్ కుమార్తె గెహిని రెడ్డి

### మా నాన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి సేవా దృక్పథమే నాకు స్ఫూర్తి : గెహిని రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి కుమార్తె గెహిని రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో విశేష సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఆడంబరాలకు పోకుండా, సమాజానికి ఉపయోగపడే రీతిలో రోగులకు సేవ చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. స్విమ్స్ ఆసుపత్రికి వచ్చే వృద్ధులు, వికలాంగులు మరియు నడవలేని స్థితిలో ఉన్న రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారి కోసం ప్రత్యేకంగా వీల్ చైర్లను అందజేశారు.లి "ప్రాణం విలువ – రక్షణ అవసరం'' అనే సందేశంతో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం.ద్విచక్ర వాహనదారుల భద్రత ప్రాముఖ్యతను వివరిస్తూ స్విమ్స్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు పలువురికి హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా కోరారు.లి ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. "నా కుమార్తె గెహిని రెడ్డి జన్మదినాన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఆపదలో ఉన్న వారికి సాయం చేయడమే నిజమైన వేడుక," అని పేర్కొన్నారు. తన కుమార్తె పుట్టినరోజున ఇటువంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులకు మరియు ఆశీస్సులు అందించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.పుట్టినరోజు సందర్భంగా తోటివారికి సహాయపడటం, ముఖ్యంగా రోగుల అవసరాలను తీర్చడం నాకు ఎంతో సంతృప్తినిస్తోంది కుమారి గెహిని రెడ్డి అన్నారు. స్విమ్స్ డైరెక్టర్ ఆర్ వి కుమార్ సాధారణంగా పుట్టినరోజులను ఆడంబరంగా జరుపుకోవడం చూస్తుంటాం. కానీ, డాలర్స్ దివాకర్ రెడ్డి కుమార్తె గెహిని రెడ్డి స్విమ్స్ ఆసుపత్రిని వేదికగా చేసుకుని రోగుల అవసరాలను గుర్తించడం చాలా గొప్ప విషయం.రవాణా శాఖ అధికారి మురళి మాట్లాడుతూ: "పుట్టినరోజు అంటే పార్టీలు, విందులు మాత్రమే కాదు.. సామాజిక బాధ్యత అని గెహిని రెడ్డి నిరూపించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయం. ఇది ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుంది." తిరుపతి టౌన్ డీఎస్పీ భక్తవస్తలం మాట్లాడుతూ"పోలీస్ శాఖ ఎప్పుడూ ప్రజల రక్షణ కోసం పాటుపడుతుంది. ఒక ప్రజా ప్రతినిధి కుమార్తెగా గెహిని రెడ్డి హెల్మెట్ పంపిణీని ఎంచుకోవడం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుంది. అలాగే ఆసుపత్రికి వీల్ చైర్స్ అందించడం రోగులకు గొప్ప ఊరట అని అన్నారు.స్విమ్స్ అధికారులు మరియు సిబ్బంది ఈ చొరవను అభినందిస్తూ, చైర్మన్ కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెహికల్ ఇన్స్పెక్టర్ గారు,స్విమ్స్ ఉద్యోగ సంఘాలు నేతలు,ఉద్యోగులు ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులు,మరియు అభిమానులు పాల్గొని గెహిని రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





## ప్రసూనాంబ సమేత నీలకంఠేశ్వర ఆలయంలో ఘనంగా ధ్వజారోహణం

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్



నాయుడుపేట పట్టణ సమీపంలో స్వర్ణముఖినదీ తీరాన కలసి ఉన్న శ్రీ ప్రసూనాంబ సమేత నీలకంటేశ్వర స్వామి ఆలయంలో శనివారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ధ్వజరోహణం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.చిన్నా-రమణి దంపతులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి-ఇందిరా దంపతులు ఉభయ కర్తలుగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గూడూరు సుధీర్ రెడ్డి,ప్రధాన అర్చకులు బాలాజీ స్వామి,మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మ,ఆలయ కమిటీ సభ్యులు ఉగ్గుమూడి భాస్కర్ రెడ్డి,అంకయ్య,అరిగొండ రేవతి,జయరామ్,అవధానం సుధీర్,సురేష్ స్వామి,ఆచారి, ముత్యాలయ్య, పలువురు శివ భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ శేషాచల లింగేశ్వరస్వామివారి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి మండలం కందులవారి పల్లిలోని శ్రీ శేషాచల లింగేశ్వరస్వా మివారి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం 3 గంటలకు కలశ స్థాపన, గణపతి, నవగ్రహ, రుద్ర దుర్గ హోమాలు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 15న మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 4.30 నుండి 5.30 గంటల వరకు శ్రీ విఘ్నేశ్వరస్వామి, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ ఉమామహేశ్వరస్వామి వారికి అభిషేకం జరుగనుంది. ఉదయం 5.30 నుండి 7 గంటల వరకు శ్రీ శేషాచల లింగేశ్వ రస్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం 5 నుండి 6.30 గంటల వరకు శ్రీ శేషాచల లింగేశ్వరస్వామి వారికి, శ్రీ నందీశ్వ రస్వామివారికి అభిషే కం చేస్తారు. రాత్రి 7 నుండి 12 గంటల



వరకు హరికథ, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఫిబ్రవరి 16న తెల్ల వారుజామున 12.10 నుండి ఉదయం 4 గంటల వరకు మహ న్యాసపూర్వక రుద్రా భిషేకం నిర్వహిస్తారు. ఆ తరు వాత ఉదయం 9.30 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం ప్రారంభమవుతుంది. సాయంత్రం 6 గంటలకు గ్రామోత్సవం నిర్వహిస్తారు.

## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం బాలల హక్కులను కాపాడుదాం

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలం కొండల్లో ఆదివారం గ్రామంలో ప్రగతి సంస్థ వారు బాల్య వివాహ నిర్మూలనలో భాగంగా గ్రామ ప్రజలతోటి మరియు పిల్లలతోటి ఉపాధ్యాయుల సమక్షంలో బాల్య వివాహ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలను అరికట్టాలని పెళ్లి చేయడానికి పెళ్లి చేయడానికి అమ్మాయిలకు కనీస వయస్సు 21 సంవత్సరాలుగా ఉండాలని ఈ వయసులోపు పిల్లలకు పెళ్లిళ్లు చేయకూడదని ప్రగతి సంస్థ సిబ్బంది ప్రభాకర్ తెలియజేయడం జరిగింది అదేవిధంగా బాల్యవివాహాలను నిర్మూలిద్దాం బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి బడి ఈడు పిల్లలపై పుస్తెల భారం వద్దే వద్దు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆధారం గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు, ఉపాధ్యాయులు శ్రీధర్ మరియు భారతి, సర్పంచ్ సుబ్రహ్మణ్యం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

మహాశివరాత్రి పురస్కరించుకొని ఆదివారం నారాయణవనం మండలం కైలాసనాథకోనలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఉషోదయవాకర్స అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనేటి రవిరాజు తెలిపారు. ఈ వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు, గ్రామస్తులు,శివయ్య సన్నిధికి విచ్చేసే భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో బిపి, షుగర్, గుండె, కంటి, ఎముకలు వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వబడును ఆయన తెలిపారు.

ప్రజాభూమి
జనరల్ 11
ఆదివారం 15 ఫిబ్రవరి 2025

# కాటి కోటేశ్వర శివరాత్రి మహోత్సవ వేడుకలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు - కాటి కోటేశ్వర దేవాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

### శివరాత్రి మహోత్సవ వేడుకలు అందరూ కలిసికట్టుగా ప్రశాంతంగా జరుపుకోవాలి..జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్



ప్రజాభూమి, ధర్మవరం

తాడిమర్రి మండలంలోని కాటి కోటేశ్వర దేవాలయంలో ఆదివారం నుండి ప్రారంభమయ్యే శివరాత్రి మహోత్సవ వేడుకలు సందర్భంగా భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారు ఆదేశించారు. శనివారం జిల్లా ఎస్పీ కాటి కోటేశ్వర దేవాలయాన్ని సందర్శించారు. అనంతరం ధర్మవరం డిఎస్పీ హేమంత్ కుమార్ తో కలిసి బందోబస్తుని సమీక్షించారు. దేవాలయ వెలుపల, ప్రాంగం ప్రాంతాలలో వేడుకల ఏర్పాట్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ శివరాత్రి వేడుకలు దేవాలయంలో మూడు రోజులపాటు జరుగుతున్న నేపథ్యంలో భారీ



సంఖ్యలో భక్తులు హాజరవుతారని భావించి నిర్వహణ, భోజనశాల, బ్యారికేడింగ్, పార్కింగ్, తదితర ఏర్పాట్లను సమీక్షించి తగు సూచనలు చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్తలతో దేవాలయం మరియు పరిసరాలలో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు, డ్రోన్ల , నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. అలాగే అన్ని విభాగాలతో సమన్వయం చేసుకునీ అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. దేవాలయంలో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. భక్తుల పట్ల సిబ్బంది గౌరవంగా మెలగాలని సూచించారు. చిల్లవారి పల్లి గ్రామ ప్రజలతో మాట్లాడిన ఎస్పీ అందరూ ఈ శివరాత్రి వేడుకలు కలిసికట్టుగా ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా సమస్యలు సృష్టించాలని చూసిన గొడవలు పడిన అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమ పరిశీలనలో, జిల్లా ఎస్పీతో పాటు, ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, సిఐ సునీత, ఎస్ఐ నాగవేణి పాల్గొన్నారు.

# మెడికల్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -ఔషధ నియంత్రణ అధికారి కార్యాలయం ముందు సిపిఐ ధర్నా




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎలాంటి నియంత్రణ లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మెడికల్ మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో ఉన్న ఔషధ నియంత్రణ అధికారి కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, పట్టణంలో మెడికల్ మాఫియా పేట్రేగిపోతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 పైసల విలువైన ట్యాబ్లెట్లను రూ.5 నుంచి రూ.10 వరకు విక్రయిస్తూ ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఫార్మాసిస్టులు లేకపోయినా నకిలీ సర్టిఫికెట్లతో మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారని, అలాంటి షాపులను వెంటనే సీజ్ చేసి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందకపోవడంతో రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు లేదా బెంగళూరు, అనంతపురం వంటి నగరాలకు రిఫర్ చేస్తున్నారని విమర్శించారు. ప్రజల అనారోగ్యాన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు వసూలు చేస్తూ దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. హిందువులు దేవాలయాలకు, ముస్లింలు మసీదులకు, క్రైస్తవులు చర్చిలకు వెళతారని, అయితే అన్ని మతాలవారు ఆశ్రయించేది వైద్యులను మాత్రమేనని, అలాంటి పవిత్ర వృత్తిని కొందరు వ్యాపారంగా మార్చడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు విద్య, వైద్యం అందరికీ ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చలపతి, లేపాక్షి మండల కార్యదర్శి గౌతమ్, ఏఐవైఎఫ్ నాయకుడు రాజా, సిపిఐ నాయకులు సురేష్, జియా, జిలాన్, నూర్ మొహమ్మద్, నౌషద్, రవూఫ్, జయప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ప్రజల చిరకాల కోరిక, మా నాన్న స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి సంకల్పమైన 'శివం టు శివం' రోడ్డు ప్రారంభం





ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి ప్రముఖ పుణ్యక్షేత్రమైన దేవస్థానం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , కలెక్టర్ , ఆలయ పాలకమండలి సభ్యులు కూటమి నాయకులతో కలిసి ఈ నూతన రోడ్డును ప్రజా సేవకు అంకితం చేశాము. ఈ రోడ్డు అందుబాటులోకి రావడంతో భక్తులకు ట్రాఫిక్ సమస్యలు తొలిగిపోవడమే కాకుండా, మన క్షేత్రానికి సరికొత్త ఆధ్యాత్మిక శోభ రానుంది. ప్రారంభోత్సవం అనంతరం మంత్రి ఆనం అన్నతో కలిసి నేనే స్వయంగా బైక్ నడుపుతూ రోడ్డు అంతా పరిశీలించాను. ఈ మార్గాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గ అభివృద్ధికి నా కృషి నిరంతరం కొనసాగుతుంది.

# చీకట్లో చిత్తూరుకండ్రిగ

### - పట్టించుకోని విద్యుత్ అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

నారాయణవనం మండలంలోని చిత్తూరు కండ్రిగ గ్రామంలో గత ఐదు రోజులుగా కరెంటు లేక ప్రజలు చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎల్ సి తీసుకోకుండా లెవెన్ కె.వి లైన్ కింద ఉన్న పాత కరెంటు పోల్స్ తొలగించకపోవడం వల్ల పెద్ద లైనుపై పడి ఎల్ టి లైన్ లో టచ్ అవడంతో గ్రామంలోని 10 వీధిలైట్లు ఖాళీ అయిపోయిందని, సంబంధిత ఏ ఈ, పంచాయతీ సెక్రెటరీ లకు తెలియజేసిన ఇప్పటివరకు ఎవరు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చీకట్లో ఉన్న చిత్తూరు ఖండిక గ్రామాన్ని వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులు సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన కు దిగుతామని హెచ్చరించారు.

# రాష్ట్ర ప్రభుత్వం తరపున పరమేశ్వరునికి జ్ఞాన ప్రసూనాంబిక అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పణ





ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని, ఈ రోజు మన శ్రీకాళహస్తి క్షేత్రంలో కొలువై ఉన్న ఆ పరమేశ్వరునికి మరియు జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , జిల్లా కలెక్టర్, ఎస్పీ , ఆలయ పాలకమండలి సభ్యులు కూటమి నాయకులతో కలిసి ఈ పట్టువస్త్రాల ఊరేగింపులో పాల్గొని స్వామి, అమ్మవార్లకు సమర్పించడం జరిగింది. బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. ఆ పరమశివుని కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



# బలిజ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి విరాళాల వెల్లువ -- 22న భూమిపూజ



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

బలిజ సంక్షేమ సంఘం భవన నిర్మాణ కార్యక్రమానికి బలిజ కుటుంబాల పెద్దలు, వాకర్స్ బలిజ సభ్యులు విరాళాలతో ముందుకు వచ్చారు. అంజిమేడు గ్రామానికి చెందిన తిరుమల శెట్టి నరేష్ రాయల్ రూ.10,000 విరాళంగా అందజేశారు. కార్యక్రమానికి హాజరైన పెద్దలందరికీ గరికపాటి చంద్రశేఖర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. 22వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు భూమిపూజ నిర్వహించనున్నట్లు వెల్లడిస్తూ, బలిజ కుటుంబ సభ్యులందరూ కుటుంబసమేతంగా హాజరై సంఘం ఏర్పాటు చేసే అల్పాహార విందులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# తిమ్మమ్మ మర్రిమాను ఆలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ...



ప్రజాభూమి, ఎన్ పి కుంట

సత్యసాయి జిల్లా తిమ్మమ్మ మర్రిమాను ఆలయాన్ని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ శనివారం సందర్శించి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం శివరాత్రి మహోత్సవం పురస్కరించుకొని భద్రత ఏర్పాట్లకు సంబంధించి



కదిరి, డిఎస్పీ శివన్నారాయణ స్వామి, తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. మూడరోజులు పాటు జరిగే ఈ ఉత్సవాల కోసం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా భారీకేడింగ్, పార్కింగ్ తదితర ఏర్పాట్లను నమీక్షించి సూచనలు చేశారు. శనివారం సాయంత్రం నుంచి భద్రత ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, అన్ని విభాగాలతో సమన్వయం చేసుకొని ఎటువంటి ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీ కెమెరాలు, డ్రోన్, నైట్ విజన్ డ్రోన్ల ద్వారా నిఘా ఉంచుతామన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ స్పష్టం చేశారు. అన్ని శివ క్షేత్రాలలో శివరాత్రి పండుగ సందర్భంగా పోలీస్ శాఖ భద్రతపరంగా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. జిల్లా ఎస్పీ వెంట కదిరి డిఎస్పీ శివన్నారాయణ స్వామి, సిఐలు నిరంజన్ రెడ్డి ,నాగేంద్ర , ఎస్ఐలు, నరసింహులు ,మక్బూల్ సుమతి ,కృష్ణమూర్తి సిబ్బంది ఉన్నారు

# దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని శనివారం వివిధ వర్గాలు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక అంబేద్కర్ భవన్ లో దామోదరం సంజీవయ్య చిత్రపటానికి దళిత సంఘాల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చర్మకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్, ఆర్ఎస్పీ నాయకులు శ్రీనివాసులు, కౌన్సిలర్ నాగేంద్రమ్మ, నారాయణ, కెవిపిఎస్ నాయకులు రమణ మాట్లాడుతూ, దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెదపాడు గ్రామంలో 1921 సంవత్సరంలో ఫిబ్రవరి 14న అన్నయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించారని తెలిపారు. పిన్నవయసులోనే దళిత ముఖ్యమంత్రిగా ఏకగ్రీవం ఎన్నికపై భావితరాలకు ఆయన ఆదర్శమని కొనియాడారు. దామోదరం సంజీవయ్య జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చి భవిష్యత్తు తరాలకు నిస్వార్థ నాయకుని పరిపాలన చరిత్రను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# వైకాపా నాయకుడిని పరామర్శించిన గుడ్డంపల్లి వేణు రెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండలం మలుగూరు గ్రామ పంచాయతీ గ్రామ కమిటీ సభ్యులు నరసింహమూర్తిని శనివారం వైకాపా నేత గుడ్డం పల్లి వేణురెడ్డి పరామర్శించారు. నరసింహమూర్తి ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడటంతో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన వెంటనే వేణు రెడ్డి ఆసుపత్రికి చేరుకొని ఆయన్ను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కో - కన్వీనర్ కొల్లప్ప,రాష్ట్ర బూత్ కమిటీ సంయుక్త కార్యదర్శి వరుణ్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మోహన్, మలుగూరు రమణ, రంగపురం శ్రీనాథ్,తదితరులు ఉన్నారు.

# విద్యారంగాన్ని విస్మరించిన కూటమి సర్కారు బడ్జెట్ కేటాయింపులు ..! - ఫీజుల పథకంలో కోత

### బకాయిల ఎగవేత: చెంగల్ రెడ్డి..



ప్రజా భూమి ప్రతినిధి: చంద్రగిరి:

కూటమి ప్రభుత్వం శాసనసభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యారంగాన్ని విస్మరించిందని చంద్రగిరి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెంగల్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యపై చేసిన కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయి. విద్యారంగానికి కేవలం 9.5 శాతం మాత్రమే బడ్జెట్ లో నిధుల కేటాయింపులు చేసి చేతులు దులుపుకున్నది. ముఖ్యంగా ఫీజుల పథకంలో చేసిన కేటాయింపులు విద్యార్థులకి తీవ్ర అన్యాయం చేసింది. గత బకాయిల గురించి ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. గత బకాయిలు ఈ విద్యా సంవత్సరంతో కలుపుకుంటే 8 వేల 900 కోట్ల రూపాయలు ఉన్నాయి. కానీ బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం కేవలం 3 వేల 836 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసింది. మూడు రోజుల క్రితం బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ ద్వారా 1200 కోట్లు విడుదల చేస్తున్నట్లు లోకేష్ చేసిన ట్వీట్ కేవలం ఒక ప్రకటనగా మాత్రమే మిగిలింది. బకాయిలు ఇవ్వకుండా పూర్తి నిధుల కేటాయింపులు విద్యపై చేయకుండా విద్యార్థుల్ని కూటమి సర్కారు తీవ్రంగా వంచించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక విశ్వ విద్యాలయాల పాలక మండళ్ళ సమావేశాలు ఒక్కసారి కూడా జరుపలేదు. తల్లికి వందనం గత సంవత్సరం ఇవ్వాల్సినవి పూర్తి స్థాయిలో లబ్ది దారులకి ఇంకా నేటికీ అందివ్వలేదు.సంక్షేమ హాస్టళ్ళు, గురుకులాలకు చేసిన మూడు వందల కోట్ల రూపాయల కేటాయింపులు విద్యార్థుల సంక్షేమానికి ఏమాత్రం సరిపోవు. హాస్టళ్లలో విద్యార్థులు పౌష్టికాహారం అందక భోజనం చేయలేక పోతున్నారు. వైద్య సదుపాయాలు, కనీసం వసతులు లేని కారణంగా కలుషితమైన వాతావరణం వల్ల అనారోగ్యానికి గురై ఆసుపతుల పాలవుతున్నా కూడా ప్రభుత్వం స్పందించడం లేదు. గత జగన్ ప్రభుత్వం హయాంలో నాడు, నేడు తో పాఠశాలల అభివృద్ధికి విశేషమైన కృషి చేశారు. కూటమి సర్కారు బడ్జెట్ దీన్ని పక్కన పెట్టింది.బాత్ రూమ్, మరుగుదొడ్ల నిర్వహణ, గాలికొదిలేసింది. విద్యారంగాన్ని గాలికొదిలేసి స్వల్ప కేటాయింపులు చేసి విద్యార్థుల్ని బడ్జెట్ కేటాయింపుల్లోతీరని అన్యాయం చేసింది. బడ్జెట్ కేటాయింపుల్లో విద్యార్థులకి జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా కూటమి సర్కారుపైఉద్యమిస్తామని తెలిపారు.

# ఆర్థిక సంక్షోభం నుంచి పురోగతివైపు తీసుకువెళ్లే బడ్జెట్

## పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్లతో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మూడోసారి ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ గాడి తప్పిన వ్యవస్థను ఆర్థిక సంక్షోభం నుంచి పురోగతి వైపు, విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపించే విధంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.మూలధన వ్యయం విషయంలో గత సంవత్సరం రూ.39,498 కోట్ల నుండి 16 శాతం పెంచి రూ.53,917 కోట్లకు చేర్చడం ప్రభుత్వం అభివృద్ధి పట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని నాదెండ్ల మనోహర్ తెలిపారు.అదేవిధంగా పన్నుల ద్వారా రెవెన్యూ వసూళ్ళు గత సంవత్సరం రూ.98,025 కోట్ల నుండి రూ. 1,25,846 కోట్లకు పెరగడం రాష్ట్ర ఆర్థిక పునరుద్ధరణలో జరుగుతున్న నిరంతర కృషికి రుజువని ఆయన అన్నారు.సంక్షేమ రంగంలో సూపర్ సిక్స్ పథకాలకు ఎటువంటి రాజీ లేకుండా నిధులు కేటాయించడం, ముఖ్యంగా దీపం పథకం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వంటి కార్యక్రమాలను నిరంతరాయంగా అమలు చేస్తున్న తీరు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రూ.10,950 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోనే 93 శాతం మంది రైతులకు నేరుగా చెల్లింపులు జరపడం భారత దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా నిలిపిందని ఆయన వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.57,000 కోట్లతో 98 ప్రాజెక్టులు వేగంగా సాగుతున్నాయని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో 60 శాతం పురోగతి సాధించి గోదావరి పుష్కరాల నాటికి జాతికి అంకితం చేయనున్నారని నాదెండ్ల మనోహర్ తెలిపారు. నీతి ఆయోగ్ సహకారంతో మూడు ఎకనామిక్ గ్రోత్ కారిడార్లు ఏర్పాటు చేయడం, రాయలసీమలో దేశంలోనే తొలిసారి హార్టికల్చర్ హబ్ స్థాపించడం రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మిలుపైన అడుగులని ఆయన అన్నారు.స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారానికి దోహదపడే ప్రత్యేకమైన సావరిన్ వెల్త్ ఫండ్‌ని రూ.100 కోట్లతో ప్రారంభించడం భారతదేశంలో ఇదే తొలిసారని, ఇది పారిశ్రామికవేత్తలు మరియు పెట్టుబడిదారులకు విశ్వాసం కల్పించే చారిత్రాత్మక నిర్ణయమని ఆయన ప్రశంసించారు. డేటా లేక్ ఏర్పాటు ద్వారా 36 శాఖల నుండి 900 సేవలను మీసేవ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించడం స్పీడ్ ఆఫ్ గవర్నెన్స్ నినాదాన్ని ఆచరణలో చూపిస్తోందని అన్నారు.

వ్యవసాయ రంగానికి రూ.53,752 కోట్లు కేటాయించి ఉద్యానవనాలు, ఆక్వాకల్చర్, ఫిషరీస్, యానిమల్ హస్బెండరీ రంగాలలో కొత్త ఆలోచనలతో మార్పు తీసుకొస్తున్న వ్యవసాయ మంత్రి అచ్చెన్న నాయు డు ని, పంచాయతీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు సాధించి గ్రామసభలు మరియు ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని, పెట్టుబడుల ఆకర్షణలో అద్భుతాలు సృష్టిస్తున్న మంత్రి నారా లోకేష్ ని ఆయన ప్రత్యేకంగా అభినందిం చారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం మరియు దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, భారతీయ జనతా పార్టీ అండదండలు మరియు కేంద్ర ప్రభుత్వ మద్దతుతో కూటమి ప్రభుత్వం గత ఐదేళ్ళలో విధ్వంసమైన రాష్ట్రాన్ని 19 నెలల్లోనే పురోగతి పథంలో పెట్టగలిగిందని నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ఈ సమగ్ర మరియు పురోగమన బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కి జనసేన పార్టీ తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.



# జోయాలుక్కాస్ "బ్రిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ షో"

### 13 ఫిబ్రవరి నుండి మార్చి 1 వరకు నెల్లూరులో !

నెల్లూరు ప్రజాభూమి ప్రతినిధి

ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, ఫిబ్రవరి 13, 2026 నుండి నెల్లూరులోని రామమూర్తి నగర్ షోరూమ్‌లో 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'తో ఆంధ్రప్రదేశ్‌ను అబ్బురపరచడానికి సిద్ధంగా ఉన్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన డైమండ్ నగల తయారీలో నైపుణ్యం, సొగసు మరియు వినూత్నతకు మరపురాని వేడుకగా నిలుస్తుంది.ప్రతిష్టాత్మక పెళ్లి సెట్‌ల నుండి సమకాలీన నిత్య మెరుపుల వరకు, ఈ ప్రదర్శన కాలాతీత సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో మిళితం చేసే ఆభరణాలను ప్రదర్శిస్తుంది.

ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ప్రదర్శన సమయంలో మాత్రమే పరిమిత కాలం వరకు అందుబాటులో ఉంటుంది.జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ: "బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో అనేది వజ్రాల శాశ్వత ఆకర్షణకు మరియు నగల రూపకల్పనలో మా పరిపూర్ణత పట్ల ఉన్న అభిరుచికి నిదర్శనం. నెల్లూరు మా హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది, మరియు పండుగ సీజన్‌లో జరిగే ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, వ్యక్తిత్వం మరియు అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రతిబింబించే డిజైన్‌లను కనుగొనడానికి ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది."ఈ సందర్భంగా, వినియోగదారులు ప్రదర్శన సమ యంలో 1 లక్ష మరియు అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ నగల కొనుగోలుపై ఉచిత బంగారు నాణేన్ని పొందుతారు, ఇది షాపింగ్ అనుభవానికి మరింత శోభను తెస్తుంది.'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' జోయాలుక్కాస్ నెల్లూరు షోరూమ్‌లో మాత్రమే మార్చి 1, 2026 వరకు జరుగుతుంది. సందర్శకులు ఇక్కడ అందమైన వజ్రాల ప్రపంచాన్ని అనుభవించవచ్చు. ప్రతి ఆభరణం లగ్జరీ, ప్రేమ మరియు కలకాలం నిలిచిపోయే అందం యొక్క కథను చెబుతుంది.

# అమ్మవారి బస్సులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈవో సీనా నాయక్



ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె. సీనా నాయక్ శనివారం ఇంద్రకీలాద్రి పరిసరాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా దుర్గా స్నానఘట్టాలను పరిశీలించిన ఆయన, అనంతరం భక్తుల రవాణా సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు దేవస్థానం బస్సును ఆకస్మికంగా తనిఖీ చేశారు.బస్సులో ప్రయాణించి స్వయంగా పరిశీలన: దుర్గా ఘాట్ తనిఖీ అనంతరం, అక్కడే ఉన్న దేవస్థానం ఉచిత బస్సును ఎక్కి ఈవో స్వయంగా ప్రయాణించారు. బస్సులో భక్తులకు అందుతున్న సౌకర్యాలను, సీటింగ్ ఆయన పరిశీలించారు. భక్తులతో ముఖాముఖి: బస్సులో ఉన్న భక్తులతో ఈవో సీనా నాయక్ ముచ్చటించారు. దేవస్థానం రవాణా సేవలు ఎలా ఉన్నాయి? సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంది? ప్రయాణ సమయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? అని ఆరా తీశారు.ప్రయాణ అనుభవంపై విచారణ: కొండపైకి వెళ్లే క్రమంలో భక్తుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. దేవస్థానం అందిస్తున్న సేవలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేయగా, మరిన్ని మెరుగుదలల కోసం వారి నుంచి సూ చనలు స్వీకరించారు.

సిబ్బందికి ఆదేశాలు: భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, బస్సుల ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని వాహన సిబ్బందిని ఈవో ఆదేశించారు. రద్దీ పెరిగిన సమయంలో భక్తులు వేచి ఉండకుండా అదనపు ట్రిప్పులు నడపాలని సూచించారు.భక్తుల సౌకర్యార్థం దేవస్థానం మరిన్ని మెరుగైన వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తుందని, ఏవైనా అసౌకర్యాలు కలిగితే తక్షణమే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఈవో సీనా నాయక్ పేర్కొన్నారు.






# సత్వర అనుమతులతో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్

- పారిశ్రామిక సమగ్రాభివృద్ధిలో జిల్లాను ఆదర్శంగా నిలుపుదాం
- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త దిశగా వడివడిగా అడుగులేద్దాం
- తాజాగా 21 క్లెయిమ్‌లకు రూ. 1.66 కోట్ల ప్రోత్సాహకాలకు ఆమోదం
- డీఐఈపీసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటుకు సత్వర అనుమతులు జారీచేస్తూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్ఫూర్తితో అడుగులేద్దామని.. పారిశ్రామిక అభివృద్ధిలో జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శనివారం గుంటుపల్లిలోని రైజ్ కేంద్రంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. పారిశ్రామిక అనుమతులు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలు తదితరాలతో పాటు వివిధ పారిశ్రామిక చేయూత పథకాల అమలుపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి విశేష కృషిచేస్తోందని.. ఆ వేగాన్ని సమన్వయ శాఖల అధికారులు అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అన్ని కోణాల్లో పెట్టుబడిదారులకు అవసరమైన సహాయసహకారాలను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర సాకారానికి పారిశ్రామిక అభివృద్ధి కీలకమని.. జిల్లాలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులతో ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధిపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. వివిధ అనుమతులకు సంబంధించి సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వస్తున్న దరఖాస్తులను నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా వివిధ పారిశ్రామిక అభివృద్ధి విధానాల కింద 21 క్లెయిమ్‌లకు రూ. 1.66 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలకు తాజాగా కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అత్యుత్తమ వాతావరణం రాష్ట్రంలోనూ జిల్లాలోనూ ఉందన్నారు. ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ పథకాల అమల్లో పురోగతిని కమిటీలో చర్చించి.. దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు, యూనిట్ల ప్రారంభానికి కలెక్టర్ లక్ష్మీశ దిశానిర్దేశం చేశారు. మహిళలను ప్రోత్సహించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా ప్రభుత్వం చేయూతనిస్తోందని, ఆర్థిక సాధికారతకు భరోసా కల్పిస్తుందనే నమ్మకాన్ని కల్పించేందుకు రైజ్ కేంద్రంలో ఈసారి డీఐఈపీసీ సమావేశం నిర్వహించినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, వాసిరెడ్డి మురళీ కృష్ణ (ఫ్యాప్సియా), కనకదుర్గ (అలెప్), ఎం.సుదర్శన్ (డీఐఏ), రాజకుమారి (డిక్కీ), ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, పీసీబీ ఈఈ పి.శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ప్రతులకు ప్రత్యేక పూజలు

ప్రజాభూమి ప్రతినిధి
విజయవాడ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, నేడు ఉదయం రాష్ట్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు విజయవాడలోని కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ వారి పాదాల చెంత బడ్జెట్ ప్రతులను ఉంచి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉన్నతాధికారులు.పాల్గొన్నారు పీయూష్ కుమార్ ఐఏఎస్. ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ పి ఎఫ్ ఎస్. డి. రోనాల్డ్ రోస్ ఐఏఎస్. కార్యదర్శి, ఆర్థిక శాఖ.సూరజ్ గనోరే ఐఏఎస్..గౌతమ్ అల్లాడ ఐఏ & ఏ ఎస్.ఆలయానికి విచ్చేసిన అధికారులకు ఆలయ ఈవో శీనా నాయక్ ఘనస్వాగతం పలికి, వారిని అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లారు. అర్చకులు బడ్జెట్ ప్రతులకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం అధికారులకు తీర్థప్రసాదాలు అందజేశారు.దర్శనం అనంతరం అధికారులకు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. రాష్ట్ర అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ రూపొందించిన ఈ బడ్జెట్ నిర్విఘ్నంగా అమలు కావాలని అధికారులు ఈ సందర్భంగా ప్రార్థించారు.





# 16 న కెనాల్ రోడ్ లో వైభవంగా రథోత్సవం

## శ్రీ కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వన్ టౌన్ కెనాల్ రోడ్ లో రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీ కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ అధ్యక్షులు బచ్చు వెంకటలక్ష్మి వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బయన శ్రీ రాజేష్ వెల్లడించారు. శనివారం పాత శివాలయం సమీపంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ భవన ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షులు బచ్చు వెంకటలక్ష్మి వరప్రసాద్ ప్రధాన కార్యదర్శి బయన శ్రీ రాజేష్ ఉపాధ్యక్షులు వల్లం కొండ వీరముని బ్రహ్మానందరావు, వల్లకొండ ప్రసాద్, సహాయ కార్యదర్శి బొలిశెట్టి జగన్మోహనరావు (గుప్తా), కోశాధికారి చల్లా హరి నారాయణ తో పాటు కమిటీ సభ్యులు పాల్గొని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవ ఆహ్వానశుభ పత్రికను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా బచ్చు వెంకటలక్ష్మి వరప్రసాద్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో ఆర్యవైశ్యులచే 155 సంవత్సరాలుగా శ్రీ కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ సేవలు అందిస్తుందని తెలియజేశారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి భక్తులకు భోజన, వసతి సౌకర్యాలు, పేద వైశ్యులలో విద్యా వ్యాప్తి, పేదంటి ఆర్యవైశ్య ఆడ బిడ్డలకు వివాహ ఖర్చులు అందజేస్తున్నట్లు తెలియజేశారు.కమిటీ నేతృత్వంలో మహాశివరాత్రి మరుసటి రోజున రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, శ్రీ వసంత మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానం ఉత్సవమూర్తులను వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు నడుమ తోడ్కొని ఏకత్రాటిన రథంపై కొలువు తీర్చి కెనాల్ రోడ్ లో కనుల పండుగగా రథోత్సవం నిర్వహిస్తామని తెలియజేశారు. రథం ప్రారంభోత్సవానికి ఎండోమెంట్ మినిస్టర్ ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ కేశినేని శివనాథ్, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు , ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, బోండా ఉమా, గద్దె రామ్మోహన్,ఆర్యవైశ్య కార్పొరేషన్ డూండి రాకేష్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎండోమెంట్ కమిషనర్ కే చంద్రమోహన్ లను ముఖ్యఅతిథులు గా ఆహ్వానించినట్లు వెల్లడించారు. మంగళ వాయిద్యాలు, విచిత్ర వేషధారణలు, సాంప్రదాయ, బేతాళ నృత్య ప్రదర్శనలు రథోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నట్లు పేర్కొన్నారు. విజయవాడ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రథోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



# అంతర్ జిల్లా దొంగల నుండి 51 మోటార్ సైకిళ్ల స్వాధీనం

## కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం

కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు, పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డి. శ్రీహరిరాజు పర్యవేక్షణలో ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సూర్య అప్పారావు ఆధ్వర్యంలో అన్నవరం పోలీసు సిబ్బంది అంతర్ జిల్లా మోటార్ సైకిల్ దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 15 పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగిలించబడిన 51 మోటార్ సైకిళ్లను రికవరీ చేయటం జరిగింది.అరెస్టు చేసిన ముద్దాయిలు దాసరి దుర్గాప్రసాద్ సోమేశ్వరం గ్రామం, రాయవరం మండలం అని తెలిపారు. (ఏ2.శాఖా ప్రసాద్ సోమేశ్వరం గ్రామం, రాయవరం మండలం. (ఏ 2) రిసీవర్ నల్లమిల్లి దొరస్వామి రెడ్డి సోమేశ్వరం గ్రామం, రాయవరం మండలం గా చెప్పారు.ఏ 1 పై 41 పాత కేసులు, ఏ 2 పై 5 పాత కేసులు నమోదై ఉన్నవన్నారు.

రికవరీ చేసిన 51 మోటార్ సైకిళ్ల అంచనా విలువ సుమారు రూ. 24.33 లక్షలు ఉంటాయన్నారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన హెచ్‌సి 2595 ఎస్.వి. రమణ, పిసి-1372 ఎం. నాగేశ్వరరావు, పిసి-3630 ఎన్. శ్రీను, హెచ్‌జి-816 కె. నాగేశ్వరరావు, హెచ్‌జి-711 పి. అచ్యుతరామ్, హెచ్‌జి-1021 పి. సత్తిబాబు లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.దొంగిలించబడిన తమ వాహనాలు రికవరీ చేసి అప్పగించినందుకు బాధితులు పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

## వెంకట్రావు ని పరామర్శించిన నియోజకవర్గ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అమలాపురం రూరల్,సాకర్రు గున్నేపల్లి గుండెకు స్టంట్ వేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న గోసంగి వెంకట్రావు ని కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న అమలాపురం నియోజకవర్గం కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్. మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు గుత్తుల చిరంజీవి, మద్దింశెట్టి రాంబాబు నాగా బత్తుల కొండబాబ,నాగ బుత్తుల రాము, కేత సాయి బాబు, కేతా శివన్నారాయణ, మద్దింశెట్టి ప్రసాదు, గోసంగి ఏడుకొండలు కాండ్రేగుల నాగేశ్వరావు,ముత్తాబత్తుల సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం ప్రమాదకరం



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

అతివేగం ప్రమాదకరమని హెచ్చరికలు చేస్తున్నా వాహన చోదకులు అజాగ్రత్తలు, నిబంధనలు పాటించని కారణంగా అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయి అని కొవ్వూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. ఆయన మహా శివరాత్రి సందర్భన్గా తాళ్లపూడి వైపు పర్యటించిన ఆయన సుమారు లక్ష రూపాయల వరకు నిబంధనలు పాటించని వారినుంచి జరిమానాలు విధించి వసూలు చేశామని తెలిపారు. శివరాత్రి సంధర్భంగా పట్టిసీమ తిరునాళ్ళ కొరకు అనేక వాహనాలు రకపోకల్తో రద్ధిగా మారే పరిస్థితుల్లో వాహన దారులు చాలా అప్రమత్తంగా ఉండి ప్రమాదాల బారిన పడకుండా నిదానంగా, నిబంధనలు మేరకు నడపాలని సూచించారు.

## పుష్కర్ ఘాట్ రేవులో శివరాత్రి స్నానాలకు ఏర్పాట్లు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

మహా శివరాత్రి సంధర్భంగా గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సుభద్ర వెల్లడించారు. తాళ్లపూడి గోదావరి నదికి వెళ్లే దారి లో పారిశుధ్య కార్యక్రమాలు, గోధావరి రేవులో భక్తులు బట్టలు మార్చుకునెందుకు వీలుగా ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు.

## పితాని బాలకృష్ణను పరామర్శించిన మాజీ ఎంపీ చింతా అనురాధ



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అమలాపురం నియోజకవర్గం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైయస్ఆర్సీపీ సీఈసీ మెంబర్ పితాని బాలకృష్ణ భార్యను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ.

## డిఎన్ఎఫ్ సేవలు అభినందనీయం

- గృహనిర్మాణానికి దేగల నాగేంద్ర ఫౌండేషన్ ఆర్థిక సహాయం.
- సర్పంచ్ తిరుమల వేణి చేతుల మీదుగా రూ 25 వేలు అందజేత.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

రామచంద్రపురం నియోజకవర్గంలో దేగల నాగేంద్ర ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయమని నియోజకవర్గంలో పలువురు కొనియాడుతున్నారు.ఈమేరకు కాజులూరు మండలం బంధనపూడి గ్రామ సర్పంచ్ తిరుమల వేణి సత్యనారాయణ కుమారుడు జనసేన యువనేత దేగల నాగేంద్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగేంద్ర ఆపన్నులకు సహాయం చేయడంలో ముందుంటారు. ఈతరహాలో ఆయన మరో అడుగు ముందుకు వేసి నిరుపేద కుటుంబానికి గృహనిర్మాణానికి నేను సైతం అంటూ 25 వేల రూపాయలు అందజేసి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.వివరాల్లోకి వెళితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు రోజు కె.గంగవరం మండలం సత్యవాణి గ్రామంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ సహకారం, గ్రామస్తుల సంపూర్ణ మద్దతుతో తడాల శేషవేణి కుటుంబానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆ కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ విషయాన్ని కాజులూరు మండలం, బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేణి తనయుడు జనసేన యువనేత దేగల నాగేంద్రకి తెలియజేయగా వెంటనే నాగేంద్ర స్పందించారు.దీతో ఆయన స్థాపించిన డిఎన్ఎఫ్ సంస్థ తరపున కృష్ణవేణి గృహనిర్మాణానికి రూ. 25,000 ఆర్థిక సహాయం ప్రకటించారు. దీంతో ఈ ఆర్థిక సహాయాన్ని నాగేంద్ర తల్లి దండ్రులు బందనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు.దీంతో నాగేంద్ర తరచుగా చేస్తున్న సేవలకు నియోజకవర్గంలో పలువురు అభినందనలు తెలియజేశారు అలాగే దాత సహాయాన్ని అందుకున్న వారు కృతజ్ఞతలు తెలిపారు.

## గోదావరి రేవుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

గోదావరి నదిలో ఓ దుర్ఘటన జరిగి సరిగా సంవత్సరం. తాళ్లపూడి మండలం తాడిపూడి కి చెందిన యువకులు గోదావరి నది లో మహా శివరాత్రి స్నానం కోసం గోదావరి నది లోకి వెళ్లి యువకులు మృతి ఈ ప్రాంతం లో పెద్ద అలజడి కలిగించింది. అయితే ఆ ప్రదేశం ఇసుక రీచ్ కావటం తో ఈ ఏడాది మహా శివరాత్రి సందర్భం లో అధికారులంతా వాటి పైనే దృష్టి పెట్టారు. నిన్న పోలీస్ శాఖ, ఈ రోజు రెవెన్యూ శాఖ పర్యవేక్షన చేశారు. ఇసుక రాంప్ లన్ని మూత వేయించారు. అంతే కాక ఇసుక రీచ్ లన్నిటి వద్ద, తాళ్లపూడి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య అద్వర్యం లో హెచ్చరిక బోర్డ్ లు ఏర్పాటు చేశారు. సిబ్బందికి ప్రత్యేక డ్యూటీ లు వేసారు. ఇక మహా శివరాత్రి స్నానాలకు గోదావరి రేవుల వద్ద కూడా సిబ్బంది ని ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎటువంటి దుర్ఘటన జరగకూడదన్నది అధికారుల ఆలోచన. గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో తామ్ టామ్ కూడా వేయించి హెచ్చరికలు చేశారు

## రావులపాలెంలో రోడ్డు ప్రమాదం...యువకుడు దుర్మరణం



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం లో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన అమలాపురం రోడ్డులో బెంగుళూరు అయ్యంగార్ బేకరీ సమీపంలో చోటుచేసుకుంది. టౌన్ సీఐ శేఖర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం, కొమరాజులంక వైపు నుండి రావులపాలెం వైపు వస్తున్న ఏపీ05సీడీ0124 నెంబర్ మోటార్ సైకిల్‌ను వెనుక నుంచి ఏపీ05యు 6478 నెంబర్ ట్రాలీ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఊబలంకకు చెందిన కర్రి అనిల్ రెడ్డి (19) ఘటనాస్థలంలోనే మృతి చెందగా, మోటార్ సైకిల్‌పై వెనుక కూర్చున్న బిల్లా లోకేశ్వర సూర్య రాజు గాయపడ్డాడు అతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. లోకేశ్వర సూర్య రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ డి.జి. శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ శేఖర్ బాబు తెలిపారు.

## పూల్వామా దాడులకు సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో నిరసన



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

2019 పిబ్రవరి 14వ తేదీన పుల్వామా దాడులకు నిరసనగా భారత్ జరుపుకొనే బ్లాక్ డే నుడా బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులు,గ్రామస్థులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు మాట్లాడుతూ 2019 పిబ్రవరి 14న సరిగ్గా ఏడు సంవత్సరముల క్రితం భారత్ ఆర్.పి ఎఫ్ సైనికులు బస్సులలో కాశ్మీర్ నుండి శ్రీనగర్ వెళ్తుండగా మార్గ మధ్యలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద ముష్కర మూకలు ఆత్మహుతి దాడులతో 40 మంది భారత్ సైనికులను హతమార్చింది.ఈ సంఘటన దృష్ట్యా భారత్ బ్లాక్ డే గా జరుపుకుంటుం ది.అప్పటి ప్రధాని నరేంద్ర మోదీ 2019 పిబ్రవరి 25 న ప్రతీకార చర్యగా పాకిస్తాన్ గడ్డలోకి ప్రవేశించి సర్జికల్ దాడులు నిర్వహించి 300 మంది పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను భారత సైనికులు హతమార్చారని సర్పంచ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిద్యార్థులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పనులు పురోగతిపై సమీక్ష

వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై అధికారులతో విస్తృత సమీక్ష సమావేశం.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

నియోజకవర్గంలోని నాలుగు మండలాల అభివృద్ధి పనుల పురోగతిపై వాడపాలెంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంబంధిత నాలుగు మండలాల ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఏపీఓలు, ఇంజినీరింగ్ సిబ్బంది హాజరయ్యారు. సమావేశంలో ప్రస్తుతం నియోజకవర్గంలో కొనసాగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణాలు, గ్రామీణ తార్ రోడ్లు, హెల్త్ క్లినిక్ భవనాలు, పంచాయతీ, నీటి సరఫరా పథకాల పనులపై విస్తృతంగా చర్చించారు. ఇప్పటికే ప్రారంభమైన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యతకు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. అలాగే త్వరలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ఈ సమావేశంలో ప్రణాళికలు రూపొందించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు నేరుగా ఉపయోగపడే పనులను ముందుగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి మండలంలో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు.

ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ పారదర్శకంగా పనులు నిర్వహించాలని, అధికారుల మధ్య సమన్వయం ఉండాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ప్రజల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు.

## పాత్రికేయులును పరామర్శించిన కుంచే రమణారావు



ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం

డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామానికి చెందిన ప్రజాభూమి విలేకరి వాకపల్లి వెంకటేశ్వర రావు(లాడెన్) ఇటీవలే కాలంలో గుండె సంబంధిత ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ శనివారం వారిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయం అందచేసిన నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు మరియు గుడ్ సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంచే రమణారావు మరియు ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, మాజీ సర్పంచ్ నక్క సంపత్ కుమార్, పందిరి సుబ్బరాజు, నేరేడుమెల్లి శ్రీనివాసరావు, నరేష్, పొద్దోకు శ్రీధర్, బడుగు దొరబాబు, పరమట రాజు, మేట్టి. శ్రీను, ఏనుగుపల్లి ప్రసాద్, పరమట రాజు ,సువర్ణ, బోయిడి అంజి, వాకపల్లి మున్నా, వాకాపల్లి బబ్బులు, బల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహానికి చిరునామా ఆరుగోలను ఐకాన్స్ -2001



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

ఆరుగోలనులో 10వ తెగరగతి చదువుకున్న సమయం లో మిత్రుడు అయిన పీతల రత్నకుమార్కు ఇటీవల యాక్సిడెంట్ అయ్యి రెండు కాళ్ళకి ఆపరేషన్ అయిన నెపద్యంలో మిత్రులంతా కలిసి ఖండవల్లి లో నివాసం ఉంటూన్న స్నేహితుడు రత్న కుమార్ ని కలిసి క్షేమ సమాచారం అడిగి కష్టం లో ఉన్న స్నేహితుని కోసం, చదువుకున్న 2001 టెన్త్ బ్యాచ్ మిత్రులు కలిసి వారి వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేసి 56,500 ఆర్థిక సహాయం అంధ చేశామని ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు అన్నారు. రత్న కుమార్ స్నేహితుల చేసిన సహాయం మరచి పోకుండా ఉండాలని, ఆ మొత్తాన్ని తన ఇద్దరు ఆడపిల్లల మీద ఫిక్స్ డిపాజిట్ చేయమని కోరాడని, ఇబ్బందులు వున్నా కూడా ఇద్దరు ఆడపిల్లల రక్షణ నిమిత్తము, వాళ్ల మేజర్స్ అయ్యేవరకు ఫిక్స్ డిపాజిట్ చేయాలని నిర్ణయించామని, పిల్లల భవిష్యత్ కు కూడా ఆసారా అవుతుందని సంతృప్తి వ్యక్తం చేశారని ఎంపీపీ తెలిపారు.

## బ్రహ్మ లింగం చెరువులో మృతదేహం లభ్యం



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు శనివారపుపేట శాతవాహన నగర్‌కు చెందిన ఆలపాటి నాగేశ్వరరావు (58) మృతదేహం కృష్ణాజిల్లా గన్నవరం మండలం చిక్కవరం సమీపంలోని బ్రహ్మయ్య లింగం చెరువులో శనివారం లభ్యమైంది. ఈ నెల 9న ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి వెళ్లిన ఆయన తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, పోలీసులు ప్రత్యేక బృందంతో విచారణ చేపట్టి సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా చెరువు వద్ద ద్విచక్ర వాహనం గుర్తించారు. అనంతరం మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రి కు తరలించారు. నాగేశ్వరరావు ఏలూరులో గాయత్రి ఫైనాన్స్ నిర్వహించేవారని తెలిసింది. ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# పీఎం విశ్వకర్మ యోజన ఎగ్జిబిషన్-కమ్-ట్రేడ్ ఫెయిర్ వాలెడిక్టరీ ఘనంగా ముగింపు

## మూడు రోజుల్లో రూ.3 లక్షల విక్రయాలు నమోదు

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

ఎం ఎస్ ఎం ఈ – డి ఎఫ్ ఓ సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, విశాఖపట్నం వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహించిన పీఎం విశ్వకర్మ ఎగ్జిబిషన్–కమ్–ట్రేడ్ ఫెయిర్ కార్యక్రమం ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు మూడు రోజుల పాటు విజయవంతంగా సాగింది. శనివారం ఎస్ కే వి టీ గవర్న మెంట్ డిగ్రీ కాలేజీ లో వాలెడిక్టరీ మరియు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

**మూడు రోజుల ప్రదర్శన ముఖ్యాంశాలు**

పీఎం విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు 50 స్టాళ్లు ఉచితంగా కేటాయింపు కళాకారులకు మార్కెటింగ్ సహాయం, హస్తకళలు, సంప్రదాయ కళా వస్తువుల ప్రదర్శన మరియు విక్రయాలు బి 2బి, బి 2సి వ్యాపార సంబంధాల అభివృద్ధి పీఎం విశ్వకర్మ బ్రాండ్ నిర్మాణం, వినియోగదారుల వర్గం విస్తరణ ఈ ప్రదర్శనకు సామాన్య ప్రజలు, హోల్‌సేల్ మరియు రిటైల్ వ్యాపారులు (ప్రత్యేకంగా బి 2బి ), భవిష్యత్ అవకాశాల కోసం విచారణకు వచ్చిన కళాకారులు, రుణాలు–స్టైపెండ్–శిక్షణపై సమాచారం కోసం వచ్చిన లబ్ధిదారులు విస్తృతంగా హాజరయ్యారనీ ఎమ్ ఎస్ ఎమ్ ఈ జాయింట్ డైరెక్టర్ ఎస్ సెంథిల్ కుమార్ తెలియ చేశారు.భారతదేశపు కళాకారులు, శిల్పకారుల ఘన వారసత్వాన్ని ఈ ప్రదర్శన ప్రతిబింబించింది.వాలెడిక్టరీ కార్యక్రమం ఫిబ్రవరి 14న జరిగిన ముగింపు కార్యక్రమానికి కొనసీమ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ డి. అరుణ ముఖ్య అతిథిగా హాజరై కళాకారులు ఇటువంటి మరిన్ని ప్రదర్శనల్లో పాల్గొని తమ ఆదాయాన్ని, మార్కెట్ పరిధిని పెంచుకోవాలని సూచించారు.జార్జ్ బాబు, పొలుమూరి రమణ పాల్గొన్న వారికి, కళాకారులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించారు. మరింత విస్తృత ప్రచారం అవసరమని కొందరు ఎగ్జిబిటర్లు అభిప్రాయపడ్డారు.ఎం.ఎస్.ఎం.ఈ అడ్వైజర్ ఎ. జార్జ్ బాబు మాట్లాడుతూ మూడు రోజుల




ప్రదర్శన విజయవంతంగా సాగిందన్నారు. కళాకారులకు మార్కెట్ అవకాశాలు లభించడంతో పాటు, వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా సంప్రదాయ కళాకారులకు స్థిరమైన ఆదాయం, విస్తృత మార్కెట్ అందించడమే లక్ష్యమని తెలిపారు.

ఈ కార్యక్రమ సమన్వయకర్త, సహాయ దర్శకులు చంద్ర మౌళి జంగం ఓటు ఆఫ్ థ్యాంక్స్ ప్రతిపాదించి, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కళాకారులు, ఎగ్జిబిటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంగణం, సౌకర్యాలు కల్పించిన ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపాణ్యం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ప్రేక్షకుల హాజరు విక్రయాలు మొదటి రోజు 600 మంది రెండవ రోజు 500 మంది మూడవ రోజు 450 మంది మూడు రోజులలో కళాకారులు సాధించిన సగటు విక్రయాలు సుమారు 3 లక్షల రూపాయలు గా నమోదయ్యాయి.ఈ కార్యక్రమం పీఎం విశ్వకర్మ పథకం లక్ష్యాలను బలపరుస్తూ సంప్రదాయ కళాకారులకు మార్కెట్ అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించింది

ప్రజాభూమి

జనరల్ 14

శనివారం 14, ఫిబ్రవరి 2026

## సోమవారం కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ యథావిధిగా జిల్లా,డివిజన్,మండల స్థాయిలో రెవెన్యూ క్లినిక్ నిర్వహణ

**-కలెక్టర్ కీర్తి చేకూరి**



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

సోమవారం ఫిబ్రవరి 16వ తేదీన జిల్లా కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ కార్యక్రమం యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే విధంగా జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో కూడా పీజీఆర్ఎస్ కార్యక్రమాలు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు.అదే సమయంలో జిల్లా, డివిజన్, మండల పరిధిలో రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి తమ అర్జీలను నమోదు చేయవచ్చని తెలిపారు. గతంలో అందజేసిన అర్జీల పరిష్కార స్థితిని కూడా తెలుసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు.

## శ్రీశ్రీశ్రీ మంగళంబికా సమేత ఆది కుంభేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

కాకినాడ సాగర తీరంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ మంగళంబికా సమేత ఆది కుంభేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని భారత యజ్ఞ పీఠం కమిటీ సభ్యులు భక్తులు స్వయంగా జ్యోతిర్లింగాలకు అభిషేకించుకునే విధంగా ఏర్పాట్లను చేశారు. ఈ ఆది కుంభేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు స్వయంగా అభిషేకం చేసుకోవడం వల్ల వారు తృప్తి చెందే విధంగా ఉంటుందని సభ్యులు అన్నారు మహాశివరాత్రి రోజు తెల్లవారుజాము నుంచి ఈ అభిషేకాలు ప్రారంభమై లింగోద్భవ కాలం వరకు కొనసాగుతాయని అలాగే సాయంకాలం సాగర తీరాన స్వామి వారి ఆలయంలో లక్ష దీపాలంకరణ కూడా ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమాలకి భక్తులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలని భారత యజ్ఞపీఠం, కుంబాభిషేకం కుంబాభిషేకం కమిటీ సభ్యులు తెలిపారు.

## కనకదుర్గమ్మ ఆలయం లో ఈవోకి తలనొప్పిగా మారిన ఉద్యోగుల తీరు

**ఎంత కష్టపడి పనిచేసిన ఉద్యోగుల పని తీరు వాళ్ళ ఫలితం సూన్యం**

**ఈవో శీనా నాయక్ బాధ్యతలు చెప్పటినప్పటి నుంచి దుర్గమ్మ ఆలయం లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు**

**ఆలయంలో జరుగుతున్న అనాధికారి దర్శనాలు అడ్డుకున్నారు**

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

500 రూపాయల స్కానింగ్ పాయింట్ లో తానే స్వయంగా కుర్చీ వేసి కూర్చొని వీఐపీలు వివిఐపీ లతో ఆయనతో కూడా స్వయంగా టికెట్స్ కొనుగోలు చేపించి అమ్మవారి ఆలయానికి ఆదాయం పెంచే విధంగా చర్యలు చేపట్టారు.కానీ కొంత మంది ఉద్యోగులు 500 రూపాయల టికెట్లను జిరాక్సు తీపించి ఆ దొంగ టిక్కెట్లలతో యాదేచ్చుగా దర్శనాలు చేపించారు.కానీ నేరుగా దొంగ టిక్కెట్లను ఈవో నే పట్టుకోవడం అమ్మవారి ఆలయంలో ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరిగెతాయి

**ఉద్యోగులు చేసే పనుల వాళ్ళ వరుసగా వివాదాల్లోకి వెళ్లిన ఈవో శీనానాయక్**

ఆలయంలో పవర్ కట్ వివాదం ముగియకముందే అభిషేకానికి వాడే పాలల్లో పురుగులు రావడం 500 దొంగ టికెట్స్ రావడం ఐదో అంతస్తులు కేక్ కట్ చేయడం వంటి విషయాల్లో ఉన్నతాధికారుల దగ్గర దోషిగా నుంచోడం జరిగింది.ఏకంగా పార్కింగ్ కాంట్రాక్టర్ నెల రోజుల వ్యవధిలో ముగ్గురు భక్తులపై దాడులు చేయడం కలకలం రేపింది. ఈవో శీనా నాయక్ ఎంత కష్టపడి పని చేస్తున్న కూడా కొంతమంది ఆలయ ఉద్యోగుల వైఖరి మారలేదు. ఇప్పటికైనా ఆలయ ఉద్యోగులు ఈవో చేస్తున్న అభివృద్ధి పనులను గుర్తించి వారి వారి వైఖరిని మార్చుకోవాలని తోటి ఉద్యోగులు కోరుకుంటున్నారు

# కలెక్టరేట్ లో దామోదరం సంజీవయ్య 105 వ జయంతి వేడుకలు

- మహనీయుల జయంతి వేడుకలుగా నిర్వహించడం ద్వారా వారి ఆశయాల భవిష్యత్ తరాలకు అందించగలం
- ఇంచార్జి డి ఆర్వో ఎస్ భాస్కర్ రెడ్డి




ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

మహనీయుల త్యాగాలు, సేవలను భావితరాలకు చేరవేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా రాష్ట్ర వేడుకలుగా నిర్వహిస్తోందని ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు ఓసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు, జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది.అనంతరం బొమ్మూరు గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థినులు దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాసేవ వంటి విలువలను సమాజంలో నెలకొల్పిన మహనీయుల జీవితం యువతకు దిశానిర్దేశం చేయాలనే ఉద్దేశ్యం అన్నారు . భారత రాజకీయ చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన మహానుభావుడు దామోదరం సంజీవయ్య ని స్మరించుకోవడం గర్వకారణమన్నారు. 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లాలో సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన, తన ప్రతిభా, పట్టుదలతో ఉన్నత స్థానాలను అధిరోహించారని తెలిపారు. 1960లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి, దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించిన గొప్ప నాయకుడని కొనియాడారు. సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్యా అవకాశాల విస్తరణ వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన దూరదృష్టి నాయకుడని పేర్కొన్నారు.పారదర్శక పరిపాలన, ప్రజల సమస్యల పట్ల సానుభూతి, సాధారణ జీవనం-ఉన్నత ఆలోచనలు ఆయన వ్యక్తిత్వానికి ప్రతీకలని తెలిపారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా సేవలందించి ప్రజాహితాన్ని కాంక్షించిన ఆదర్శనీయ రాజకీయ నాయకుడని అన్నారు.విశాఖపట్నంలోని లా కాలేజీకి, హైదరాబాద్‌లోని సంజీవయ్య పార్కుకు ఆయన పేరు పెట్టినప్పటికీ, ఆయన జీవిత విశేషాలు చాలామందికి తెలియని పరిస్థితి ఉందని తెలిపారు.ఈ సందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ, దామోదరం సంజీవయ్య కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆచరిస్తూ సమాజ అభ్యున్నతికి కట్టుబడి పనిచేయడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎండి ఘయాజుద్దీన్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి, ఏఎస్‌వో ఎస్. సత్యనారాయణ, స్థానిక నాయకులు జార్జి అందోని, ఠాగూర్, గిరిజన సంక్షేమ వసతి గృహ ఉపాధ్యాయులు, విద్యార్థులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జీవిత విధానం స్ఫూర్తిదాయకం

**కలెక్టర్ షణ్మోహన్ సగిలి**



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నిరాడంబరత, నిజాయితీ, విలువలతో కూడిన పరిపాలన అందించిన దామోదర సంజీవయ్య జీవిత విధానం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శనివారం కాకినాడ జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో దామోదరం సంజీవయ్య 105వ జయంతోత్సవం ఘనంగా జరిగింది. సంజీవయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో కలిసి ఆయన చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఒక సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించిన దామోదర సంజీవయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా విశేషమైన సేవలు అందించారన్నారు. ఆయనలోని సేవా దృక్పథం, ఉన్నత వ్యక్తిత్వం, మేధా సంపత్తి, రాజనీతిజ్ఞత అనతి కాలంలోనే ఆయనను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాయన్నారు. ప్రభుత్వ సంస్థల నిర్మాణంలో, పలు సంక్షేమ పథకాల అమలు, అనేక నూతన సంస్కరణలకు నాంది పలకడంలో దామోదరం సంజీవయ్య కీలక పాత్ర పోషించారన్నారు. నిజాయితీ, నిరాడంబరత, విలువలకు కట్టుబడి పనిచేసిన ఆయన జీవన ప్రస్థానం నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎరిగేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయం పర్యవేక్షకులు పి.దొర, సీనియర్ అసిస్టెంట్ డి.ప్రసాద్, కుసుమ ఆనంద్, శ్రీను ప్రసాద్ సహాయ సాంఘిక సంక్షేమాధికారి ఇంచార్చి ఎం.ప్రసాదబాబు, వసతి గృహం సంక్షేమ అధికారూలు లోవరాజు, బాబుప్రసాద్, ఉషారాణి, సుదర్శన, రాజేశ్వరి, నాగమణి, కళ్యాణి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు దొంగలు అరెస్టు

**ఒక కారు, ఏడు మోటార్ సైకిళ్ళతో పాటు మొత్తం 15 లక్షల విలువగల చోరీ సొత్తు స్వాధీనం**





ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

కాకినాడ డివిజను కి చెందిన పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను అరెస్టు చేయడమే కాకుండా వారి నుండి ఒక కారు, ఏడు మోటార్ సైకిళ్ళతో పాటు 186 గ్రాముల వెండి వస్తువులు వెరసి మొత్తం సుమారు 15 లక్షల విలువ గల చోరీ సొత్తును రికవరీ చేశారు.పై కేసులకు సంబంధించిన వివరాలను కాకినాడ రూరల్ సిఐ డిఎస్ చైతన్య కృష్ణ శనివారం కాకినాడలోని డిఎస్పీ కార్యాలయంలో వెల్లడించారు.ఈ సందర్భంగా చైతన్యకృష్ణ మాట్లాడుతూ గత రెండేళ్లుగా కాకినాడ జిల్లాలోని కాజులూరు, కరప, కాకినాడ రూరల్ తిమ్మాపురం ఇంకా తొండంగి మండలాల్లో రాత్రిపూటలలో నేరాలు, మోటార్ సైకిల్ దొంగతనాలు, బంగారు, వెండి గొలుసుల దొంగతనాలు జరుగుతున్నాయని వాటిని నియంత్రణపై కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ప్రత్యేక బృందాలను కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్ పర్యవేక్షణలో తనను ఇన్చార్జిగా నియమించి కరప ఎస్సై, గొల్లపాలెం ఎస్సైలతో రెండు బృందాలను ఏర్పాటు చేశారన్నారు.ఈ ప్రత్యేక బృందాల ప్రయత్నాలు చేయడంలో భాగంగా గత కొంత కాలంగా కాకినాడ జిల్లాలోని గొల్లపాలెం, కరప, తిమ్మాపురం, తొండంగి పోలీస్ స్టేషన్లలో బంగారు గొలుసులు దొంగతనం చేస్తూ పట్టు పడకుండా తిరుగుతూ ఉన్న కాకినాడ గైగోలు పాడు ప్రాంతానికి చెందిన పిల్లి సింహాచలం, కాకినాడ మధురానగర్ ప్రాంతానికి చెందిన ద్రాక్షారపు ఉమా శంకర్, కాకినాడ సర్పవరం పూల మార్కెట్ ఎదురు నివాసి దారా నానీలు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్, సిబ్బందికి సమాచారం రావడంతో వారిని గొల్లపాలెం గ్రామంలోని శలపాక రోడ్డు వద్ద రైస్ మిల్లు వద్ద శుక్రవారం సాయంత్రం వారిని అదుపులో తీసుకుని అరెస్టు చేసామన్నారు. ముద్దాయి పిల్లి సింహాచలం 49 నేరాలు, ద్రాక్షారపు ఉమా శంకర్ రెండు నేరాలు, దారా నాని మూడు నేరాలకు పాల్పడినట్టు గుర్తించామన్నారు. వీరిని కోర్టులో ఆధారపడగా రిమాండ్ విధించినట్లు చెప్పారు. వీరిని పట్టుకోవడంలోనూ చో రీ సొత్తు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన కరప ఎస్సై టి సునీత, గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్, హెచ్సీలు జి నరసింగ రావు, పీసీలు ఏ చంద్రశేఖర్, ఎం శివప్రసాద్, ఎన్ శ్రీనివాసరావు, జివి రమణ, వైజియస్సాన్ మూర్తి, హోంగార్డ్ వి రాంబాబుని సీఐ డిఎస్ చైతన్య కృష్ణ అభినందించారు. అపార్ట్మెంట్లో పాటు ఆయా ప్రాంతాల వాసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగలను గుర్తుపట్టవచ్చని చైతన్య కృష్ణ చెప్పారు.

# కేజీబీవీ పాఠశాల వసతి గృహాన్ని పూర్తిగా ప్రక్షాలన చేస్తున్నాం

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

విద్యార్థుల విద్య, అరోగ్యం, సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొందరి అధికారుల అలసత్వం, నిర్వహణలోపం కారణంగా దురదృష్టకర సంఘటనలు ఎదురవుతున్నాయని ఇటీవల ఎ. కొండూరు కేజీబీవీ పాఠశాల డార్మెటరిలలో ఎలుకల దాడి సంఘటనపై పూర్తి విచారణ జరిపి సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటున్నామని భవిష్యత్లో ఇటీవంటి సమస్యలు పునరావృతం కాకుండా పటిష్టమైన ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎ. కొండూరు మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తనిఖీ చేసి విద్యార్థులు, సిబ్బంది నుండి సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాల డార్మెట్లలో 12 మంది విద్యార్థులు ఎలుకల దాడికి గురి కవాడం బాధాకరమన్నారు. సంఘటన జరిగిన వెంటనే స్పందించడం జరిగిందని ఇందుకు గల కారణాలపై పూర్తి విచారణ చేయడం జరిగిందన్నారు.. ఎలుకల వలన గాయపడిన విద్యార్థులకు యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ వేయించడం జరిగిందన్నారు. పాఠశాల డార్మెటరీ వెనక బావి ఎలుకలకు నివాసంగా మారిందని రాత్రి సమయాలలో ఎలుకలు డార్మెటరీలో ప్రవేశించి విద్యార్థుల పై దాడి చేయడం జరిగిందని .. ఈ పరిస్థితిని నివారించడంలో గత జనవరి 31 వరకు ప్రత్యేక అధికారిణిగా పనిచేసిన ఎం.శ్యామల అలసత్వాన్ని గుర్తించి ఆమెను విధుల నుంచి తప్పించి, ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు తెలిపారు.

# గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్ ఎంపవర్మెంట్ కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం

**జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

కాకినాడ రూరల్ మండలం వాకలపూడి వద్ద ఉన్న కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం వచ్చిన గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్ ఎంపవర్మెంట్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, పడాల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి సత్యప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ మండలంలోని 07 ప్రభుత్వ పాఠశాలకు చెందిన 120 మంది విద్యార్థులకు స్కాలర్షిపులు, 60 మంది విద్యార్థినిలకు సైకిళ్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ కేవలం ఎరువుల తయారీ కంపెనీ మాత్రమే కాదని సమాజాభివృద్ధికి తోడ్పడుతున్న మంచి సంస్థ అన్నారు. ఈ సంస్థ ద్వారా చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలు ఇతర కార్పొరేట్ కంపెనీలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. గాల్ చైల్డ్ ఎడ్యుకేషన్ అండ్ ఎంపవర్మెంట్ కార్యక్రమం ద్వారా అందిస్తున్న అవకాశాన్ని విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించేందుకు నిరంతర చదువు పైన దృష్టి పెట్టడం ద్వారా ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు పట్టుదలతో కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. పడాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి ప్రసాద్ మాట్లాడుతూ కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ బాలికల విద్యను ప్రోత్సహిస్తూ చేపడుతున్న కార్యక్రమాలు అవసరతలో ఉన్న ప్రభుత్వ పాఠశాల బాలికలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బాలికలు కేవలం ఇంటి పనికి మాత్రమే పరిమితం కాకూడదని ఉద్దేశంతో తమ సంస్థ ద్వారా బాలికల విద్యను ప్రోత్సహిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ సమాజంలో విద్య ఒక్కటే మనలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుం దని బాలికలు ఎన్ని ఇబ్బందులు వచ్చినా చదువును మధ్యలో ఆపేయకుండా పట్టుదలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.కోరమండల్ కాకినాడ యూనిట్ హెడ్ కే జగన్నాథం మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కాకినాడ రూరల్ మండలం ప్రాంతంలోని బాలికల విద్యాభివృద్ధి కోసం "కోరో విద్య " కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున బాలికలు వివిధ ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందన్నారు.






**కోరమండల్ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్..**

ఇటీవల నూతనంగా ప్రారంభమైన కోరమండల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వైద్యాధికారులతో కలిసి ఈ సందర్భంగా సందర్శించారు.ఆసుపత్రిలోని గైనకాలజీ, ఎన్ఐసియు, చిన్నపిల్లల విభాగం, డెంటల్, ఆర్థోపెడిక్, ఎంఆర్ఐ, స్కానింగ్, ఓపి, ఆపరేషన్ థియేటర్ ఇతర విభాగాలను అందులోని వసతులను పరిశీలించారు. ఓపీ కేవలం రూ.20 కే నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాకినాడ జీజీహెచ్ కు రూ.8 లక్షల విలువైన వైద పరికరాలు కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ అందచేశారు.కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.8 లక్షల విలువైన వైద్య పరికరాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ చేతుల మీదుగా జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి కు అందజేసారు. ఎస్.పీ.ఎన్ (ఇన్ఫ్యూజన్ పంప్, సిరంజి ఇన్ఫ్యూజన్ పంప్, బై ఫేజిక్ డిఫిబ్రిలేటర్ విత్ ఏ.ఇ.డి) వైద్య పరికరాల పనితీరును ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వైద్యాధికారులు, కోరమండల్ సిబ్బంది వివరించారు.తొలుత కోరమాండల్ హాస్పిటల్ ప్రాంగణంలో కలెక్టర్ మొక్కను నాటారు.కార్యక్రమంలో కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎం.జ్ఞానసుందరం, హెచ్ఆర్ జిఎం పి.పద్మనాభం, సి.ఎం.ఓ ప్రమోద్ కుమార్, శకోరమాండల్ ఏ.జి.ఎం (సీఎస్ఆర్) వంశీకృష్ణ, సి.ఎస్.ఓ జి.సాయికృష్ణ, పీఆర్ఓ వి. రవికుమార్ ఇతర అధికారులు, మండల సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.